Vol. XIV

No. 4

11th December, 1970.
(Friday)
20th Agrahayan, 1892(S.E.)

# ANDHRA PRADESH
# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS


| | PAGES |
|---|---|
| Oral Answers to Questions. | 312 |
| Short-notice Questions and Answers | 342 |
| Message from the Council : | |
| re : The Andhra Pradesh Animals and Birds Sacrifices Prohibition (Amendment) Bill, 1970. | 346 |
| Points of Information : | |
| re : Price of Musoori paddy. | 346 |
| re : Medical Employees Association. | 346 |
| Business of the House. | 349 |
| Point of Information : | |
| re : Eviction of harijans from lands in Manukota | 350 |
| Business of the House. | 351 |
| Points of Information : | |
| re : Forcible collection of land revenue and levying penalties. | 354 |
| re : Shortage of tyres. | 355 |
| Business of the House. | 355 |
| Calling attention to matters of urgent public importance : | |
| re : Need for rehabilitation of villagers of Sriharikota. | 358 |
| re : Drought conditions in Ongole district. | 362 |


*Printed by the Director of Printing, Government of Andhra Pradesh, Hyderabad at M/s The Nellore Printers' Association, Nellore.*

PAGES

re : Fire accidents in Singaram Gopalapatnam, Malkapuram, Maddilapalem, Yerada etc., villages in Visakhapatnam taluk. 364

re : Delay in admissions to Medical colleges. 366

re : Naxalite activities in Yellandu taluk. 375

re : Removal of huts of the houseless poor by the Police in Anantapur on 19-11-1970. 376

re : Alleged raid by C. P. I. workers and goondas in Kurumedu village on 6-12-1970. 383

re : Attack by Sri Yerra Jaggayya, Sri Bhadrappa and 20 other goondas on the ryots in Kurumed village of Devarakonda taluk on 6-12-1970. 385

re : Alleged murder of a petty merchant of Kurimidla on 2-8-70. 386

re : Death of a prisoner in Chittoor Sub-Jail on 1-12-70. 387

re : Unemployment positsion in the State. 391

re : Need for hostel facilities to Scheduled Castes and Adi Andhra students at Rajahmundry. 395

re : Refusal of the Food Corporation of India to purchase paddy at the rate fixed by the Government. 395

Non. Official Business :

Bill :

The Andhra University Campus Township Bill, 1970. (Not concluded.) 400

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

Thirteenth day of the Fifth Session of the Andhra Pradesh Legislative Assembly.

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 11th December, 1970.

The House met at Half-Past. Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

### GOVT. ACQUIRING A BUILDING AT OOTY

221—

*118 (2582) Q.— Sri Badri Vishal Pitti (Maharajgunj) :- Will hon. the Chief Minister be pleased to state :

(a) whether the Government propose to acquire a building in Ooty ;

(b) if so, at what cost and the purpose for which it will be acquired; and

(c) The estimated amount of annual recurring expenditure for the same ?

Hon. The Chief Minister (Sri K. Brahmananda Reddy) :—

(a) No, Sir.

(b) and (c) Do not arise.

### POLICE RAID ON ANDHRA PRADESH GUEST HOUSE AT NEW DELHI

222—

*179 Q.—Sri T. C. Rajan (Palamaner) :—Will hon. the Chief Minister be pleased to state :

a) whether it is a fact that Police had raided Andhra Guest House at New Delhi and arressed some prostitutes in the month of July 1970; and

(b if so, what is the action taken against the Officer-in-Charge of this Guest House ?

Sri K. Brahmananda Reddy :—

(a) Yes, Sir. The Delhi Crime Branch Police raided the residential quarters of Sri J. Arthur Doss, the then Reception Officer situated within the premises of the Andhra Pradesh Government Guest House, New Delhi, on the evening of 9th July, 1970 and arrested him along with two girls under the Supression of Immoral Traffic in Women and Girls' Act.

(b) The Officer has been placed under suspension with effect from the forenoon of 10th July, 1970 by the Special Commissioner at New Delhi. The Delhi Police has prosecuted the Officer in the Court of the Magistrate. The case has not yet come up for hearing.

శ్రీ టి. సి. రాజన్ :— మన ఆంధ్రప్రదేశ్ అతిథిగృహము గురించి మనదేశము నకు ముఖ్యకేంద్రము అయిన ఢిల్లీలో జరిగిన సంఘటన మన ప్రభుత్వమునకే, సిగ్గుచేటు. ఇది ఎన్నిరోజుల నుంచి జరుగుతున్నదనే అనుమానము ప్రజలకు కలుగకపోదు. మనమంత్రులు రోజు అప్పటకు పోతూనేవుంటారు. వస్తూనే ఉంటారు. ఆఫీసరు ఎలాంటివాడు అనేది కనిపెట్టకుండా, ఇలాంటి దుస్సంఘటనలు ఎదుర్కొనేంతవరకూ, పరిస్థితి వచ్చుటకు గల కారణములు ఏమిటి? అరెస్టు అయినవాళ్ళ పేర్లు ఏమిటో చెపుతారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అరెస్టు అయినట్లు చెప్పాను. కేస్ పెండింగ్‌లో ఉన్నది. ఆఫీసరు version వేరుగా ఉన్నది. పోలీసువారి version వేరుగా ఉన్నది. మనము details లోనికి పోవడము మంచిదికాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :— అసలు అసెంబ్లీ మెంబర్సును రావడానికి వీలులేదని మెడపట్టుకొని నెడుతూఉండే ఆ మహానుభావుడు, అది కేసు ఔనా కాదా అనేది వేరేసంగతి, ఎక్కడో ఉన్న ఆడవాళ్ళను తీసుకొనివచ్చి, అసెంబ్లీ మెంబర్సు వస్తే మీరు అక్కడే ఉండండి వాకిట్లో అని చెప్పి బైట నిలబెట్టాడు. ఆ ఆఫీసరు ఎవరు? ఆ మనిషి ఎవరు? ఆయన ఎందుకు ఈపని చేసాడో విచారణ చేయాలి. ఆ హౌస్ ఒక్క మంత్రులకేనా? లేకపోతే అసెంబ్లీ మెంబర్సుకు ఉద్దేశించిందా?

Mr. Speaker :—A privilege motion against the person responsible given notice of by Sri C. V. K Rao is pending Mr. Vavilala Gopalakrishnaiah. That is coming before the House.

Sri K. Brahmananda Reddy :— That Reception Officer is different from the present Reception Officer.

శ్రీ పూల సుబ్బయ్య (యర్రగొండిపాలెం) :— పోయినసారి మేము పబ్లిక్ అకౌంట్స్ కమిటీతో అక్కడకు వెళ్లినాము. రెండు గంటలసేపు 'లగేజి' అంతా అక్కడనే బయటపడివున్నది. తరువాత ఎవరికో ఇచ్చారు. అసలు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ వస్తుందని తెలిసికూడా, మేము అడిగితే, మమ్ములను రెండు గంటలసేపు బైటపెట్టాడు. అందువల్ల అక్కడ అడ్మినిస్ట్రేషన్ చాలా అధ్వాన్నముగా ఉన్నది. వెంటనే దానిని "రీషఫుల్" చేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఏదైనా ఇబ్బంది కల్గితే, గౌరవ సభ్యులకు, దాన్ని తప్పకుండా, తమరు అడ్మిట్ చేసారు, దానికి సమాధానము వచ్చినప్పుడు మనవిచేస్తాను.

శ్రీ పూల సుబ్బయ్య :— సమాధానము ఏమిటి? అక్కడఉండే ఆఫీసర్లను "రీషఫుల్" చెయ్యాలి

Mr. Speaker :— The matter is pending. It is coming before the House. When it comes to the House you can raise whatever you want.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :— అధ్యక్షా, ఈ ప్రశ్నలో raided on the Andhra Pradesh Guest House అని ఉన్నది. ముఖ్యమంత్రిగారి సమాధానములో raided, the residential quarters అన్నారు.

Mr. Speaker :— It is not part of the guest house.

Sri K. Brahmananda Reddy :— It is in the premises of the Guest House.

శ్రీ బి. నరసింహారెడ్డి (కొల్లాపూరు) :— అధ్యక్షా, ఈమధ్య నేను ఢిల్లీ వెళ్ళిన సందర్భముగా, అక్కడకు వెళ్ళాను. దానిపైన సమాచార గృహమని వ్రాసి వున్నది. అందువల్ల కనీసము ఒకపూట వుండి మన పేపర్సు ఏమైనా దొరుకుతాయేమోనని అను కొంటే, అక్కడవుండే ప్యూన్ "ఇది మంత్రులకోసమేగాని మీ కోసము కాదని" సమాధానము చెప్పాడు. ఇది కనీసము శాసన సభ్యులకు, అక్కడకు వెళ్లినప్పుడు, పుస్తకములను చదువుకొనుటకు అవకాశము ఇచ్చే ఉద్దేశ్యము లేదా?

రెండవది. అక్కడ చాలామంది అనుకోడాన్ని బట్టి ఆ అతిధిగృహము ఇతర పౌర పాటు అవసరములకు వినియోగించబడుతున్నదన్న రిపోర్టు ప్రభుత్వమునకు ఏమైనా ఉన్నదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అటువంటి రిపోర్ట్ మాకు ఏమీలేదు. అక్కడ ఉన్నటువంటి information మంత్రులకు కాదు. అసలు ఇంతవరకు మంత్రులు అగిపి లోనికే పోలేదు. అది మన M. P. లకు, M L. A లకు ఇంకా for any others Sir, I do not think any Minister has gone there.

శ్రీ బి. నరసింహారెడ్డి :— కనీసము M.L.As. కు కూడా అవకాశము ఇవ్వకుండా ఉండడము ఎలా సాధ్యము అవుతుంది?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అది పొరపాటు. వారు ఎట్లా అంటారు? వారు మీతో అన్నారా?

శ్రీ బి. నరసింహారెడ్డి :— అక్కడ ఉండేటటువంటి 'ప్యూన్', 'క్లర్కు' ఆయన సాధ్యముకాదని అన్నాడు. ఇది మంత్రులకోసమా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అది చాలా తప్పండి.

శ్రీ బి. నరసింహారెడ్డి :— నేను అనడము తప్పు అంటారా? ఆయన అనడము తప్పా?

Sri N. Ramachandra Reddy (Dornakal) :— Some serious charges alleged against an officer. What is the Commissioner or Agent doing? Is there no supervision or control of the Commissioner or Agent in charge of the Guest House?

Sri K. Brahmananda Reddy :— Yes, Sir. Certainly disciplinary action will be taken. It is considered that we should suspend him next day. As many of you know, it is a vast guest house where there is so-called Ministers' Guest House; besides there are other quarters constructed much earlier and there are some officers' quarters.

श्री बदरी विशाल पित्ती : उस आफीसर के साथ कोई और पुरुष को पकड़ा गया क्या ? अब भी वहाँ रमी चलती है क्या इस का पता है ।

(No answer)

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :— మేము మొన్న ముందు అక్కడికి ఎస్టిమేట్స్ కమిటీ వస్తుందని గవర్నమెంటుకు తెలియపరచి అక్కడకు వెళ్లినాము. వెళ్లిన తర్వాత మాకు వేరేచోట రిజర్వు చేశారని పొరపాటున అనుకొని గదులన్నియుకూడా యితరులకు యిచ్చివేసినారు. ఆ తరువాత గోలచేసినతరువాత అక్కడఉన్న టైములో రిసప్షన్ ఆఫీసరువచ్చి ఏదో జరిగిందనిచెబితే మేము యిక్కడ ఉండము అని చెప్పాము. అప్పుడు నేను చీఫ్ సెక్రటరీగారికి ఫోనుచేశాను. ఛీఫ్ సెక్రటరీగారు పొరపాటని చెప్పేవరకు మేము ఆ గదిలోకిపోము అని మేము ట్రంక్ కాలుచేసి ఆయన జవాబు చెప్పిన తర్వాత-నేను చూస్తానని చెప్పి మీరు వెళ్ళమంటే మాకు ఆగది కాకుండా ఆఫీసులో ప్రక్కగది యిచ్చివేసినారు. వాళ్ళు అక్కడే ఉంటారు, రిజర్వుచేశారా అంటే రిజర్వు చేయలేదు, వాళ్ళు ఉన్నారు -వాళ్ళు ఉన్నారు - మమ్మలను ఎట్లా వెళ్ళమంటారని అంటారన్నారు. ఎవరు యీ ఆఫీసరు, ఎందుకు మమ్మలను అసెంబ్లీ మెంబర్సు అందరిని పంపించాలి. మరి రిజర్వు చేశామని అవమానపరచడం దేనికి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— దానికి సమాధానం వస్తున్నది కదాండి.

Mr. Speaker :— That is going on everywhere.

Sri K. Brahmananda Reddy :— It has been reported……

Dr. T. V. S. Chalapathi Rao (Vijayawada) :— Playing cards and prostitution are twins in Kaliyuga. Are the twins separated or are both the twins raided?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— యింకొకటి ఉంది ఏమో ?

డా. టి. వి. ఎస్. చలపతిరావు :— అది మీరు చెప్పాలి.

श्री बदरी विशाल पित्ती : कोई आदमी उन के साथ नहीं था क्या । यह शाम में ४ बजे हुआ ।

श्री के. ब्रह्मानन्द रेड्डी : रिपोर्ट में है कि दो लैडीज भी थे ।

Reddy :— On 10-7-1970 the Special Commissioner of Delhi sent Telex Message; he has reported tha tthe police raided the residential quarters of Sri Arthur Doss, Reception Officer on the evening of 9-7-1970 at 4 P. M. and that he was reported to have been found in his house with two outsidegirls in a drunken state. The police arrested…… అని వుంది.

శ్రీ బి. రత్నసభాపతి (రాజంపేట) :— అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ గెస్టుహౌస్‌లోకి ఆంధ్రులకంటే మైసూరువాళ్ళు మద్రాసువాళ్ళు ఎక్కువగా అక్కడికి గెస్ట్సుగా పోతున్నారని ఢిల్లీలో అనుకుంటున్నారు. మరి ఆంధ్రులకు స్థానంలేకుండా, గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లుగా యిక్కడనుంచి రిజర్వేషన్ చేసుకొని పోయినప్పటికికూడా అక్కడ స్థానంలేకుండా హోటల్సులో ఉండేగతి పడుతోంది ఎందుకండి? మైసూరువాళ్ళకు, మద్రాసువాళ్ళకు నిలయం అయినట్లు తెలుస్తోంది. ఎంతవరకు చెక్ చేయగలమో ఆలోచనచేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— లేదండి, మన గెస్టుహౌస్ చార్జెస్ తక్కువగా ఉన్నాయి, తక్కువగా ఉండడంవల్ల కొంతమందివచ్చి ఉండవచ్చును. ఏదైనా మనకు

అవసరం లేనప్పుడు యింకొకరికి యివ్వడానికి అవకాశం ఉంటుంది కదా. మద్రాసు గవర్న మెంటువారు పెద్ద గెస్ట్‌హవుస్ కట్టుకున్నారు, అసలు మైసూరు గవర్న మెంటువారు ఒకపెద్ద పేలస్‌యే కట్టుకున్నారు. అందుకనే కొన్ని మాసాలక్రితం రేట్లుకూడా పెంచడం జరిగింది.

శ్రీ బి. రత్నసభాపతి :— ఇదివరకు చార్జెస్ రేట్లు ఎట్లా ఉన్నాయి, యిప్పుడు రేట్లు ఎట్లా ఉన్నాయో చెప్పగలరా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఆ వివరాలన్నీ నాదగ్గర లేవుకదండి. రేట్లు మొట్ట మొదట చాలా తక్కువగా ఉన్నాయి, తర్వాత సబ్‌స్టాన్షియల్‌గా రైజ్‌చేయడం జరిగింది.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) :— ఇందులో గవర్నర్ ఉన్నారన్నారు. గవర్నర్ వచ్చేదానికి, వాళ్ళకు అధికారయుతంగా అక్కడ రెసిడెన్షియల్ యేర్పాటు యేమైనా ఉందా? అది యేమైనా మీరు ఆలోచించారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— వాళ్ళకు ఎక్కడా ఏమీ రెసిడెన్సీ లేదండి.

శ్రీ ఎ. మాధవరావు :— అదికాదండి నేను అడిగేది, వాళ్ళు గెస్ట్‌హవుస్‌కు రావాలంటే ఒక అథారిటీమీద కాని పర్మిషన్ మీదకాని ఆధారపడిఉంది.

Sri K. Brahmananda Reddy :— Don't use the name 'Guest House'. It is Guest House Compound.

శ్రీ ఎ. మాధవరావు :— విత్ యిన్ ఫోర్ కాంపౌండ్స్‌లో రావాలంటే వాళ్ళు రెసిడెన్షియల్ హవుస్‌లో ఉన్నారా ? లేక వాళ్ళను అథారిటీ చేస్తున్నారా, ఆదేమైనా ఆలో చిస్తారా ?

Sri K. Brahmananda Reddy :— It is almost a public place where anybody can come, interview people, meet people, go ఎంతోమంది స్టేచేస్తూ ఉంటారు, వాళ్లకు గెస్ట్స్ ఉంటారు, స్నేహితులు ఉంటారు.

శ్రీ కె. ఈశ్వరరెడ్డి (పత్తికొండ) :— అధ్యక్షా, యింత గలభాకుగురైన ప్రబు ద్ధుడు ఎవరో పేరు చెబుతారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఆర్డర్‌దాస్.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్నం) :— మన ఆంధ్రా గెస్ట్‌హవుస్‌కు మన సెక్ర టరీగారి ద్వారా రిజర్వేషన్ వ్రాసుకోవాలని ఉందా? నా నియోజకవర్గం నుంచి, నేను వ్యక్తి గతంగా ఢిల్లీ వెడతాను, అటువంటప్పుడు నాలుగు రోజులముందు నేను గెస్ట్‌హవుస్ ఆఫీ సర్ గారికి వ్రాసినప్పుడు నాకు రిజర్వేషన్ యిచ్చే యేర్పాటు చేస్తారా ?

Sri K. Brahmananda Reddy :— I think the communication should go through this Secretariat.

### CO-OP. TOWN BANK, PALMANER, CHITTOOR DIST.

223 :

*853 (1730-Z) Q.— Sri T. C. Rajan :— Will hon. the Chief Minister be pleased to State ;

(a) whether it is a fact that a charge sheet was filed under Section 409 I. P. C. read with section 34 I. P. C. in Palmaner Police Station Cr. No. 28/67 against the then President, Secretary and two other employees of Co-operative Town Bank Palmaner, Chittoor District for misappropriation of public money :

(b) if so, why it is being delayed till today though that charge-sheet was filed in the year 1967; and

(c) Whether it is also a fact that this case was withdrawn by the Police due to Political pressure brought on them?

Sri K. Brahmananda Reddy :—

(a) Yes, Sir.

(b) The Police filed the charge sheet in the Court of Judicial First Class Magistrate, Kuppam on 31-12-68.

(c) No, Sir.

శ్రీ టి. సి. రాజన్ :— సార్, యీకేసు నంబరు. సి కి లేదన్నారు. ఈ చార్జిషీట్ ఫైలు చేసింది 68 లో అన్నారు, కాని చార్జిషీటు ఫైలుచేసింది వెంటనే కేసుజరగలేదు. ఇప్పుడు యీ కేసు రెండు నెలలలో మొత్తం తీసుకున్నారు. అది ఎప్పుడంటే యిక్కడ నేను షార్ట్ నోటీసు క్వశ్చన్ యిచ్చిన తర్వాతనే అక్కడ కేసు తీసుకున్నారు. మీకు తప్పు డేటు ఇన్ఫరమేషన్ ఇచ్చినారు. మొత్తం కేసు అంతా క్లోస్ అయినతర్వాతనే కేసు టేకప్ చేశారు. ఎప్పుడు యీ దుర్వినియోగం జరిగింది? ఎప్పుడు చార్జిషీటు ఫైలుచేశారో చెపుతారా? పట్టుకున్న డేటు ఎప్పుడో చెపుతారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— మొట్టమొదట యిది ఎఫెక్ట్ అయిన తర్వాత దీనిలో ఇద్దరు ఎంక్వయిరీ ఆఫీసర్లను అప్పాయింట్ చేస్తే, ఒక ఎంక్వయిరీ ఆఫీసరు ఎంక్వయిరీ కంప్లీట్ చేయకపోతే అతనికి పనిష్మెంట్, ఒక సంవత్సరం స్టాపేజ్ అఫ్ ఇంక్రిమెంటు జరిగింది. ఇంకొక ఎంక్వయిరీ ఆఫీసర్‌ను అప్పాయింట్ చేస్తే ఆయనకూడా డిలేచేస్తే ఆయనపైనకూడా చార్జెస్ ఫ్రేమ్ చేయడం జరిగింది. 1200 రూపాయలు మిస్ అప్రాప్రియేషన్ అదికూడా బై ట్రాన్స్‌ఫరింగ్ రికార్డ్స్ 2000 రూపాయలుగా డ్రాఫ్ట్ యిచ్చి దానిని 2600 రూపాయిలుగా రెండుసార్లు, అట్లాచేస్తున్నారని తెలుస్తున్నది.

LAND MORTGAGE BANK, PALMANER, CHITTOOR DISTRICT

224—

*870 (1446-S) Q.— Sarvasri T. C. Rajan (Palamaner) and Dhanenkula Narasimham (Udayagiri) :— Will hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that hundreds of loan files which were sanctioned at all levels and pending payments are accumulated in Land Mortgage Bank, Palmaner, Chittoor District for want of funds;

(b) if so howmany files are pending from what date and the amount required for disbursement to clear the loan applications thus accumulated ; and

(c) what steps the Government has taken in this regard ?

Sri K. Brahmananda Reddi :—

(a) No, sanctioned applications are pending payment for want of funds.

(b) and (c) Does not arise.

ఆ ధరఖాస్తులు మంజూరు అయినటువంటివి డబ్బు లేదనే కారణంగా పెండింగ్‌గా లేవు.

బి - సి - ఉదయించదు.

శ్రీ టి.సి. రాజన్:— అధ్యక్షా, ఇది నేను రెండు ఏండ్లక్రితం వేసిన ప్రశ్న. ఇపుడు పెండింగ్‌లో లేవని చెబుతున్నారు. రెండు సంవత్సరాలకు పూర్వం అవి పెండింగ్‌లో ఉన్నప్పుడు - మేము జనరల్ మేనేజర్ దగ్గరకువెళ్ళి డిప్యుటేషన్ చేసినతర్వాత డబ్బు వచ్చింది. లాండ్‌మార్టిగేజ్ బ్యాంక్ 12 లక్షలు, 14 లక్షలు టార్గెట్ పెట్టి ఇది ప్రజలకు డిస్ట్రిబ్యూట్ చేయాలనిచెప్పి అపుడు వారు ఫైల్ తెప్పించారు. ఆరుమాసాల తర్వాతగాని డబ్బురాలేదు. ఇటువంటివి జరుగుతూఉంటాయి. కాబట్టి ఇవి జరగకుండా చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— డబ్బు లేకకాదు పెండింగ్‌లో ఉండేవి. వచ్చిన అప్లికేషన్స్ అన్నీ చకింగ్‌చేయటం వగైరా-కర్మకాండ ఉంది, వారు వచ్చినవన్నీ శాంక్షన్ చేస్తున్నారు. ఈ విషయంలో అన్‌డ్యూ డిలే జరిగిందని నేను అనుకొనటం లేదు.

శ్రీ డి. నరసింహం :— అధ్యక్షా, అప్పులు ఇవ్వటానికి డబ్బు లేనపుడు-ఆ ధరఖాస్తుదారులకు "డబ్బులేదు; అప్పులు ఇవ్వటానికి వీలులేదు" అని చెప్పేటట్లు ఉత్తరువులు ఇస్తారా ? లేకపోతే ధరఖాస్తుదారులు చిక్కులకు లోనవుతున్నారు. వారు అప్పులు వస్తాయని ఎదురుచూస్తూ వ్యవసాయపనులు జరుపుకోటానికి వీల్లేకుండా పోతున్నది. ధరఖాస్తుదారులకు డబ్బు ఇవ్వటానికి లేనపుడు - ఇపుడు డబ్బు ఇవ్వటానికి అవకాశంలేదు - అని వారికి ముందు తెలియజేయవలసిన అవసరంఉన్నది. ఆ విధంగా తెల్పటానికి ఉత్తరువు చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఈ కష్టము - డబ్బు కొరతవల్ల అనికాదు. డబ్బు ఉంది. ఆ అప్లికేషన్స్ త్వరగాచూసి - వారికి శీఘ్రంగా డబ్బు ఇవ్వాలన్నది ప్రశ్న.

## DIST. CO-OP. MARKETING SOCIETY, ANANTHAPUR.

225—

*765 (2682) Q.—Sri S. Vemayya (Servepalli) :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that clothes worth Rs. 1,31,000 were lost recently from the Ananthapur District Co-operative Marketing Society; and

(b) if so, the action taken against persons responsible for the loss of the property ?

Sri K. Brahmananda Reddy :—

(a and b):—Deficit in stocks of cloth worth Rs.1,31,792-05 was noticed in the Anantapur District Cooperative Marketing Society.

The District Cooperative Marketing Society filed a complaint with Police and an arbitration reference was also filed before the Deputy Registrar of Cooperative Societies (Marketing & Consumers), Anantapur with a request to conditionally attach the properties of Sri K. Jaffer Mohiuddin, Salesman, who was found responsible for the deficits. Orders of conditional attachment of the property were passed on 14-5-1970. The case is under investigation by Police. The arbitration reference is pending disposal by the Deputy Registrar, Anantapur. The salesman has been placed under suspension.

శ్రీ ఎస్. వేమయ్య :— లక్షపైబడి - ధనం దుర్వినియోగం అయిన తర్వాత - ఎంతమంది దీనిలో ఎక్యూజ్డ్‌గా చేయబడ్డారు? ఎవరినైనా అరెస్ట్‌చేశారా ? ఆ ఉద్యోగస్థులు ఆ ఉద్యోగంలోనే ఉన్నారా ? లేక సస్పెండ్ చేశారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అరెస్ట్ అయినారు అని చెప్పానుకదా.

Mr. Speaker :— Has he been kept under suspension?

Sri K. Brahmananda Reddy :— I said he was suspended.

Mr. Speaker :— Was he arrested or not?

Sri K. Brahmananda Reddy :— I have no information.

శ్రీ వై. వెంకటరావు (వేమూరు) :— అధ్యక్షా, ఒకలక్ష, 31 వేల రు.లు. పోయింది అంటున్నారు. దీనికి పీరియాడికల్ చకప్ ఉండదా? ఆడిట్ కాని పీరియాడికల్ చకప్‌గాని ఉండదా? అది ఎప్పుడెప్పుడు పోయిందో—ఆడిట్ వగైరా ఉండదా? అది ఎప్పుడెప్పుడు పోయింది? 1 లక్ష 30 వేలు పోయినట్లు ఎపుడు డిటెక్ట్ చేశారు?

Sri K. Brahmananda Reddy :— The Executive Committee of the District Co-operative Marketing Society, Anantapur, with a view to close down the Cloth Section appointed a Sub-Committee consisting of 3 directors to verify the stocks and arrange for their disposal. This Sub-committee between 27-4-1970 and 29-4-1970 verified the stocks and found deficit in stock of cloth worth so and so.

శ్రీ పి. సుబ్బయ్య :— ఒక లక్ష 31 వేలు చిల్లర దుర్వినియోగం చేయాలంటే కొంత టైమ్ పట్టి ఉంటుంది. ఒకేసారి ఒకలక్ష, 31 వేల రు.ల గుడ్డలు పోవు. ఇది ఎంత కాలంలో జరిగింది? దీనిపైన ఎలాంటి చక్ ఉన్నది? దీనిలో ఎంతమంది ఇన్‌వాల్వ్ అయినారు? వారి పేర్లు చెబుతారా?

Sri K. Brahmananda Reddy :— K. Jaffer Mohiuddin, Salesman, is held responsible for the deficit He was immediately kept under suspension. The District Co-operative Marketing Society Ananthapur, on 9-6-1970 (within less than a fortnight) filed a complaint with the Inspector of Police. It also filed an arbitration reference with the request to attach the properties conditionally. I am told, Sir, the value of the attached property of the Salesman of the District Cooperative Marketing Society, Anantapur, is estimated at about Rs. 1,50,000.

శ్రీ ఎ. మాధవరావు :— ఈ ఆడిట్ 4 సం.లకు ఒకసారి చేస్తారు. అందువల్ల యీ డిఫికల్‌టీ వస్తున్నది. ఎక్కువ స్టాఫ్‌వేసి ప్రతి సంవత్సరం ఆడిట్ చేయించటానికి ఎందుకు ప్రయత్నం చేయరు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అంత సులభంగా ఆడిట్ జరగదు. స్టాఫ్‌ను వేస్తున్నాము. స్టాఫ్ తక్కువ ఉన్నది అన్న క్వశ్చన్ ఎరైజ్ కావటంలేదు.

ASSIGNMENT OF LAND IN UPPUTERU VILLAGE

226—

*387 (2361) Q.—Sri S. Vemayya :—Will the hon. Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that one Smt. Kaldindi Parvathamma was assigned 100 acres of land by the Tahsildar of Bhimavaram at Upputeru village in S. No. 3; and

(b) the circumstances that led for the assignment of land to the above individual?

The Minister for Revenue (Sri P. Thimma Reddy :—

(a) No Sir.

(b) Does not arise.

శ్రీ ఎస్. వేమయ్య :— 100 ఎకరాలు కాకపోతే—ఇంకా ఏదైనా విస్తీర్ణాన్ని ఆవిడకు ఇవ్వబడిందా? ఇస్తే—ఆమె ఎంత పెద్ద భూస్వామి? ఎన్ని ఎకరాలు ఇచ్చారు?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— నా దగ్గరవున్న సమాచారంబట్టి ఆమెకు ఏమీ ఇచ్చినట్లు లేదు.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నరసాపూరు) :— ఇది మా జిల్లాకు సంబంధించిన విషయము. నాకు బాగా తెలుసు. ఉప్పుటేరుకు సంబంధించిన ఫారెస్ట్‌ల్యాండ్ డిఫారెస్టు అయినతర్వాత కొన్ని వందల ఎకరాలు భూస్వాములచేతులో వుండటం, పట్టాలు ఎవరిపేరనో ఉండటం జరుగుతున్నది. పార్వతమ్మ అనే ఆవిడ మంత్రి రామలింగరాజుగారి సోదరి. ప్రతిపక్ష సభ్యులు 15 మంది సంతకాలుపెట్టి పిటీషన్ ముఖ్యమంత్రిగారికి ఇచ్చారు. వారిని ఎవిక్ట్‌చేసి, అక్కడ స్థానికంగా ఉన్నవారికి తలా రెండు ఎకరాలు పంచటానికి చర్య తీసుకొంటారా? రికార్డ్‌బట్టి కాకుండా, ప్రాక్టికల్‌గా అక్కడవున్న పరిస్థితి అర్థం చేసుకొని వెంటనే ఎంక్వయిరీ చేయించి తగిన చర్యలు తీసుకొంటారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— అవసరం ఉన్నచోట్ల రికార్డులు — అవసరం లేనిచోట్ల వద్దు—అంటున్నారు. ఆమెగారికి యీ భూమితో ఏమీ సంబంధంలేదు. ఆమెగారు యీ భూమిప్రక్కన 50 ఎకరాలు కొనుక్కొని వ్యవసాయం చేసుకొంటున్నారు. బహుశా ఆమె స్వంతభూమిని రిజర్వుఫారెస్ట్‌నుండి తీసుకొన్న భూమి—అని పొరపాటున అనుకొని ఉంటారు.

డా. టి. వి. ఎస్. చలపతిరావు (విజయవాడ) :— తొండావలంక గ్రామం 1710 ఎకరాలు ఫారెస్ట్ లాండ్ ఉంది. అక్కడ సిపాయి జమాదార్లు 10 సం.ల నుండి ఎంజాయ్ చేస్తున్నారు. క్రేష్‌ప్రోగ్రామ్‌క్రింద వారికి ఇవ్వకుండా—వారిని తొలగించి అవుట్‌సైడ్ ది డిస్ట్రిక్ట్‌నుండి అనేకమందికి—బినామి పేర్లుపెట్టి 70 సెంట్లు, 80 సెంట్లు ఇవ్వటానికి ప్రపోజ్ చేశారు; ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా. అక్కడ చాలా సెన్‌సేషన్‌గా ఉంది.

ఆ పార్వతమ్మగారు 60, 70 సెంట్లు బినామీ వారి దగ్గరనుంచి కొనుక్కోవాలని—ఉన్నప్పుడు ముఖ్యమంత్రిగారు స్టే ఇవ్వటం జరిగింది. ఇపుడు అది ఏ స్టేజ్‌లో ఉంది? ఇటీవల మేము ఒక మెమోరాండం వారికి ఇచ్చాము. గవర్నమెంట్ ఇచ్చిన క్రేష్‌ప్రోగ్రామ్ జి. ఓ ప్రకారం అమలు జరపటానికి ఇంతవరకు ఏమి చర్యలు తీసుకొన్నారు? తీసుకొకపోతే-ఇకముందు ఏమి తీసుకోబోతున్నారు?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఆ భూమి 10, 15 ఏండ్లనుండి కొంతమంది సాగు చేసుకొంటున్నారు. వారికే పట్టాలు ఇవ్వాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యము. కాని ఆ భూమికి ఆ రకంగా కాకుండా ఇంకా ఎక్కువమందినుండి అప్లికేషన్స్ వచ్చాయి. ఎవరికి ఇస్తారో ఏమోనని-అలజడిగా వారు ప్రభుత్వానికి రిప్రజెంట్ చేస్తే-దానిని నిలిపివేసి మళ్ళీ కలెక్టర్‌తో-పరిశీలనచేసి న్యాయంగా ఎవరైతే మొదటినుండి సాగుచేసినారో వారికి ఇవ్వవలసినదని చెప్పటం జరిగింది.

శ్రీ ఎస్. వేమయ్య :— ఇప్పుడు సాగుబడికూడ ఉన్నట్లు మంత్రిగారు చెపుతున్నారు. సర్వే నం. 3 పూర్తి విస్తీర్ణం.ఎంత ? అందులో లాండ్‌లెస్ పూర్‌గా ఉండే వాళ్ళ అక్యుపేషన్ క్రింద ఎంతఉన్నది? పెద్ద భూస్వాములుగా ఉండేవాళ్ళ అక్యుపేషన్‌లో ఎంత యున్నది? ఆమెకు యివ్వబడినది అన్నాము. ఆమె క్రిందగాని, భూస్వాముల క్రింద గాని ఎంత విస్తీర్ణం ఉన్నది? వారిని ఎవిక్ట్ చేయడానికి ఏమిచర్యలు తీసుకొన్నారు ?

Sri P. Thimma Reddy :— The total extent in Compartment No. 3, Block No. 2 of reserve forest is 1975 acres దానికి సంబంధించి యిప్పుడు ఎవరు అక్యుపేషన్‌లో లేరు. ఎవరైనా దున్నితేకూడ దానిని అబ్జక్షన్ క్రిందనే తెస్తున్నారు. ఇప్పుడు దాదాపు 15 వేల అప్లికేషన్స్ వచ్చినాయి. ఇది ఎవరికి యివ్వడం అనేది - It is under the consideration of the Collector and the Collector, I think, has deputed the local Deputy Collector to look after this. Nobody has been assigned till now.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— క్రేష్ ప్రోగ్రామ్ అని ప్రారంభించి రెండు సంవత్సరములు కావస్తున్నది. ఇంకా ఎవరిపేరన ఉన్నదో చూస్తామని, ఉన్నవారిని విడుదల చేయకుండా ఎందుకు ఉన్నారు. కొందరి పేరున లిస్ట్‌లో లేదుగాని మనుష్యులు ఉన్నట్లుగా చెపుతున్నారు. ఉన్నవాళ్ళ ఆస్థిఎంత ? మూడుఎకరాల పైనఉంటే తీసివేయమన్నారు. అందులో ఎంతమంది ఉన్నారు ? ఆ లిస్ట్ ఏమైనా ఉన్నదా ? ఎందుకు విచారించలేదు ? క్రేష్ ప్రోగ్రామ్ అమలుజరపడానికి ఆ ఊరువరకు ఎగ్జంప్షన్ యిచ్చారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఉద్యోగస్థులు చాల బాధ్యతతో నడచుకొంటున్నారు. భూములలో ఉన్నవారు ఎవరు అక్కడ ఉన్నట్లులేదు. కొంతమంది బీదవాళ్ళు యింకా యివ్వలేదని తొందరపడి సాగుచేస్తున్నారు. ఆ భూమిమీద ఉండేదానికి హక్కులేనట్లుగా వాళ్ళకు నోటీసు యివ్వడం జరిగింది. క్రేష్ ప్రోగ్రామ్ అంటే అదరాబాదరా వచ్చిన వాళ్ళందరికి యివ్వడం కాదు. ఎవరు అర్హులు, వారికి యితరత్రా భూములు ఉన్నాయా అవన్నీ చూసి యిస్తారు.

TREASURE TROVES FOUND IN THE STATE

227—

*224 (1236) Q.—Sri S. Vemmayya :—Will the hon. Minister for Revenue be pleased to state :

(a) the treasure troves found in the various place of the State from 1-11-1968 to 1-11-1969; and

(b) the worth and the nature of the same ?

Sri P. Thimma Reddy :—

(a & b) :— A statement showing the Treasure Trove found in various places of the State from 1-11-1968 to 1-11-69 the worth and nature of the treasure is placed on the table of the house.

PAPERS PLACED ON THE TABLE OF THE HOUSE

| Name of the District | Place | Nature of the Treasure found | Value of the Treasure | Remarks |
|---|---|---|---|---|
| 1. | 2. | 3. | 4. | 5 |
| | | | Rs. | |
| 1. Kurnool | Moolasagaram Village, Nandyal Taluk. | An old empty iron safe, without any treasure inside. | 100-00 | |
| 2. Nalgoda | Ramaram Village, Ramannapet Taluk | 5 Gold coins | 250-00 | |
| 3. Nizamabad | Kamareddy village and Taluk | 500 silver coins of Asif Jahi Dynasity | 500-00 | |
| 4. Krishna | Ramachandrunipet Village, Jaggayyapet taluk | Iron and Brass articles. | 15-00 | |
| 5. Karimnagar | Vachunoor village Karimnagar taluk | 10 items of silver ornaments. | 277-50 | |
| | Anknoor village, Huzurabad taluk | 27 silver coins | 162-00 | |
| | Suddala, Sir- | 52 gold coins | 3,720-00 | |
| | cilla Taluk | 93 gold coins | 4,300-00 | |

| 1. | 2. | 3. | 4 | 5. |
|---|---|---|---|---|
| | | | Rs. | |
| | Suraram Manthani Taluk | 91 silver coins | 455-00 | |
| 6. Warangal | Mylaram, Warangal Taluk | 30 copper coins | Not at all valuable | |
| 7. Chittoor | Voolapadu Punganur Taluk | 11 gold coins | 387–00 | |
| | Vepurikota, Madanapalli taluk | 26 gold belts 15 gold plates 2 gold coins. | 769–50 | |
| 8. Srikakulam | Urjam village, Narasannapet taluk | 112 gold coins | 700–00 | |
| | Padmapuram, Salur taluk | 134 silver coins | 670–00 | |
| 9. Cuddapah | Chinnakommadinne village, Cuddapah Taluk | Gold ornaments 22 silver coins 6 silver rings. | 75–00 | |
| | Tiruvengalapuram Badvel taluk | 21 gold coins | 52–00 | |
| | Chinnakaripalli, Cuddapah Taluk | Gold ornaments silver ornaments | 200–00 | |
| | Kothapeta h/o Chintha Kommadinne, Cuddapah tq. | Gold ornaments 14 small silver pieces 10 red beads | 700–00 | |
| | Vaguva Vadepalli h/o of Gunlimadugur Rayachoty Tq. | Gold & Silver coins | — | |
| 10. Mahabubnagar | Nawabpet, Mahabubnagar tq. | 2275 silver coins | 11,000-00 | |
| | Chennaparaopalli, Kollapur taluk | Gold ornaments. | 2,650–00 | |
| | Alwanpalli village, Nagarkurnool tq. | Melted gold & silver | 3,700–00 | |

| 1. | 2. | 3. | 4. | 5. |
|---|---|---|---|---|
| | | | Rs. | |
| 11. Adilabad | Bijjur Sirpur Tq. | 51 gold small pieces. 6 pieces of gold wire | 2,500-00 | |
| 12. East Godavari | Kottamuru vlg, Peddapuram tq. | 31 gold round pieces. 2 silver coins | 1,735-00 | |
| 13. Anantapur | Dharmavaram, Dharmavaram tq. | 20 silver coins | 77-00 | |
| | Kothapalli vlg, Dharmavaram tq. | 25 gold coins | 600-00 | |

శ్రీ ఏస్. వేమయ్య :— ఇందులో హిస్టారికల్‌గా ఉన్నటువంటివి దొరికినప్పుడు వాటిని భద్రపరచి మ్యూజియమ్స్ వగైరాలలో పెట్టడానికి ఏమైనా ప్రయత్నాలు జరుగుతున్నాయా. ఇందులో హిస్టారికల్‌గా వర్ ఉన్నవి ఉంటే చెపుతారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— బహుశ : అవన్నీ జాగ్రత్తపెడుతూ ఉంటారు అనుకుంటాను. గౌరవనీయసభ్యులు చేసిన సలహాలను వారికి చెప్పడం జరుగుతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :— ట్రెజర్ ట్రోవ్స్ యాక్ట్ క్రింద ఏవిదొరికితే అవి తీసుకుంటున్నారు. మంచిదే. కాని హిస్టారికల్‌గా విలువగల వస్తువులు అక్కడ ఉన్నటువంటి మార్కెట్‌లో బంగారము, యిత్తడి క్రింద అమ్మివేస్తున్నారు. వేలంపాటలుపెట్టి. అందువల్ల హిస్టారికల్‌గా ఉన్నటువంటి లింక్స్ తెగిపోకుండా నర్దుకొనడానికి వీలు అయినటువంటివన్నీ పోతున్నవి. ట్రెజర్ ట్రోవ్స్ అన్నీ ఆర్కియలాజికల్ డిపార్ట్‌మెంటుకు యిచ్చి అక్కడ భద్రపరిస్తే ఎవరైనా హిస్టోరియన్ ఉపయోగపరచుకోడానికి వీలు అవుతుంది. అది చేస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— చాల మంచి సలహా. ఇది వారికి తెలిపి ఉన్నదనుకుంటాను. లేకపోతే మళ్లీ యిప్పుడు చెప్పడం జరుగుతుంది.

### Opening of Sub-Taluk Offices in each Taluk

228—

*281 (1653) Q — Sri K. Munuswamy :— Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether there is any proposal with the Government to establish Sub-Taluk Offices in each taluk of our State for immediate scrutiny and disposal of files and other matters of villages ;

(b) if so, from when ; and

(c) if not, the reasons therefor?

Sri P. Thimma Reddy :

(a) No, Sir.

(b) Do not arise.

(c) There has been no demand so far for the opening of such offices.

శ్రీ కె. మునుస్వామి : ఇప్పుడు రెవెన్యూ డిపార్ట్‌మెంటులో అఫిషియల్ వర్క్ అంతా స్తబ్ధతగా ఉన్నదనే విషయం మనకందరకు తెలుసు. దానికోసమై డి సెంట్రలైజ్ చేసి పంచాయితిరాజ్ ఏర్పాటుచేశాము. సబ్ తాలూకాలు ఎస్టాబ్లిష్ చేసినట్లయితే ఈ స్తబ్ధత తొలగడానికి, నిరుద్యోగ సమస్యకూడ కొంత తీరడానికి అవకాశాలు ఉంటాయి. ఇవి ఎస్టాబ్లిష్ చేయడానికి మరొకసారి ఆలోచిస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— నిరుద్యోగ నివారణ కోసం ఆఫీసులు ఓపెన్ చేస్తే డబ్బులతో తకరారు వస్తుంది. ఎక్కడెక్కడయితే సబ్ తాలూకాలు అవసరమో అక్కడంతా పెట్టాలని ప్రభుత్వ ఆలోచన.

### INAM OF DEVADA VILLAGE

229—

* 318 1874 Q.—Sri P. Sanyasi Rao :—Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether Devada village in Visakhapatnam Taluk is the "Inam" village of "Durga gudi";

(b) the reasons why the ryots have not been provided the right over the land, by abolishing the 'Inam' of Devada village, just as all other 'Inams' have been abolished; and

(c) whether the Government will take steps for the repairs of the tanks in the said village in view of the fact that the ryots are being put to loss for want of repairs to the tanks, since it is an 'Inam' village?

Sri P. Thimma Reddy:—

(a) and (b) The lands covered by T. D. No. 42 comprising of S. Nos. 1 to 211 of Devada village were declared as inam lands in an Inam village and not held by any institution. This decision of the Tahsildar was confirmed by the R. D. O. Visakhapatnam. Aggrieved by this decision of the R. D. O. Visakhapatnam, the Wakf Board filed a W. P. No. 1762 of 68 before the High Court and it is still pending. The matter is thus subjudice.

(c) There are 34 minor irrigation tanks in this village and the estimated cost of repairs is Rs. 53,300/-. In G. O. Ms. No. 124 Revenue dated 2-2-1970 Government have laid down certain criteria for incurring expenditure in such cases and the Collector will take up works in that order.

శ్రీ పి. సన్యాసిరావు :— 20 సంవత్సరాలు అయింది. ప్రభుత్వం తీసుకోలేదు. వక్ఫ్ చేస్తారా అంటే అది చేయడంలేదు. ఇప్పుడు తీసుకుంటాము అంటున్నారు. చెరువుల మరమ్మతు ఈ సంవత్సరం ఆఖరులోపల పూర్తిచేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— అది చెప్పడం కష్టం. There is criteria for taking up these works; although a sum of Rs. 3 lakhs has been allotted to Vizag district this year for repairs to minor irrigation sources in

not-taken over estates, the expenditure is subject to the following conditions :

(a) The amount shall first be expended to meet the cost of works already executed but not paid for.

(b) if there is any balance, the amount may be expended to complete spillover works in clear estate areas with a view to enable recovery from landholders.

(c) No further demand should be created in respect of sources in non-estate inams until necessary legislative action for vesting such sources in Government on abolition of inams is completed.

శ్రీ ఆర్. మహానంద (దరిశి) :— 1956 ఈనామ్స్ అబాలిషన్ యాక్ట్ క్రిందికి రాకుండా, ఎస్టేట్ అబాలిషన్ యాక్ట్ సెక్షన్ (3) (2) (డి) క్రిందరాకుండా చాల ఈనాములు టేకన్‌ఓవర్ కాకుండా రైతులు చాల బాధపడుతున్నారు. ఆవిషయం మంత్రిగారికి తెలుసు. దీనికి సంబంధించిన సమగ్రమైన సవరణ ఎప్పుడు తీసుకువస్తారు ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఆ విషయం నాకు పూర్తిగా తెలియదు. కొద్దిగాతెలుసు. సభ్యుల సహాయంతో దాని వివరాలు తీసుకొని ఏమిచర్యలు తీసుకోవాలో తీసుకుంటాను.

## COMPREHENSIVE WATER SUPPLY FOR DHARMAVARAM MUNICIPALITY

230—

*808 (2952) Q.—Sri P. Venkatesan (Dharmavaram) :—Will the hon. Minister for Municipal Administration be pleased to state :

what are the steps taken by the Government to execute the comprehensive scheme in Dharmavaram Municipality in order to provide drinking water for the entire town?

The Minister for Municipal Administration (Sri N. Chenchurama Naidu) :—

The Chief Engineer (Public Health) has submitted detailed proposals costing Rs. 11.12 lakhs to instal and Rs. 51,700 to maintain annually for providing a comprehensive water supply scheme for Dharmavaram Municipality. The Scheme has been tentatively included in the Annual Plan 1970–71 with a provision of Rs. 1.00 lakh and Life Insurance Corporation of India has been addressed for a loan of Rs. 2.00 lakhs during this year. After the concurrence of Life Insurance Corporation to give the loan is received further action will be taken to take up the scheme.

శ్రీ వై. వెంకటరావు :— 11 లక్షలు శాంక్షన్ అయిందని చెప్తున్నారు. ఈ సంవత్సరం ఒక లక్ష అలాట్ అయిందని చెపుతున్నారు. ఈ అలాట్‌మెంట్ చాలదు కాబట్టి వెనుకబడిన ప్రాంతం కాబట్టి కొంచెం అలాట్‌మెంట్ ఎక్కువచేసేసి త్వరగా ఈ పథకాన్ని పూర్తిచేసే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :— ప్రొవిజన్ ఒక లక్ష చూపించి యున్నది. ఎల్. ఐ. సి. లోన్ రెండు లక్షలు అప్లయిచేసి యున్నది. రెండూ ఈ సంవత్సరానికి సరిపోతుంది.

### DRINKING WATER SUPPLY SCHEME TO MACHILIPATNAM MUNICIPALITY

231—

*879 (1448-T) Q.— Sri Buragadda Niranjana Rao :— Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(a) whether there is any request from Machilipatnam Municipality for loan assistance from Life Insurance Corporation for drinking water programme ;

(b) whether the same has been recommended by the Government; and

(c) the reasons why Machilipatnam Municipality is not given the loan by Life Insurance Corporation ?

Sri N. Chenchurama Naidu

(a) and (b) Yes, Sir.

(c) The Life Insurance Corporation of India did not agree to give the loan as the Watersupply Improvement Scheme of the Municipality has not yet been administratively and technically sanctioned. Action is being taken to complete the detailed investigation of the scheme. Thereafter, administrative and technical sanction will be given and the Life Insurance Corporation will be approached again for sanctioning the loan.

శ్రీ బి. నిరంజనరావు :— అప్లయి చేసినదని చెప్పారు. ఎంత మొత్తం వారు కోరారు. అసలు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్, టెక్నికల్ శాంక్షన్ కాకుండా లోన్ ఎందుకు రికమెండ్ చేశారు ? ఇంత లేట్ అవడానికి కారణం ఏమిటి ?

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :— మొదట అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్, టెక్నికల్ శాంక్షన్ లేకుండానే ఎస్టిమేట్ ప్రకారం అడుగుతున్నారు. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్, టెక్నికల్ శాంక్షన్ యిచ్చిన తరువాత మళ్ళీ అప్లయిచేయమని రిటరన్ చేశాము.

శ్రీ బి. నిరంజనరావు :— మొత్తం ఎంత ? ఒక టైమ్‌పెట్టి 6 మాసాలలోపల ఆ రెండు శాంక్షన్ యిస్తారా ? నీళ్ళు లేక చస్తున్నారు.

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :— కాంప్రహెన్సివ్ స్కీముకు సంబంధించినది. త్వరగా యాక్షన్ తీసుకుంటాము.

### CELL OF MEDICAL OFFICERS IN THE D. M. & H. S.

232—

*592 (1127) Q.—Sri R. Mahananda :—Will the hon. Minister for Health & Medical be pleased to state :

(a) whether there is any cell of Medical Officers in the Director of Medical & Health Services for purchase of medicines and equipment for the supply to Medical Institutions in the State ;

(b) if so, who are they; and

(c) if not, what is the practice adopted to purchase the medicines and equipment at the State level?

THE MINISTER FOR HEALTH & MEDICAL (Sri Md. Ibrahim Ali Ansari):

(a) No, Sir.

(b) Does not arise.

(c) A Drug Committee appointed by the Government screen and select the drugs which are on the rate contract ·for a period of one year. A Similar Committee is for recommendation for purchase of equipments. For Drugs, sealed quotations are invited by the Director of Medical & Health Services Office. For equipment, the Superintendents of the Hospitals keeping their necessity, call quotations from six firms and their quotations are scrutinized by a Committee comprising of Specialist at the Medical & Health Directorate.

Sri R. Mahananda: Is there any provision for appointing non-official medical people on the Committee?

Sri Mohd. Ibrahim Ali Ansari :— The majority of the members are officials. There is one non-official on the Committee.

Dr. T. V. S. Chalapathi Rao :- Who are the members of those two Committees? Are any guide-lines furnished to those committees by the Government.

Sri Mohd. Ibrahim Ali Ansari :— The members are :—

1. Director, Medical & Health Services...Chairman.
2. Dy. Director, Health.
3. Dy. Director, Medical and Health Services, Medical care.
4. Professor of Medicine, Osmania Medical College, Hyd'bad.
5. Professor of Medicine, Gandhi Medical College, Hyd'bad.
6. Professor of Pharmocology, Osmania Medical College,
7. Professor of Pharmacology. Gandhi Medical College, Hyderabad.
8. Dr. K. Ramesh Pai.
9. Dr. Harischandra.
10. Dr. P. Siva Reddy, Superintendent, Sarojinidevi Hospital,
11. Dr. Krishna Mohana Rao, Superintendent, Govt. General Hospital, Kurnool.
12. Dr. K. Suryanarayana, Superintendent, K. G. Hopital, Visakhapatnam.

Assistant Director, Medical & Health Services...Convenor.

Dr. T. V. S. Chalapathi Rao :— What are the guide lines furnished by the Government for the guidance of those Committees or can they act on their own responsibility?

Sri Mohd. Ibrahim Ali Ansari:-Quotations are called through tenders. Keeping in view the quality of the drug, the minimum tender is selected.

R. R. HOSPITAL AT TIRUPATHI

233—

*602 (1351) Q.— Sri Agarala Eswara Reddy (Tirupathi): Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) whether there is a crematorium to the R. R. Hospital at Tirupathi;

(b) if so, whether the eorpses are sent to the crematorium of the Maternity Hospital at Tirupathi;

(c) whether the Government are aware that the corpses sent by the R. R. Hospital are kept in the crematorium for two or three days for disposal to respective persons and foul smell emanates from the decomposed bodies; and

(d) steps taken by the Government to prevent such contingencies?

Sri Mohd. Ibrahim Ali Ansari :—

(a) The Mortuary is located in S. V. Medical College, Tirupathi.

(b) No, Sir.

(c) The dead bodies are sent to the Modern Mortuary in S. V. Medical Colege where the body is kept free from foul smell and decomposition. But only when this Mortuary fails to function, bodies are kept in the Mortuary behind the Maternity Hospital so that it may be claimed by the relatives before it is disposed off.

(d) Steps are being taken by S. V. Medical College authorities to get the Mortuary in that college repaired whenever it goes out of order. Further to meet exigencies the Superintendent S. V. R. R. Hospital is taking steps for receving the dead bodies into a room located far away behind the main S V. R. R. Hospital building and not in the old Mortuary building behind the Maternity Hospital.

Sri A. Eswara Reddy :— The air condition plant in the crematorium is not working for over 2 years. My charge is that the Government is neglecting such things and decomposed remains are lying in heaps. Will the hon. Minister be pleased to say what steps he wants to take?

Mr. Speaker :— Try to get the air condition plant in order,
Sri Mohd. Ibrahim Ali Ansari — I am getting it done, Sir.

RESEARCH ON CANCER TREATMENT

234—

*609 (1475) Q.—Sri P.O. Satyanarayana Raju (Yemmiganur):— Will the hon. Minister for Health & Medical be pleased to state :

(a) whether the Government received any representations from the Ayurveda and Unani Medical Practitioners, Association

requesting Government aid to conduct research on Cancer treatment and

(b) if so, the action taken by the Government?

Sri Mohd. Ibrahim Ali Ansari :—

(a) No, Sir.

(b) Does not arise.

Sri Poola Subbayya : There are innumerable persons dying every year due to cancer. Therefore, for research, would the Government consider to institute any High Power Committee for the cause of research and evolving remedial measures?

Sri Mchd. Ibrahim Ali Ansari :— We will certainly consider.

శ్రీ బి. నిరంజనరావు :— అధ్యక్షా, వైజాగ్ డిస్ట్రిక్ట్సువంటి చోట్ల కాన్సర్‌వ్యాధి చాలా ఎక్కువగా వున్నది, అటువంటి ప్రాంతాలలో మన ఇన్‌ఫర్‌మేషన్ డిపార్టుమెంటు కాజెస్ అఫ్ కాన్సర్ గూర్చి ఒక సినిమాతీసి ప్రదర్శిస్తున్నదా, లేకపోతే అటువంటి ప్రయత్నాలు చేస్తున్నారా ?

Sri Mohd, Ibrahim Ali Ansari :—We will try.

Dr. T. V. S Chalapathi Rao :— Is there any cancer research cell in the Cancer Hospital of the Goverment here?

Sri Mohd. Ibrahim Ali Ansari :— So far we do not have one.

ANDHRA PRADESH LABOUR BULLETIN

235—

*122 (2597) Q.— Sri Badri Vishal Pitti :- Will the hon. Minister for Labour be pleased to state :

(a) whether the Government have revived the publication "Andhra Pradesh Labour Bulletin",

(b) if so, since when,

(c) whether the Government are contemplating to bring out a Telugu Supplimentary edition to the said bulletin;

(d) if so, when, and

(e) if not, the reasons therefor?

The Minister for Labour (Sri G. Sanjeeva Reddy) :—

(a) Yes, Sir.

(b) Since April, 1970.

(c) Yes, Sir.

(d) As and when the finances are available.

(e) Does not arise.

श्री बदरी विशाल पित्ती :— यह लेबर बुलिटन मजदूरों केलिए है या मालिकों के लिए । अगर मजदूरों के लिए है तो फिर

तेलुगु मे क्यों नही छापा जाता। तेलुगु के लिए फाइनांशल पोजिशन का सवाल आजाता है, अंग्रेजी के लिए नहीं आता। यह भी बतलाइये कि इसकी कितनी कापिया छपती हैं, कितनी बिकती हैं कितनी बटती हैं, क्या आमदनी है और कितनी खच है।

శ్రీ జి. సంజీవరెడ్డి :— అధ్యక్షా, ఈ ఆంధ్రప్రదేశ్ లేబర్ బులిటిన్ 1961 లో మొదలు పెట్టబడింది. మధ్యలో డిస్‌కంటిన్యూ అయింది. గవర్నమెంట్ ప్రిటింగ్ ప్రెస్‌గాని, ప్రైవేట్ ప్రెసెస్‌గాని ప్రాపర్‌గా చేయలేకపోవడంవలన, ప్రింటు కాకపోవడంవలన అది డిస్‌కంటిన్యూ అయింది. మళ్లీ, జనవరి - 69 లో మొదలుపెట్టడం జరిగింది. ఇవాళ, 45 వేల రూపాయిలు డిపార్టుమెంటువారు ప్రభుత్వాన్ని అడిగితే, దానికి ప్రభుత్వం - ప్రస్తుతానికి ఇంగ్లీషు ఎడిషన్ నడపండి, తరువాత, ఫైనాన్షియల్ పొజిషన్ మెరుగుఅయిన తరువాత, తక్కిన భాషల ఎడిషన్స్ నడుపుతామని అన్నారు. ఇప్పుడు 1300 కాపీలు ప్రింటు అవుతున్నవి. 1600 కాపీలకు 1300 కాపీలు అమ్ముడవుతున్నవి; ఇంకా మూడువందలు మిగులుతున్నవి.

श्री बदरी विशाल पित्ती :— यह मजदूरों के लिए है या मालिकों के लिए।

श्री जि संजीव रेड्डी :— यह मजदूरों के लिए भी है मेनेजमंट के लिए भी और ट्रेड यूनियन्स के लिए भी।

श्री बदरी विशाल पित्ती :— अगर मजदूरों के लिए हैं तो क्या आप कह सकते है कि कितने मजदूर अंग्रेजी समझ सकते हैं।

श्री जि. संजीव रेड्डी :— कुछ मजदूर भी अंग्रेजी जानते हैं, लेबर लीडर्स भी अंग्रेजी जानते हैं। हम मजदूरों के लिए भी तेलुगु में भी निकालने के कोशिश कर रहे हैं।

శ్రీ బి. రత్నసభాపతి (రాజంపేట) :— ఈబులిటెన్ కేవలం సబ్‌స్క్రయిబర్స్‌కే పంపుతున్నట్లుగా తెలుస్తున్నది. ఆంధ్ర ప్రదేశ్ జర్నల్ పంపించినట్లుగానే యీ జర్నల్‌ను కూడా శాసనసభ్యులకు ఫ్రీగా పంపిస్తారా?

శ్రీ జి. సంజీవరెడ్డి :— ఆలోచిస్తాం.

శ్రీ అహమ్మద్ హుస్సేన్ (సీతారాంబాగ్) :— ఈ పత్రిక ఉర్దూలోనూ, తెలుగులోనూ కూడా ప్రింటుచేస్తారా లేదా? హైదరాబాద్ సిటీలో తెలుగులోకంటే ఉర్దూలో అర్థంచేసుకునేవారు ఎక్కువమంది వున్నారు. ఉర్దూలోకూడా పబ్లిష్‌చేస్తారా, లేదా?

శ్రీ జి. సంజీవరెడ్డి :— తెలుగులో వచ్చినతరువాత, ఉర్దూలోకూడా పబ్లిష్‌చేసే విషయం ఆలోచిస్తాం.

డాక్టర్ టి.యస్.మూర్తి (వరంగల్):— మజ్దూర్సుకొరకు అన్నప్పుడు, తెలుగులో అయితే వారికి వుపయోగపడుతుంది. ఇంగ్లీషులో ప్రస్తుతం బంద్‌చేసి, తెలుగులో ప్రారంభించి, డబ్బు వచ్చిన తరువాత ఇంగ్లీషులోకూడా వేయవచ్చునుగదా? ఆ విధంగా చేస్తారా?

శ్రీ జి. సంజీవరెడ్డి :— మొదట ఇంగ్లీషు ప్రారంభించారు 1971 లో. దానిని కంటిన్యూ చేస్తున్నారు.

డాక్టర్ టి. యస్. మూర్తి :— ఒకప్పుడు తప్పుచేస్తే యిప్పుడు దిద్దుకోవచ్చును గదా. ఇంగ్లీషులో మొదలుపెట్టారు, సరే, ఇప్పుడు దానిని ఆపి తెలుగులో ప్రారంభించి, తరువాత డబ్బు వచ్చినప్పుడు ఇంగ్లీషులో వేయవచ్చును గదా ?

శ్రీ జి. సంజీవరెడ్డి :— ఇప్పుడు వున్నదానిని ఆపడమెందుకు; వున్నదానిని నడుపుతూ, రెండవదానికొరకు ప్రయత్నం చేయవచ్చు.

श्री बदरी विशाल पित्ती :— लेबर बुल्टिन की एक कापी मेरे पास है और इस के सब ही अंक मेरे पास हैं। इस से काफी विज्ञापन भी छपते हैं। अगर आप की तेलुगु में निकालने की नियत है तो मैं समझता हूँ कि विज्ञापन की आमदनी से इस पर अधिक खर्च नहीं आयेगा और यह मजदूरों केलिए ज्यादा उपयोगी भी होगा।

श्री जि संजीव रेड्डी :— हम विज्ञापन लेकर उसी तरह तेलुगु में निकाल ने की कोशिश कर रहे हैं।

### LABOUR WELFARE FUND

236—

*3 (2678) Q.— Agarala Eswara Reddy :— Will the hon. Minister for Labour be pleased to state :

(a) whether any Labour Welfare fund was constituted in our State for the workers of Coal Mines, Iron Ore and Mica Mines; and

(b) If so, the sources of the Fund and its aims and objects?

Sri Sanjeeva Reddy :—

(a) & (b) :— A statement is laid on the Table of the House.

### STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE

(Vide Starred L. A. Q. No. 2678 *(236) by Sri A. Easwara Reddy, M. L. A.)

Cl. (a) : Statutory Labour Welfare Funds have already been constituted by the Government of India in respect of workers engaged in mica mines, iron ore mines and local mines;

Cl. (b) : The sources of these three Funds are :—

1) Iron Ore Mines Labour Welfare Fund :

The Fund comprises of the cess collected at the rate of twenty five paise per metric tonne of the iron ore produced.

2) Coal Mines Labour Welfare Fund :

The Fund comprises of the cess collected at the rate of 49:21 paise per metric tonne of the Coal and Coke despatched from the Collieries,

3) Mica Mines Labour Welfare Fund :

The Fund comprises of the cess collected at 2½% advalorem on mica exported from the concerned territories.

The aims and objects of the three Funds are, financing of activities to promote the welfare of labour employed in the above three industries. The main welfare activities are health, recreation, education, housing and water supply.

శ్రీ ఆర్. మహానంద :— దీనిలో స్లేట్ క్వారీస్ వున్నాయి. మన స్లేట్ క్వారీస్ నుండి స్లేట్ మొత్తం భారతదేశంలోని అన్ని ప్రాంతాలకేగాక, యితర దేశాలకుకూడా ఎగుమతి అవుతున్నవి. ఈ స్లేట్ క్వారీస్‌లోని వర్కర్సుకు సంబంధించినంతవరకు ఎలాంటి ఎమినిటీస్ లేవు. ఎన్నిసార్లు రిప్రజెంట్ చేసినా యీ విషయం మనదికాదు అంటారు. ఇప్పుడైనా స్టేట్ గవర్నమెంట్ సెంట్రల్ గవర్నమెంట్‌తో కరెస్పాండ్ చేసి, యీ వర్కర్సుకు హెచ్చు ఎమినిటీస్ కలగజేయడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ జి. సంజీవరెడ్డి :— అటువంటి రిప్రజెంటేషన్ నావద్దకు వచ్చినట్లు జ్ఞాపకం లేదు. అయినప్పటికి. అటువంటి రిప్రజెంటేషన్ ఏదయినావస్తే నేను చూస్తాను.

### SOCIAL WELFARE HOSTELS

237—

*972 (2837-M Q — Sri R. Mahananda :—Will the hon. Minister for Social Welfare be pleased to state :

(a) whether it is a fact that the Government have issued orders to all the Social Welfare Hostels in the State, to reduce the percentage of admission of Boarders of Economically Backward Communities this year ;

(b) if so, what is the percentage previously fixed for such admission and the percentage fixed now :

(c) whether this G. O. will apply to all those boarders who are already in the Hostels in 1969–70 ?

The Minister for Information deputised the Minister for Social Welfare and answer the question (Sri A. Vasudeva Rao) :—

(a) and (b) In January. 1969 Government issued orders fixing the reservation of seats for Backward Classes in Harijan subsidised hostels as 10% as against 35% fixed earlier.

(c) No, Sir.

శ్రీ వి. సి. కేశవరావు (పంతనూతలపాడు) :— ఈ జి. ఓ. ప్రకారంగా హాస్టల్స్‌లో వుండి చదువుకునే విద్యార్థుల పర్సంటేజ్ తగ్గించమన్నారు. అంటే, చదువుకుంటున్న విద్యార్థులను చదువుమానివేసి, ఇళ్ళకుపోయి పనిచేసుకోమని గవర్నమెంటు ఉద్దేశమా ?

శ్రీ ఎ. వాసుదేవరావు :— ఉన్న విద్యార్థులను తగ్గించమని ఎక్కడవుంది?

శ్రీ వి. పి. కేశవరావు :— పర్సెంటేజ్ ఆఫ్ అడ్మిషన్స్ తగ్గించమని అన్నారు.

శ్రీ ఎ. వాసుదేవరావు :— ఇదివరకు ఎట్లా అయితే చేర్చుకున్నారో వారికి యిది వర్తించదు. ఇప్పుడు చేర్చుకొనేవారికి యీ పద్ధతి వర్తిస్తుంది.

శ్రీ వి. పి. కేశవరావు :— ఆ జి. ఒ. ప్రకారం క్రొత్తగా పిల్లలనెవ్వరినీ చేర్చుకో వద్దన్నారు. చదువుకునేవారిని హాస్టల్సులో చేర్చుకోవద్దంటే అర్థం ఏమిటి?

శ్రీ ఎ. వాసుదేవరావు :— అదేమీలేదు. అసలు విద్యార్థులను హాస్టల్సులో చేర్చుకోవద్దనే అభిప్రాయం ఎక్కడ వున్నది?

శ్రీ ఆర్. మహానంద :— ఆ విధంగా జి. ఒ. యిచ్చారు. మొదట వుండే పర్సం టేజిని యిప్పుడు తగ్గించమన్నారు. ఆ తగ్గించినదాంట్లో కూడా - వచ్చిన అప్లికేషనులు రిజెక్టు చేస్తున్నారు. లోగడ వున్నవారి గతి ఏమికావాలి? గవర్నమెంటు దీనిని పునఃపరిశీలన చేసి స్కాలర్‌షిప్స్ రెస్టోర్ చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎ. వాసుదేవరావు :— ఆ జి. ఒ. లో మార్పు కాకముందు ఏ పద్ధతివుందో- అందులో మార్పు ఉండదు. ఈ జి. ఒ. లో తగ్గించడం జరిగినదాని ప్రకారం చేర్చుకో డానికి తగిన చర్యలు తీసుకొంటున్నారు.

శ్రీ పి. గున్నయ్య :— 28-7-70 వ తేదీన యిచ్చిన జి. ఒ. రద్దు చేశామని ఆ శాఖామంత్రిగారు మాతో పదేపదే దఫాలు చెప్పారు. రద్దుచేసినవిషయం వారికితెలుసా?

శ్రీ ఎ. వాసుదేవరావు :— ఇందులో ఆ సమాచారం లేదు.

Mr. Speaker :— He says that the concerned Minister has informed that that G. O. has since been cancelled.

శ్రీ కె. మునుస్వామి :— మొట్టమొదట హాస్టల్సులో [illegible] ఆయనవారికి రెసి డెన్షియల్ స్కాలర్‌షిప్స్ వున్నవారిని మాత్రమే చేర్చుకోవాలని ఆర్డర్సు వున్నాయి. అట్లా లేనివారిని స్కాలర్‌షిప్స్ యిచ్చి చేర్చుకొంటున్నారు. కానీ, యికమీదట స్కాలర్‌షిప్స్ పేరెంట్సుకు మాత్రమే యిస్తామని జి. ఒ. పాస్‌చేశారు. అది రద్దు అయిపోయింది. రద్దు అయిపోయిన తరువాత విద్యార్థులు రెంటికీచెడ్డ రేవడిలలె అయిపోయారు. వారిని తిరిగి మళ్ళా చేర్చుకోమని ఆర్డర్సు యిస్తారా?

శ్రీ ఎ. వాసుదేవరావు :— ఈ ప్రశ్నకు స్పెసిఫిక్‌గా అటువంటిదేమీ లేదని చెప్పడం జరిగింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— క్రిందటి సంవత్సరం యీ [illegible] కవ్ని టికీ కూడా డబ్బు యిచ్చారు. వారిని తీసుకునేటప్పటికి ఎన్. జి. ఓస్. స్ట్రయిక్ వచ్చింది. ఆ కాగితాలు అటూ, యిటూ చేరక వారు డ్రా చేయడానికి వీలులేక పోయింది. క్రిందటివి రద్దు అయిపోయాయి, క్రొత్త సంవత్సరంలో యిస్తాము అన్నారు. క్రిందటి సంవత్సరం రానివారికి కంటిన్యూయేషను లేక యీ సంవత్సరం కూడా ఆ [illegible]మెంట్సుకు రాని ప్రమా దం వున్నది. ఎన్. జి. ఓస్. స్ట్రయిక్‌వల్ల రానివి రెస్టోర్ చేస్తామన్నారు. అవి రెస్టోర్‌చేసి, కంటిన్యూయేషను వచ్చేటట్లు చేస్తారా?

శ్రీ ఎ. వాసుదేవరావు :— నేను దీనిని ఎగ్జామిన్ చేయిస్తానండి.

శ్రీ పి. సుబ్బయ్య :— ఆ జి. ఒ. కాపీ టేబిల్‌మీద పెట్టమనండి. 70 - 30 వున్నది - 10 పర్సంటు కట్ వచ్చింది. ఇంతవరకూ వచ్చినవారిదగ్గరనుంచి ఎరియర్సు కూడా క్లెయిమ్ చేయమన్నారు. దీనికి తీక్ష్ణంగా ఆలోచనచేసి మంత్రిగారు సవరిస్తారా ?

శ్రీ ఎ. వాసుదేవరావు :— జి. ఒ. కాపీ టేబిల్‌మీద పెట్టిస్తాము.

శ్రీ బి. రత్నసభాపతి :— ఎకనామికల్లీ బాక్‌వర్డ్ కమ్యూనిటీస్‌కు చెందినటోర్డర్సు అడ్మిషను పర్సంటేజి తగ్గించామని చెప్పారు. అట్లా తగ్గించడానికి కారణం ఏమిటి ? అదర్ బాక్‌వర్డ్ క్లాసెస్ రిస్టువచ్చింది కనుక, జి. ఒ. వచ్చింది కనుక ఎడ్జస్ట్ చేయడానికి యిట్లా చేస్తున్నారా ?

Mr. Speaker :— The information is that the G. O. has since been cancelled. That is what Mr. Gunniah is saying.

Sri P. Subbaiah :— That is not cancelled, Sir,

Mr. Speaker :— Let us verify whether the information is correct or not.

### SANCTION OF RESIDENTIAL SCHOLARSHIPS

238—

*756 (2622) Q.—Sri S. Vemayya :—Will the hon. Minister for Social Welfare be pleased to state ;

(a) whether seven girls to whom residential Scholarships were granted by the Director of Social Welfare in his Proceedings No. E2-34106/69 dt 27-2-1970, have once again been granted residential Scholarships in his Proceedings No. E 2-5905/70,, dated 12-7-1970 during '69-70'

(b) if answer to clause (a) is in the affirmative reasons for such double sanction and steps taken to avoid them in future; and

(c) whether any verification will be made to trace out all such double sanctions during the year 1967-68, 1968-69 and 1969-70?

Sri A. Vasudeva Rao

(a) The answer is in the affirmative.

(b) The Head-master, Parishad High School, Nunna, Krishna District submitted the applications for schlorships of the seven girls, twice. Owing to rush of work at the fag end of the financial year in the office of the Director of Social Welfare, the seven girls were granted Scholarships twice. The concerned staff member of the Office of the Director of Social Welfare was warned to be careful in future and the Head-master has been directed to report the circumstances under which he sent the applications of the same pupil twice.

(c) The answer is in the affirmative.

శ్రీ ఎస్. వేమయ్య :— 68-69, 69-70 సంవత్సరాలలో వెరిఫైచేసి యిచ్చిన వారికి రెండుసార్లు స్కాలర్‌షిప్స్ యివ్వబడ్డాయని డిటెక్టు చేశారా? అందులో ఎంత మొత్తం యిన్‌వాల్వు అయివున్నది?

శ్రీ ఎ. వాసుదేవరావు :— ఇందులో స్పెసిఫిక్ క్వశ్చన్ ఉన్నది. నున్న హైస్కూలులో 7 మంది విద్యార్థులకు రెండుసార్లు స్కాలర్‌షిప్స్ మంజూరుచేయడం జరిగింది, అది ఫాగ్ ఎండ్ ఆఫ్ ది యియరులో ప్రెషర్ ఆఫ్ వర్కు ఎక్కువగా వుండడంవల్ల పొరపాటు జరిగింది. అందుకు సంబంధించినవారిని వార్న్ చేయడం జరిగింది. 67-68, 68-69; 69-70 లలో యివన్నీ కూడా పరిశీలించమని ఉత్తరువులు యివ్వబడ్డాయి. యింకా రిపోర్టు రాలేదు.

శ్రీ వి. సి. కేశవరావు :— అసలు ఈ రెసిడెన్షియల్ స్కాలర్‌షిప్స్ యెందుకు యిస్తున్నారు? ప్రభుత్వంవారు హాస్టల్సులో వుండేవారికి యివ్వము అని జి. ఒ. పాస్ చేశారంటే అర్థం ఏమిటి? హాస్టల్సులో వుండి చదువుకునేవారికి రెసిడెన్షియల్ స్కాలర్ షిప్స్ యివ్వరా?

శ్రీ ఎ. వాసుదేవరావు :— దీనికి ప్రత్యేకప్రశ్న వేయాలి.

PUPPET SHOWS FOR PUBLICITY OF GOVERNMENT ACTIVITIES

239—

*162 (2883) Q.—Sri R. Mahananda :— Will the hon. Minister for Information & Public Relations be pleased to state :

(a) whether there is any proposal before the Government to encourage Puppet Show in the State for publicity of Government activities and to educate the rural masses for development activities by granting subsidies; and

(b) what are the measures proposed to encourage this sort of art ?

Sri A. Vasudeva Rao :—

(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ ఆర్. మహానంద :— చేతివృత్తులవారిని ఎంకరేజి చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశమని చెబుతున్నారు. నెల్లూరునుంచి రాయలసీమ ప్రాంతాలలో యీ తోలుబొమ్మలాటమీద ఆధారపడి జీవించే కుటుంబాలవారున్నారు. ఆ కళను అభివృద్ధి చేయడానికి, తద్వారా ప్రచార సాధనంగా ఉపయోగించుకోడానికి ప్రభుత్వం యిప్పుడైనా ఆలోచిస్తుందా? వారికి ఫైనాన్షియల్ అసిస్టెన్సు యిచ్చి, యీ విధంగా చేస్తుందా?

శ్రీ ఎ. వాసుదేవరావు :— ఇప్పుడు అటువంటి ఆలోచన ఏమీలేదు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :— ప్రభుత్వ కార్యకలాపాల ప్రచారంకోసం తోలుబొమ్మలాటలు కాకపోయినా మంత్రులే పగటి వేషాలువేసి ప్రచారం చేయడానికి ప్రయత్నించేస్తారా? మంత్రులు యింపొటెంట్ స్పీచస్ ప్లాట్‌ఫారములమీద చేయడంకంటే పగటి వేషాలువేసి ప్రచారంచేస్తారా?

శ్రీ వాసుదేవరావు :— ప్రక్కతాళాలు వేయడానికి తోటి గౌరవసభ్యులను పెట్టుకొని అట్లా చేస్తే బాగానేవుంటుంది.

శ్రీ ఎం. వెంకటనారాయణ (ఏలూరు) :— ఇది ప్రభుత్వం తప్పనిసరిగా పరిశీలించవలసిన విషయం. ప్రభుత్వం చాలా అభివృద్ధికరమైన కార్యకలాపాలను చేస్తున్నది. చేస్తున్నప్పుడు తోలుబొమ్మలాటలు, బుర్రకథలు, లేక సినిమాలువంటి వాటిద్వారా ప్రచారం చేస్తేనే తప్ప లేకపోతే ప్రజలకు తెలియడంలేదు. మంత్రిగారు నో కన్సిడరేషన్ అంటే ప్రయోజనంలేదు. ప్రభుత్వం తప్పనిసరిగా దీనిని గురించి పరిశీలన చేస్తుందా?

శ్రీ ఎ. వాసుదేవరావు :— ఈ తోలుబొమ్మలాటలు గాంధి సెంటనరీ యియర్‌లో రిమూవల్ ఆఫ్ అన్‌టచ్‌బిలిటీ గురించి గాంధిగారి జీవితంలోని కొన్ని ముఖ్యమైనఘట్టాల గురించి వేయించడం జరిగింది. దానికి చాలా మంచి పేరు కూడా వచ్చింది. ఇది చాలా ప్రధానమైన అంశం. కానీ, యిది హెచ్చుడబ్బుతోకూడిన విషయం. గౌరవసభ్యుల అభిప్రాయం అట్లా వున్నట్లయితే దీని విషయంలో పరిశీలనచేసి ఏమైనా చేయవలసి వుంటుంది.

Sri G. Siviah (Puthuru):— The artists in this field are mostly confined to Chittoor and Nellore Districts, Sir, where as the State Government is encouraging other artists. If we cannot encourage these artists, I am sure that the culture of these will die in a short period. In view of that, will the hon. Minister take any steps to encourage these artists any time?

శ్రీ ఎ. వాసుదేవరావు :— వారిని ఎంకరేజి చేయకూడదనే అభిప్రాయం లేదు, తప్పకుండా ఈ అంశం పరిశీలించవలసి ఉంటుంది.

శ్రీ వై. సుబ్రహ్మణ్యం (గుడివాడ) :— గాంధీజీనిగురించి హరిజనులగురించి తోలుబొమ్మలాటను ఇటీవల ఇక్కడ ప్రదర్శించారు, పల్లెలలోకూడా ప్రదర్శిస్తున్నారు. వారికి కావలసిన వాహనములు మొదలైనవి ఇచ్చి దోహదంచేస్తే భవిష్యత్తులో ప్రచారానికి అనుకూలంగా ఉంటుందని మనవిచేస్తున్నాను.

డా. టి. వి. ఎస్. చలపతిరావు :— అసలు బొమ్మలు, మంత్రి బొమ్మలు ప్రచారం ఎక్కువగా ఉండగా తోలుబొమ్మల ప్రచారం ఎందుకు?

మిస్టర్ స్పీకర్ :— అక్కరలేదని వారి అభిప్రాయం.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు :— తోలుబొమ్మల ప్రచారం మంత్రుల ప్రచారం కంటే బలమైనదా అని అడుగుతున్నాను.

శ్రీ బి. రత్నసభాపతి :— తోలుబొమ్మలకు సంబంధించి ఇతర దేశాలవారుకూడా నేర్చుకోవాలని ఆతురత చూపిస్తున్నట్లు తెలుస్తున్నది. దీనిని మోడర్నైజ్‌చేసి ఇతర దేశాలలో ప్రచారం జేయడానికి మన నాగరికతను ప్రచారం చేయడానికి వీలుంటుంది కనుక ఈ ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎ. వాసుదేవరావు :— అనాదిగా పేరు ప్రతిష్ఠలున్న కళ ఇది. దీనిని ప్రోత్సహించాలనే అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను.

## FINANCIAL ASSISTANCE TO TOURIST VEHICLES

240—

*958 (2836-D) Q.— Sri A. Madhava Rao :— Will the hon. Minister for Women's Welfare be pleased to state :

(a) whether it is a fact that the Tourism Dephrtment of the Union Government has drawn up a scheme to provide financial assistance by way of hire purchase of cars and coaches, mini-buses and omnibuses to be run as tourist vehicles; and

(b) the number of vehicles purchased by the State Government under the scheme so far during 1970-71 and the manner in which these vehicles are used or proposed to be used ?

The Minister for Women's Welfare :— Smt. Roda Mistry :

(a) Yes, Sir, a hire purchase form of Government of India is placed on the table of the House.

(b) The State Govetnment have not purchased any vehicles under the scheme during 1970-71.

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE IN CONNECTION WITH THE

L. A. Q. No. 2836-D (Starred)

*240 given notice by Sri A. Madhava Rao, M. L. A.

APPLICATION FOR THE HIRE PURCHASE OF TOURIST TRANSPORT VEHICLE

1. Name of the applicant (with full business/office address, telephone etc.)

2. Particulars indicating whether the applicant is a proprietory concern or body corporate/an association of persons or otherwise. (A copy of registration certificate, date of incorporation, date of commencement of business etc. Whatever applicable may be given. In case of (individuals, age, father's name and residential address may be given).

3. Full particulars of the present assets of and income from the car hire business along with the audited profit & loss account. and balance sheet for the previous three years duly certified by a Chartered Accountant (Income Tax Clearance Certificate as well as statement showing the applicant's earnings in foreign exchange for the three previous years duly certified by the concerned Travel Agents, Hotels, Airlines, Banks etc. may also be attached.)

4. Full particulars of the existing liabilities by way of loan from the Government or Private or Public bodies or any other individuals or others indicating the rate of interest, mode of repayment, the securities given against each and also whether there had been any default in repayment of these loans.

5. Income from any other business supported by a copy of the audited accountt and balance sheet for the last three years.

6. Particulars of any other properties or investment belonging to the applicant indicating whether they are encumbered or free from any encumbrance.

7. Particulars of Bank accounts with the name of the Bank and the branch supported by attested monthly summary of the transactions for the last three years.

8. No. of motor vehicles that are being owned and run at present with their full particulars, including names of drivers who can speak English. Indicate also the lates from which each vehicle is being owned and run.

9. Date of recognition of the applicant by the Department of Tourism as Tourist Car Operator (Particulars of letter No, and date conveying the approval may please be indicated).

10, Particulars of any other agreement or contract of any kind entered into by the applicant with the Government during the past 5 years.

11. Amount of contribution required from Government towards the price (See page 9 of the Instructions .

12. The number of hire instalments in which the applicant proposes to repay the Government contribution with interest. (see page 12 of the Instructions).

13. Particulars of other loans if any taken by the applicant for the purchase of this vehicle from any other source with details of interest payable, security offered and other conditions.

14. Total price of the vehicle and terms of payment etc. with dealer.

15. Details of the vehicle proposed to be purchased the name and complete address of the dealer from whom the vehicle is to be purchased.

16. Details of Bank or insurance guarantee proposed to be furnished in respect of the due repayment of all hire instalments to the Government.

Note : A letter from the Guarantor may be obtained and forwarded stating that if the Government accepts the application for hire purchase, the Guarantor will stand guarantee for the applicant.

17. Other information, if any.

I hereby declare and state that I have fully gone through the Instructions for the hire purchase of tourist transport vehicles and agree to abide by all the conditions mentioned therein. I further agree to abide by all the conditions of hire purchase as per terms of the hire purchase agreement tne specimen form of which I have read and understood. The facts stated in this application are correct. I will use the vehicle as tourist taxi only in terms of the sales instructions of the agreement.

I further declare and state that I have not violated any departmental instructions, rules, or regulations or of any agreement or contract with the Government.

Sri A. Madhava Rao : Whether it is a fact that subsidy for the the total price of the vehicle or Rs. 45,000 whichever is less, is being granted by the Central Governmenet ?

Smt. Roda Mistry :— Yes, Sir.

Sri B. Ratnasabhapathi :— May I know whether in the matter of alloting the permits for the purchase of these vehicles there is any priority list, i. e,, the list of persons having certain interests like

defence personnel or dismissed defence personnel or retired defence personnel like that ?

Smt. Roda Mistry : – There is no priority list Speaker Sir, But the conditions are the tourist should have been owning and running the cars for at least three years from the date of recognition as tourist car operated by the Department. One shall own and run at least the fleet of three vehicles. He must not have been found guilty of any other thing relating to the Departmental instructions or the breach of any agreement or contract executed with the Department. These are the pre-requisites for application forms.

Sri C. Janga Reddy (Ponkal) :— How many applications have been received and what is the position of disposal ?

Smt. Roda Mistry :— Separate question, Sir.

శ్రీ టి. ఎస్. మూర్తి :— వారు పెట్టిన కండిషన్సు ప్రకారం ఇంతకు ముందు ఫ్లీట్ ఆఫ్ కార్స్ ఉండాలని అనడంవల్ల ఈ రోజున క్రొత్తగా టూరిస్టు ట్రేడ్‌లోనికి రావడానికి అవకాశం ఉండదు కనుక క్రొత్తవారికి కూడా ఆపర్చ్యునిటీ ఇస్తారా ? గవర్న మెంటు కావాలంటే సెక్యూరిటీ తీసుకోవచ్చును.

Smt. Roda Mistry :— This involves giving of large sums of money and the person who wants to take the loan should give his bona fides before he approaches the Government to take the facilities. These are rules laid down by the Government of India but we shall make a recommendation if the Hon'ble Member of this House so desires the Government.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇదివరకే టూరిస్టు బస్సులకు కాని చిన్న కార్లకుకాని లైసెన్సులు పొందితే వారు ఫస్ట్ ప్రయార్టీ లోనికి వస్తారు. టూరిస్టు కారు పేరుతో టాక్సీలక్రింద నడుపుతున్నారు. ఇవికాక మిని బస్సులని త్రీ వీలర్స్ అని నడుపు తున్నారు. వీటికి టూరిస్టులకు సంబంధంలేదు. టూరిస్టు ఐతే కంట్రోలరువద్ద లిస్టులో పేరు వ్రాయాలి. వీరు తిరుపతి, హైదరాబాదు ఎక్కడికి కావాలంటే అక్కడికి త్రిప్పుతున్నారు. పాసింజెర్లకు అడ్డంనిలిచి తీసుకుంటున్నారు. టూరిస్టుప్రోగ్రాం అంటే వీరందరిని లీగలైజ్ చేయడమేనా ?

Smt. Roda Mistry :— I have not followed it throughly but I presume he wants that whether these vehicles will be used for the Tourists alone. There is also another condition which says a statement showing the earnings of foreign exchange, if any, for the three previous calendar years duly certified by the concerned Travel Agents, Hostels, Airlines, Banks is also required before he can apply.

Mr. Speaker :— His complaint is that people who are having Tourist Cars are misusing the powers, They are abusing the powers or the rights.

Smt. Roda Mistry :— Yes Sir. That is true. We also notice these things. But there is no way we can control them unless we have the Tourist Act. The Act must be legislated first to give us the powers to take action. It is a very serious preblem and we are seized in the Department, at the State level as well as at Govern-

ment of India level and we are also moving of drawing up an Act to legislate this particular aspect of the misuse of tourist vehicles and other facilities also.

Sri B. Ratna Sabhathi :—The Minister in her reply admitted that there are certain lapses. As was said by Sri Vavilala Gopalakrishnayya, should we wait till the Act is made in order to check these lapses? If there are really lapses of such a serious nature, the general law can be made applicable and they can be brought to book and punished in law.

Smt. Roda Mistry :— Sir, there must be some powers with you to take action also.

Mr. Speaker :— Under the existing laws you have got certain officers who can check or control this kind of things.

Smt. Roda Mistry :— The problem arises out of which they would recommend these taxis, tourist buses etc. but the permit issuing authority is somebodyelse. We do not issue the permits for the plying of vehicles and we can only inform the Road Transport Authority for those lapses and they have to take action on the party concerned and we are doing that.

Sri N. Ramachandra Reddy :— Is there no co-operation between the Department and Department? If the particular Department is helpless, then this Department can take the help of the other Department.

Mr. Speaker :— Apart from that the Transport Authorities have got powers under the existing law to take necessary action if anybody abuses his powers or rights.

Sri N. Ramachandra Reddy :— But the answer given was that the Department was helpless.

Smt. Roda Mistry :— We shall take it up seriously now, Sir, since this has been noticed by everybody. I can only reiterate my statement that it is neeessary to have an Act to give us also powers to take action along-side the Road Transport Authorities.

श्री बदरी विशाल पित्ती :— आप ने कहा कि स्कीम बनाई गई है। यह कब बनायी गयी। अगर हाल ही में बनायी गयी है तो और आप फिर यह कहें कि तीन साल का अनुभव हो तो ही इजाजत देंगे तो इस में सामंजस्य कैसे होगा।

श्रीमती रोड़ा मिस्त्री :— मैंने कहा कि कोई स्कीम नहीं बनायी गयी है। इस के लिए कुछ इंस्ट्रकशंस भारत सरकार से बनाये गये हैं जिस में कुछ शरतें हैं। यह ५, ६ पेजेस हैं अगर आनरेबल मेंबर्स चाहें तो इस को सरकुलेट करा दिया जा सकता है।

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— కొత్త మంత్రుల యిన్‌సర్ట్స్‌నుంచి మమ్ము లను రక్షించాలి. మళ్లీ చెప్పండి అంటారు. ఎన్ని టూరిస్టు బస్సులు బజారులో తిరుగు

తున్నాయి. వారికి డబ్బు యిస్తున్నారా? గవర్నమెంటు యింత హెల్ప్‌లెస్‌గా ఉందా? డబ్బు ఎవరికి యిస్తున్నారు? హైర్‌పర్చేజ్‌కి డబ్బు యిచ్చేటప్పుడు ఇప్పుడున్న ప్రకారమే అమలు పరచవచ్చునుకదా ఎందుకు అమలు పరచలేదు.

శ్రీమతి రోడా మిస్త్రీ :— ఇప్పటిదాకా ఎవరికీ డబ్బు యివ్వలేదు. ఇచ్చేటప్పుడు యిదంతా చూసుకునే యిస్తాము.

శ్రీ బి. రత్నసభాపతి :—మంత్రిగారు వేరేచట్టం తీసుకు వస్తామంటున్నారు. అది తయారయినదా?

Mr. Speaker :—They have recommended to the Central Gevernment. Now, there are two Short-notice questions.

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

240–A

(S.N. Q. No. 1669-X) Sri M. Chinnanagaiah, M.L.A., :—Will the hon. Minister for Municipal Administration be pleased to state:

(a) whether it is a fact that the Oppalapadu Gram Panchayat paid Rupees 1,14,000/- to the Guntur muncipality for the supply of Drinking water from Guntur Comprehensive Water supply scheme to Oppalapadu Gram Panchayat;

(b) whether it is a fact that the Government in its memo. No. 353-A2/70 Dt. 15-9-1970, sent instructions to the Chief Engineer (Public Health) to get the work executed by the public health Engineering Department urgnetly; and

(c) If so the action taken thereon.

The Minister for Municipal Administration (Sri N. Chanchurama Naidu) :—

(a) An amount of Rs. 1,10,625.50 was paid by Uppalapadu Gram Panchayat to Guntur Municipality for the supply of Drinking Water from the Guntur Comprehensive Water Supply Scheme.

(b) Yes, Sir, but subsequently Government have instructed the Chief Engineer (Public Health) to go ahead with the work with the unspent balances relating to Guntur Water Supply Scheme and complete the work without any further delay.

(c) Necessary instructions have been issued by the Chief Engineer (Public Health) to the Superintendent Engineer (Public Health) Guntur to take up the work immediately.

ఎ. లక్ష పదివేల రూపాయల 10 నయాపైసలు ఉప్పలపాడు గ్రామపంచాయతీ గుంటూరు మునిసిపాలిటీకి యివ్వడం జరిగింది.

బి. గవర్నమెంటు మళ్ళా ఆ పనిని దానిలో లీకేజెస్ ఉన్నవని తెలియడంచేత మళ్లా యిప్పుడు ఆ పనిని ప్రారంభించాలని చీఫ్ యింజనీర్‌కు యినస్ట్రక్షన్స్ యివ్వడం జరిగింది. చీఫ్ యింజనీర్ సూపరింటెండింగ్ యింజనీర్‌కు యినస్ట్రక్షన్స్ యివ్వడం జరిగింది.

శ్రీ సి.హెచ్. నాగయ్య (ప్రత్తిపాడు) :— అధ్యక్షా, గుంటూరు మునిసిపాలిటీ నుంచి మంచినీటి పథకాన్ని చేస్తున్నటువంటి ప్రక్క-గ్రామాలకు కొన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. 1964 వ సంవత్సరంలో ఉప్పలపాడు గ్రామ పంచాయతీ నుంచి లక్ష 14 వేల రూపాయలు కట్టించుకొన్నారు. 1965 వ సంవత్సరంలో నీరు వదిలిపెట్టారు. అయితే అప్పటి నుంచి కూడా ఈ 5 సంవత్సరాలుగా వారికి మంచినీటి ఒనరులు చేకూర్చకపోవడంలో అనేకరకాలైన మెమోరాండములు ప్రజలు పంచాయతి తరపున సమర్పించుకున్నారు. ఇప్పటివరకు గుర్తించక ఈనాటికి యింజనీర్లకు ఆదేశములు యిచ్చామంటున్నారు. శీఘ్రంగా త్వరగా పూర్తిచేయడానికి తప్పకుండా అవకాశం కల్పిస్తారా?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :— ఇనస్ట్రక్షన్స్ యిచ్చాము త్వరగా చేయాలని. త్వరగా చేస్తారు.

శ్రీ టి. నాగేశ్వరరావు (మంగళగిరి):— ఉప్పలపాడు పంచాయత్‌కి నీటి సరఫరా పథకం గురించి నేను ప్రశ్న వేసినప్పుడు సాధ్యమైనంత త్వరలో చర్య తీసుకుంటామన్నారు. ఉన్న డిఫికల్టీ ఏమిటంటే ఫండ్స్ లేవు. ఫండ్స్ ప్లేస్ చేశారా? డిఫెక్టివ్ పైప్స్ లీకేజికి సంబంధించిన రిపెయిర్సుకి ఫండ్సు యిచ్చారా?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :— వాటరు సప్లయి స్కీము క్రింద డబ్బు ఉంది దానినుంచి ఖర్చు పెట్టాలని తరువాత మునిసిపాలిటీనుంచి రికవరు చేయాలని చెప్పాము.

శ్రీ జి. వెంకటరెడ్డి (పరచూరు) :— ఉప్పలపాడు మంచినీటి పథకానికి ఖర్చు ఎంతయినది? లక్ష 14 వేల రూపాయలు దేనిని ఆధారం చేసుకుని యిచ్చారు? పర్సంటేజా లేక కంట్రిబ్యూషను పద్ధతా?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :— 1963లో లక్ష 10 వేల రూపాయలు ఉప్పలపాడు పంచాయత్ గుంటూరు మునిసిపాలిటీకి కట్టారు. అప్పుడు ఆ స్కీము క్రింద మొత్తం ఖర్చుపెట్టి చేయడం జరిగింది. తరువాత పైప్స్ లీకేజి డిఫెక్ట్స్ కారణంగా రిపేయిర్ చేయవలసినదిగా గవర్నమెంటు యినస్ట్రక్షన్స్ యిచ్చింది.

శ్రీ వై. వెంకటరావు :— ఈ పని ఎప్పుడు ప్రారంభించి ఎప్పుడు పూర్తిచేశారు? ఉప్పలపాడు గ్రామానికి నీళ్ళు పోయినవా? Defective pipes వేసిన ఆఫీసర్సు మీద ఏమిచర్య తీసుకున్నారు?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :— నీళ్ళు యిచ్చారు. కాని తరువాత లీకేజి వచ్చింది. ఎక్కువగా లీకేజి వచ్చింది. అందుచేత వాటిని రీప్లేసు చేసి వేరే వేయవలసిన అవసరం ఉంది.

Sri Y. Venkata Rao :— Has he taken any action against the officers responsible for this, Sir? దానికి కారణభూతులైనవారి మీద చర్య తీసుకున్నారా?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :— మునిసిపల్ యింజనీరింగ్ స్టాఫ్ చేశారు. ఇద్దరు రిటైరు అయినారు. సూపర్‌వైజరు ఉన్నారు. వారిమీద యాక్షను తీసుకుంటున్నారు.

240-B S. N. Q. N. 1668-A.

## CONSTITUTION OF TOBACCO BOARD

Sri G. Venkata Reddy :— Will the Hon'ble Minister for Commerce be pleased to state :

(a) Whether there is any proposal to constitute afresh the Tobacco Board; and

(b) if so, when it will come into effect and where it will be located ?

The minister for commerce (Sri P. Ankineedu Prasada Rao) :—

(a) The State Government have recommended to the Government of India to constitute a Tobacco Board on the lines of Tea Board and Coffee Board.

(b) It is too early to say anything in the matter.

శ్రీ జి. వెంకటరెడ్డి :— ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంటు సెంట్రలు గవర్నమెంటుకు రికమెండు చేసినదని చెబుతున్నారు. ఏ లైన్స్‌లో రికమెండు చేసినది, ఎంతవరకు వచ్చింది? పెట్టగలిగితే ఎప్పుడు ఎక్కడ పెడతారు ?

శ్రీ పి. అంకినీడు ప్రసాదరావు :— 1968 లో టుబాకో బోర్డును టీబోర్డు, కాఫీ బోర్డులాగ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని ఆంధ్ర ప్రదేశ్ కోరింది. వారు పరిశీలిస్తామని చెప్పినారు. తరువాత కనీసం మదరాసులోని టుబాకో ఎక్స్‌పోర్టు కౌన్సిలునైనా హైదరాబాదుకు తరలిస్తే ఎక్కువగా టుబాకో పండేప్రాంతం ఆంధ్రప్రదేశ్‌లో ఉందికాబట్టి ఉపయోగ పడుతుందని తిరిగి వ్రాయడం జరిగింది. అప్పుడువారు టుబాకో బోర్డును ఏర్పాటుచేసే విషయం పరిశీలిస్తున్నాం కాబట్టి ఫైనలైజ్ అయి టుబాకోబోర్డు ఎప్పుడు స్థాపించాలి, ఎలా స్థాపించాలి, టుబాకో ప్రొటక్షను కౌన్సిలును ఏమిచేయాలి అనేది అంతాకలిపి ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. తరువాత మళ్లా మనప్రభుత్వం టుబాకో బోర్డును హైదరాబాదు లోనే స్థాపించాలని జూటుబోర్డు టీబోర్డు కాఫీబోర్డు పంట ఎక్కువ పండేప్రాంతంలో ఎట్లా స్థాపిస్తున్నారో అదేవిధముగా హైదరాబాదులో హెడ్‌క్వార్టర్సు పెట్టాలని కోరాము. సెంట్రల్ గవర్నమెంటు సాధ్యమైనంత త్వరలో దానిని ఏర్పాటుచేస్తామనీ సాధ్యమైనంత వరకు హైదరాబాదులో పెడతామనీ చెప్పారు.

శ్రీ కె. బుచ్చిరాయుడు (కొవ్వూరు) :— టుబాకోబోర్డు కార్యక్రమం ఏమిటో పర్పస్ ఏమిటో చెబుతారా ?

On what basis the State Government requested the Central Government for the formation of the Board ?

Sri P. Ankineedu Prasada Rao :— It was therefore felt that the Centralised institutions such as Tobacco Board will be highly beneficial to the all-round development of the Tobacco industry by coordinating and integrating effectively the different activities relating to research, development, marketing and export promotion which are currently attended to by different organisations. It was also considered that such a Board can also take up schemes for maintenance of buffer - stocks and bring about stabilisation of prices expecially during the period of surplus production and also disseminate research findings and take it to the growers for improved methods of cultivation.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిశిల్ల) :— అధ్యక్షా. ఈ టుబాకో వ్యాపారం ఒక మోనాపలీ వ్యాపారం క్రింద ఐ. ఐల్. టి. డి. మోనాపలీ క్రింద ఉంది. దీనిని మోనాపలీ ఎంక్వయిరీ కమీషను క్రింద పరిశీలన చేయడానికి రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి వ్రాస్తారా ?

శ్రీ పి. అంకినీడు ప్రసాదరావు :— ప్రత్యేక ప్రశ్న వేయాలి.

శ్రీ ఆర్. మహానంద :— అధ్యక్షా, ఈ బోర్డు కావాలనే ప్రొపోజలు 68 నుంచి పెండింగ్‌లో వుందన్నారు. పొగాకువల్ల ఫారిన్ ఎక్స్చేంజి 30 కోట్ల వరకు మనకు వస్తున్నది. ఈ బోర్డు వచ్చేలోపల రిలీజుకాకుండా వుండే పొగాకు విషయములో రైతులకు యిబ్బంది లేకుండా వుండేదానికి ఏమి చర్యలు తీసుకొంటారు ?

శ్రీ పి. అంకినీడు ప్రసాద్ :— స్టేటు ట్రేడింగ్ కార్పొరేషన్ దీనికి సంబంధించిన వ్యాపారము చేస్తున్నది. స్టేటు ఎక్స్‌పోర్ట్ అండ్ ఇంపోర్టు కౌన్సిల్‌ద్వారా వ్యాపారము చేయాలని ఆలోచిస్తున్నాము.

శ్రీ పి. సుబ్బయ్య :— అధ్యక్షా, ఐ. యల్. టి. డి. కంపెనీ నిర్ణయించిన రేటుకే రైతులు అమ్మాలి. దానివల్ల రైతాంగము నష్టపడుతున్నారు. ఆకు గ్రేడింగ్‌కూడ వారు నిర్ణయించిన ప్రకారమే యివ్వవలసిన పరిస్థితి వచ్చినది. బోర్డు గురించి ఆలోచిస్తున్నాము అంటున్నారు. ఈ బోర్డు విషయం ఎప్పటికి తేలుతుంది ?

శ్రీ పి. అంకినీడు ప్రసాదు :— ఇది వరకు అడ్వైజరీ కమిటీ వుంటే వుండవచ్చును. ఇప్పుడు సమగ్రముగా ఆలోచించడానికి స్టాట్యుటరీ బోర్డు కావాలని రాష్ట్ర ప్రభుత్వము కోరుతున్నది. కేంద్ర ప్రభుత్వము సాధ్యమైనంత త్వరలో నిర్ణయము తీసుకొంటుందని అనుకొంటున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, బోర్డు పెడతామన్నారు. మంచిదే. కొంత టైము పడుతుంది అంటున్నారు. మన ఆంధ్రదేశములో వున్న పొగాకు వ్యాపారము అంతా ఐ. యల్. టి. డి. మోనాపలీ తీసుకొని చేయడము జరుగుతున్నది. నాటుపొగాకు అయినా, బారన్ పొగాకుఅయినా వారి మోనోపలీ క్రింద జరుగుతున్నది. ఈ వ్యాపారము అంతా స్టేటు ట్రేడింగ్ కార్పొరేషను తీసుకొంటే వారి మోనోపలీ తగ్గుతుంది. అటువంటి ప్రయత్నము చేస్తారా ?

శ్రీ పి. అంకినీడు ప్రసాదు :— ఒకరి మోనోపలీ అనేది లేదు. స్టేటు ట్రేడింగు కార్పొరేషను ద్వారా, స్టేటు ఎక్స్‌పోర్ట్ అండ్ ఇంపోర్ట్ కౌన్సిల్‌ద్వారా వ్యాపార రంగములో స్టేటు గవర్నమెంటు ప్రవేశిస్తున్నదని చెప్పాను.

శ్రీ బి. రత్నసభాపతి :— అధ్యక్షా, సిగరెట్ కంపెనీలు మనదేశములో వున్న వన్నీ ఫారినర్స్ చేతులలో వున్నవి. సప్లయి పొజిషన్‌లో గాని, ధరల విషయములోగాని గ్రోయర్స్‌కి వున్న సమస్యలు ఎక్కువ అవుతున్నవి. డెవలప్‌మెంటు కార్పొరేషను తరపున సిగరెట్ కంపెనీలను మన ప్రభుత్వము ఎస్టాబ్లిష్ చేస్తుందా ?

శ్రీ పి. అంకినీడు ప్రసాదు :— టీ బోర్డు, కాఫీ బోర్డు మాదిరి టుబాకో స్టాట్యుటరీ బోర్డుకూడవస్తే వారు ఆలోచించి ఆ సమస్యలన్నింటిని తీర్చడానికి వీలు కలుగుతుంది.

ఫైనాన్షియల్ అసిస్టెన్స్ వుండే బోర్డుకావాలని అన్నాము. దాని కొరకు ప్రయత్నము చేస్తున్నాము.

శ్రీ బి. రత్నసభాపతి :— మోనోపలీని ఫేస్ చేయడానికి ఇండోనిప్పన్ బాల్ బేరింగ్ వంటివి పోటీవున్నవి ప్రభుత్వము స్టార్ట్ చేస్తున్నారు. సిగరెట్ కంపెనీలు స్టార్ట్ చేస్తే ఈ సమస్యలు సాల్వ్ చేయగలరనే ఆశవుంది. అందువల్ల అటువంటిది స్టార్ట్ చేస్తారా ?

శ్రీ పి. అంకినీడు ప్రసాదు :— స్టాట్యుటరీ బోర్డు వస్తే టీ బోర్డు, కాఫీబోర్డు చేసినట్లు అన్ని సమస్యలను టాకిల్ చేయగలుగుతుంది. స్టాట్యుటరీ బోర్డు కావాలి. ఫైనాన్షియల్ అసిస్టెట్స్‌వున్న బోర్డుకావాలని అన్నాము.

శ్రీ జి. వెంకటరెడ్డి :— అధ్యక్షా, ఎక్స్‌పోర్ట్ లైసెన్సులన్నీకూడా ఎట్ ది విమ్స్ అండ్ ఫేన్సీస్ ఆఫ్ ది ఫారిన్ ఎంబసీస్, లోకల్ కండిషన్స్, మనుష్యులను ఆధారము చేసుకొని ఇవ్వడము జరుగుతున్నది. దీనిని రెగ్యులేట్‌చేసి గవర్నమెంట్ ఆ లాభమును సంపాదించేదానికి ఆలోచిస్తారా ? ఆ విధంగా సిఫార్సు చేస్తారా ?

శ్రీ పి. అంకినీడు ప్రసాదు :— గౌరవ సభ్యులు చేసిన సూచనను కేంద్ర ప్రభుత్వానికి పంపుతాము.

## MESSAGE FROM THE COUNCIL

re :—Andhra Pradesh Animals and Birds Sacrifices Prohibition (Amendment) Bill, 1970.

Mr. Speaker :— I have received the following message from the Chairman, Legislative Council.

'Sir, In accordance with the Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I transmit a copy of the Andhra Pradesh Animals and Birds Sacrifices Prohibition (Amendment) Bill, 1970 as passed and agreed to by the Legislative Council on 9th December, 1970 without any amendment and signed by me.'

## POINTS OF INPORMATION

re :— Price of Musoori Paddy.

శ్రీ వై. వెంకటరావు :— అధ్యక్షా, సివిల్ సప్లయిస్ మంత్రిగారు మొన్న చెబుతూ ముసోరీ వెరైటీ పాడీ క్లాసిఫికేషన్ గురించి ఢిల్లీకి వ్రాశాము. అది రాగానే దాని క్లాసిఫికేషన్ తెలియచేస్తాము అన్నారు. అది వచ్చినదో లేదో ఆ మంత్రిగారు వున్నారు చెప్పాలని కోరుచున్నాను.

శ్రీ ఎ. సంజీవరెడ్డి :— నిన్ననే అక్కడ నుంచి టెలెక్స్ వచ్చింది. ముసోరీ పాడీ ఫైన్ వెరైటీ క్రింద క్లాసిఫై చేశారు. దాని రేటు 60 రూపాయలు అవుతుంది.

re :— Medical Employees, Association.

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, ఒక ముఖ్యమైన విషయాన్ని తమ దృష్టికి తీసుకురాదలిచాను. ప్రశ్నోత్తరాల సమయములో అయితేనేమి, చర్చల సందర్భ

ములో అయితేనేమి మంత్రులు కొన్ని అస్యూరెన్సులు యివ్వడము జరుగుతూ వుంటుంది. వాటి ఇంప్లిమెంటేషను చూడవలసిన బాధ్యత కూడ వుంటుంది. ఇంప్లిమెంటేషన్ సక్రమముగా జరగడములేదు. అస్యూరెన్సెస్ కమిటీవారు తమరిపోర్టును నిన్ననే సమర్పించారు. ఆ రిపోర్టులో వారు సీరియస్ రిమార్క్స్ చేయడము జరిగింది. వాటిలోని 3, 4 వాక్యాలు చదువుతాను.

(1) "This clearly shows that the Departments are not at all evincing any interest in implementing the Assurannes made by the Ministers on the Floor of the House during 1962-67". (2) The Committee is sorry to observe that in spite of its repeated comments regarding the necessity of expediting the action taken on the assurances, the Departments of the Secretariat are still delaying to send replies; (3) The Committee regrets to note that the action taken by the Depts. in terms of the above said D. O, is not satistactory" థర్డ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ అస్యూరెన్సులు కూడ కొన్ని అమలు కాలేదు. ఇంప్లిమెంటేషను కాదు, దాని ఇంటెరిమ్ రిప్లయిస్ కూడ యివ్వడము లేదని వారు చెప్పారు. సంవత్సరముకంటె ఎక్కువ టైము తీసుకొన్న అస్యూరెన్సులు 225 వున్నవని అన్నారు. ఇది సభ హక్కులకు, సభ్యుల హక్కులకు భంగకరము అవుతున్నది. తమరు రక్షిస్తే సభ్యుల హక్కులు రక్షించబడుతాయి కనుక తమ దృష్టికి తీసుకువస్తున్నాను. దీనిని ఆలోచించి తగు చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— హైదరాబాదు, సికింద్రాబాదు హాస్పిటల్స్‌లోని హెల్తు అండ్ మెడికల్ ఎంప్లాయీస్ రేపటినుంచి సమ్మె చేయబోతున్నారు. వారితో నెగోషియేట్ చేసి వారి సమస్యలను పరిష్కరించి ఆ రిప్లయిని సభకు అందచేస్తామని మంత్రిగారు చెప్పారు. ఏమి సంభాషణలు జరిగినవి? రేపు 12 వ తేది వారు సమ్మె చేయబోతున్నట్లు తెలుస్తున్నది. ఆ సమ్మెను మాన్పించి పట్టణ ప్రజల ఆరోగ్య వసతికి తోడ్పడుతారని మనవి చేస్తున్నాను.

Sri Mohd. Ibrahim Ali Ansari :— Sir, the whole thing was examined by Law. As long as it does not come in the way of the Supreme Court Judgement.........

శ్రీ బి. రత్నసభాపతి :— అధ్యక్షా, 12 వ తేదీనుంచి వారు స్ట్రయిక్‌లో పోతున్నారు. సిటీ హాస్పిటల్స్‌లో ఈ సమ్మెవల్ల చాల యిబ్బంది పరిస్థితులు ఏర్పడుతాయి. కనుక వెంటనే మంత్రిగారు వారిని పిలిచి మాట్లాడాలని ఆ రోజున కోరినాము. దానికి మంత్రిగారు నేను ఎందుకు పిలిపించాలి, వారు వస్తే మాట్లాడుతాము అన్నారు. వారు డి. యమ్. యస్. ని మీట్ అయినారు. అసోసియేషన్ వుంటే మాట్లాడుతాము కాని ప్రత్యేకముగా మాట్లాడేది లేదని వారు అన్నారు. అసోసియేషన్ ఏర్పాటు చేసుకొనడానికి సుప్రీమ్‌కోర్టు వారు అబ్జెక్షన్ రెయిజ్‌చేశారు. అసోసియేషన్ వుంటడానికి వీలు లేదని అన్నారు. వ్యక్తిగతముగా పోతే మాట్లాడడానికి వీలులేదని డి. యమ్. యస్. గారు అన్నారు. అని అన్నారు, కాని Negotiations కు యింతవరకు అవకాశంలేకుండా పోయింది. మంత్రిగారు "He has been standing on certain notions of prestige, and that why should I notify them. If they give I don't have any objection. We are examining it from the point of view of

law". But according to their decision, they are going on strike. The whole city is going to be in an anomalous position as far as hospitals and patients are concerned." అన్నారు. యీ సమస్య ఎప్పుడు పరిష్కారం అవుతుంది. రేపు They are starting their strike according to their decision. కనుక Legal Examination అట్లా ఉంచండి.

You can get it better examined. We are not asking you not to get it examined by the legal department. The most urgent aspect that has to be taken is that why not the Minister invite those people, speak to them and try to solve their grievances?

Sri Mohd. Ibrahim Ali Ansari :—

The issue cannot be settled by negotiation because there are some legal aspects that are coming in the way. I am getting it examined. They want that the Union should be registered under Labour Act. If it does not come within the purview of the Supreme Court's Judgement, we are prepared to register it under the labour Act. As long as it is not there, there is no use. However, I am holding discussions. They are always open to hold discussion. I am trying to solve their problems and I am prepared to do. But still they are prepared to do it.

Dr. T. V. S. Chalapathi Rao :— Will the Hon. Minister be pleased to ask the Legal Department to expedite their opinion, so that, this House will be able to know something before they disperse

Sri Mohd. Ibrahim Ali Ansari :- I will ask them to examine it immediately.

Sri B. Ratna Sabhapathy :— To-morrow the strike is going to begin. If you start discussion with the Legal Department about the position when is it going to end Sir? All that we request the Government is to call them and settle it immediately.

Mr. Speaker :—The employees – the Minister says that he has asked the Legal Department to give their opinion as early as possible. It will be decided.

Sri B. Ratna Sabhapathy :— I don't think it will be decided.

Mr. Speaker :— He said that he is getting it examined by the Legal Department. When they are going on strike to-morrow, you cannot ask his opinion to-day itself.

శ్రీ బి. రత్నసభాపతి : Three days నుండి Raise చేశాముగదా!

Mr. Speaker :— He has moved in the matter. He said he has asked for the legal opinion and as soon as it is obtained, he will move. He also said that he had talks with them.

Sri B. Ratna Sabhapathy :— This cannot be settled by the Legal Department only. The whole issue is before the Joint Select Committee on Industrial Relations Commission Bill.

Mr. Speaker :—What do you want the House to do?

శ్రీ బి. రత్నసభాపతి :— అందుకని Representatives గా వచ్చిన వారిని కూర్చోబెట్టుకొనిచేస్తే Legal Department వారు తరువాత Settle చేసుకుంటారుగాని Immediately you kindly see that they come to you.

Mr. Speaker :— He says that talks are going on.

Sri B. Ratnasabhapathy :— They were not allowed to have discussions with them.

Mr. Speaker : —You don't want to believe the statement of the Minister. He says that he is carrying on talks with the concerned people. Is it not so?

Sri B. Ratnasabhapathy :—The Director has closed the Doors.

Mr. Speaker :— Please take initiative in the matter and see that the matter is settled.

శ్రీ బి. రత్నసభాపతి :— తమరు అట్లా అంటే నేను ఏమి చెప్పాలి?

Mr. Speaker :— You better take the initiative.

Sri Mohd. Ibrahim Ali Ansari :— They can as well come. I am certainly going to help. But the legal point is coming in the way.

Mr. Speaker :— Even that will be settled shortly.

Sri B. Ratnasabhapathy:— Yes Sir.

Dr. T.V.S. Chalapathi Rao :— With regard to the Entrance Examination to the 1st M.B.B.S. students into the Medical College, the other day the Chief Minister was pleased to say something. Have you received the copy of the judgment? Are you going to publish the lists ?

Sri Mohd. Ibrahim Ali Ansari :— We are expecting a copy of it. Yesterday, unfortunately the Air Service was cancelled. So our Deputy Director most probably will get it to-day.

Dr. T.V.S. Chalapathi Rao :— Why should they not publish the results ? They can publish the results.

Sri Mohd. Ibrahim Ali Ansari :— There is a Call Attention. I am making a statement.

## BUSINESS OF THE HOUSE

Sri G. Rajaram (Balkonda) :— I would like to draw your attention to the most discouraging and degrading caption in a weekly "Current Times". The caption is "Kick out these M. L. As."

Mr. Speaker :—You please send it to me. I may take some time to examine it. I will read and discuss with you and then you can raise it on the floor of the House.

Sri G. Rajaram :— I would like to explain the whole thing. This is in conection with the performance of the M. L. As.

Mr. Speaker :—I will go through it. Please send it.

( The Paper was passed on to Mr. Speaker.)

## POINT OF INFORMATION

### re : Eviction of Harijans from lands in Manukota.

బి.నరసింహారెడ్డి (తుంగతుర్తి):—అధ్యక్షా, నిన్న ఒక Adjournment Motion యిచ్చాను. 20 హరిజన కుటుంబాలకు 18 సంవత్సరాలక్రితం certificates issue చేసినప్పటికి, యిప్పటికికూడా వాళ్ళను భూములు దున్నుకోనివ్వడంలేదు. ఇది జన్నారెడ్డి దేశ్‌ముఖులు చేస్తున్నారు.వాళ్ళ పంటలను నాశనం చేస్తున్నారు. సర్టిఫికేట్స్ పేదల పేర్లమీద ఉన్నప్పటికి బలవంతంగా ఆక్రమించి దున్నుకోనివ్వడం లేదు. ముఖ్యమంత్రి గారు, క్రాష్-ప్రోగ్రామ్‌లో 20 లక్షల ఎకరాలభూమిని పంచమన్నారు.

మిస్టర్ స్పీకర్ :— ఎక్కడి విషయం చెబుతున్నారు.

శ్రీబి. నరసింహారెడ్డి:— ఇది మానుకోట శివారులోవుంది. ఇంతకుపూర్వము, రాచలూరు గ్రామం, ఇబ్రహీం పట్టణం తాలూకా గురించి చెప్పాను. సర్టిఫికేట్స్ పేదలచేతుల్లో ఉంటాయి - మీరు పంచుతున్నామన్న భూమి ఎక్కువభాగం భూస్వాముల చేతిలోవుంది. దానికి నిదర్శనం సర్టిఫికేట్స్ మా దగ్గర ఉన్నాయి, మీముందు పెడుతున్నాను - ఈ సంవత్సరం వేరుసెనగ పంటనుకూడా పాడుచేశారు - వారిని దున్నుకోనివ్వడం లేదు....

మిస్టరు స్పీకర్ :— మీరు 74 క్రింద నోటీస్ యిచ్చారు....

బి. నరసింహారెడ్డి :— అది వేరేగ్రామం - ఇది యింకొక గ్రామం.

మిస్టరు స్పీకర్ :— మీరు యిచ్చింది అడ్మిట్ చేశాము - దీనికి వేరే నోటీసు యివ్వండి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— సర్, అసెంబ్లీ ఫ్లోర్‌మీద చెప్పాలనే ఆదుర్దాతప్ప....

బి. నరసింహారెడ్డి :— వారు చెప్పిన భూములు పేదలచేతుల్లోలేవు అంటే వారు ఆమాట చెబుతున్నారు - ఇది....

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఈ ఉపన్యాసాలు చాలా విన్నాము - మీరు దయచేసి నాకు యివ్వండి వెంటనే నేను కనుక్కుంటాను - ప్రొద్దునలేచితే, ఊరికే అసెంబ్లీలో raise చేయాలనే ఆదుర్దానేగాని ఆ ప్రాబ్లమ్‌ను సాల్వ్ చేద్దాము, హెల్ప్ చేద్దాము అనే మాటే లేదు.

డాక్టరు టి. వి. యస్. చలపతిరావు :— ఇది ప్రజాప్రతినిధుల సభ - వారు అట్లా చెప్పడం ఏమి బాగుంది ?

Mr. Speaker :— Every member has got a right to raise any issue and focus the attention of the Government. You can certainly do it by giving a notice. You have already given notice with regard to some other village. I have admitted it under Rule 74. If there are any more things, you can give notice. I will then consider. Why do you raise all these things. I am getting nearly 20 or 25 notices under 74 every day. To-day 13 Call attention notices are posted in the Agenda. I am trying to be as liberal as possible to give opportunity to the members to raise on important issues.

Sri C. V. K. Rao :— Let the Chief Minister withdraw his observation in view of the observation of the Chair.

Mr. Speaker :— Further, you must also consider what are important and what are not important. Please bring them to the notice of the Chief Minister or any other minister concerned, so that they may take necessary action.

Dr. T. V. S. Chalapathi Rao :— We thank you for your liberal gesture.

Mr. Speaker :— Still I have got 60 or 70 Call Attention Notices, and we are sitting for another 7 days or so.

Dr. T. V. S. Chalapathi Rao:—We have no complaint against the Hon. Speaker. But the Ministers are not doing their duty. You have admitted a short notice question on a very important matter and it is not at all coming forward.

Mr. Speaker:— The Chief Minister is giving an assurance (in regard to pattas to landless people) that if it is brought to his notice he will take immediate action. If he does not take any action, you can raise it again.

## BUSINESS OF THE HOUSE

Dr. T. V. S. Chalapathi Rao :—Four days back a short notice question was admitted on a matter pertaining to the department under the charge of the Chief Minister and nothing is forthcoming. They are deliberately delaying it so that chance of time will fast run away and they can postpone it to the next session. They are not realising the importance or the urgency of the matter, which the Speaker is pleased to admit.

Mr. Speaker :— If it has been admitted, I will see that it is answered before the session closes.

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల) :— అధ్యక్షా తమకు దాదాపు వారము రోజుల క్రితము Engineer "రిట్ పిటీషన్" High Court లో పోవడము దానిని సుప్రీమ్ కోర్టుకు "అప్పీలు చేసుకొనే విషయముపై దాదాపు అన్ని Sections of the House నుండి Call Attention Motion యిచ్చాము. దానిని వారు accept చేసి admit చెయ్యాలన్నా time తక్కువగా వున్నది.

Mr. Speaker :— It has been admitted and it will be called on **the 15th.**

శ్రీ బి. నిరంజనరావు :— అధ్యక్షా, పంటలను జప్తుచేస్తున్న విషయములు ఈ శాసనసభ మొదలుపెట్టిన దగ్గరనుంచి వస్తున్నది. మంత్రిగారు చెప్పారు, "మేము ఆర్డర్స్ పంపిస్తున్నాము, స్టాన్‌డింగ్ క్రాప్సునుగాని కుప్పలనుగాని జప్తుచేయకుండా చెయ్యమని" కానీ నేను రాత్రి టెలిఫోన్‌లో మాట్లాడాను. ఇంకా ఆర్డర్స్ రాలేదన్నారు. అక్కడ వారికి ఇష్టమువచ్చినట్లుగా వారుచేస్తున్నారు. వారు మంత్రులుఅన్నా, శాసనసభఅన్నా లెక్కచేయడములేదు, అసలు గౌరవములేకుండా పోతున్నది.

Mr. Speaker :— I only ask you one thing. I do not know whether the Minister for Revenue has given any assurance on the

floor of the House. Let us see if the Minister has given such assurance and if that assurance is not implemented, we shall ask the Minister for his explanation. That is one thing. Now, if officers who are responsible do not implement the decision, are they are not responsible?

శ్రీ బి. నిరంజనరావు :— దానిని గురించి మొన్న అడిగామండి. మంత్రిగారు కూడా ఇక్కడనే ఉన్నారు.

Mr. Speaker :— I was not present in the House day before yesterday when Mr. P. Thimma Reddy, Minister for Revenue seems to have given some kind of assurance that the land revenue collectons shall be postponed, etc.

Sri B. Niranjana Rao :— We are not asking for postponement. We are asking the Government only not to attach the standing crops.

Mr. Speaker :— Perhaps postponement of arrears of revenne, etc.

Sri K. Brahmananda Reddy :— Attachment does not mean much excepting securing the property.

శ్రీ బి. నిరంజనరావు :— అటాచ్‌మెంట్ అంటే అర్థముచేసుకొన్నాను. 'క్రాప్' కట్ చెయ్యనివ్వడములేదు. మీరు ఇతర భాష్యాలు చెబితే ఎట్లా? అసలు క్రాప్ కట్ చెయ్యనివ్వకుండా అరస్టుచేస్తుంటే? అక్కడ ఏమంటే, ముఖ్యమంత్రిగారన్నా, తిమ్మారెడ్డిగారన్నా, శాసనసభఅన్నా, గౌరవములేకుండా పోతున్నది. మంత్రులంటే గౌరవము లేదు కలక్టర్లకు. కృష్ణా కలక్టర్, false report పంపించాడు; "అసలు ఎవరిదో అటాచ్‌మెంట్‌చేసి వుండవచ్చునని". అంత "రెకలెస్‌నెస్సా?" ముఖ్యమంత్రి ఒకటి చెవుతున్నారని, రివెన్యూ మంత్రి ఒకటి చెవుతున్నారని బాహాటముగా చెవుతున్నాను ఒకటి విజ్ఞప్తి చేస్తున్నాను. మన్‌డే నాటికి ఇక్కడనుండి ఆర్డర్స్ పంపకపోతే "గవర్నమెంటు ఇచ్చిన, రివెన్యూ ఆఫీసరుచేసిన అటాచ్‌మెన్ట్స్ అన్నీకూడా "డిఫై" చేయమని మేము స్వయముగాపోయి "డిఫై" చేసి అరస్టుఅగుటకుకూడా సిద్ధముగా ఉన్నాము.

Mr. Speaker :— I am glad you have made a very vehement statement. At the same time, I want you to follow it up by action. Give notice and we will take action.

శ్రీ జి. వెంకటరెడ్డి:— మినిష్టర్స్ హౌస్‌లో ఎస్యూరెన్‌సెస్ ఇస్తున్నారు - సంతోషము - బాగానే ఉన్నది. ఆ asaurance కి decision తీసుకొని దానిని ఇమిడియేట్‌గా కమ్యూనికేట్ చేయడములేదు. అస్యూరెన్స్‌ను ఇచ్చినప్పుడు, కన్‌సర్‌న్‌డ్ డిపార్టుమెంట్ ఆఫీసర్‌ను పిలిచి ఇమిడియేట్‌గా ఆర్డర్స్ పంపించకపోతే ఎస్యూరెన్‌సెస్, ఎస్యూరెన్‌సెస్ లాగానే వుంటాయి, అక్కడ implement కావు. ఆటోమ్యాటిక్‌గా conflict అవుతాయి.

Then it will come as a privilege when it is not implemented. Let the Minister for Revenue immediately communicate the matter of assurance to the concerned officers and they will implement it. That is the difficulty,

శ్రీ జి. తిమ్మారెడ్డి (ఆర్లగడ్డ) :— అధ్యక్షా, కె. పి. కెనాల్‌క్రింద "పినాలిటీలు" రద్దుచేసామని అక్కడ మీటింగ్‌లో మంత్రిగారు చెప్పడము, - తమరుకూడ ఉన్నారు ఆ మీటింగులో - రివిన్యూ సెక్రటరీగారుకూడా ఉన్నారు - అప్పుడే పత్రికలవాళ్ళను పిలచి

స్టేట్‌మెంట్ ఇవ్వడము జరిగింది. కానీ గవర్నమెంట్ నుంచి స్టే చేసినట్లు ఉత్తర్వులు ఇవ్వలేదని చెప్పి, పైర్లు జప్తుచేయడము, కార్యక్రమము అంతా జరుగుతూనే ఉన్నదని నాకు నిన్ననే టెలిగ్రాం వచ్చినది - దానిపైన నేను మినిస్టర్‌గార్ని ఎందుకు అడగాలని సెక్రటేరియట్‌కు వెళ్ళివచ్చాను. ఇంతవరకు, దానిపైన ఏక్షన్ తీసుకొనమని, మంత్రిగారి మంచిwriting రాలేదని, దానిపైన మేము ఏమిచేస్తామని అన్నారు.

రెండవది ల్యాండ్ రెవెన్యూ పోస్ట్‌పోన్‌మెంట్ ఒకనెలరోజులు చేయమనికోరాము. మిగతా పెనాల్టీస్ గురించి ఏమిచేస్తున్నారని అంటే, ఛీఫ్ మినిస్టర్‌గార్కి పైలు పంపిస్తున్నామని, ఛీఫ్ మినిస్టర్‌గా దానిపైన ఏమి ఆర్డర్ వేస్తారో అంతవరకూ వేచిచూడమన్నారు. అక్కడ జరుగవలసిన కార్యక్రమములు అన్నీ జరుగుతూనే ఉన్నాయి. దీనిమీద మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను నమ్మాలా? లేకపోతే దీనికి ప్రభుత్వోద్యోగులే బాధ్యులా? మేము వాళ్ళదగ్గరకేపోయి రిప్రజెంట్ చేసికొంటాము. దీనిని తేల్చిచెప్పమని కోరుతున్నాను.

శ్రీ రజాబ్ అలి (ఖమ్మం) :— అధ్యక్షా, ఇప్పుడు బంజరు భూములకు పట్టాలు ఇవ్వాలని, మా 'లీడర్' - నరసింహారెడ్డిగారు చెప్పగా, దీనిపైన, ఇవి అన్నీ ఉపన్యాస ములు, పత్రికలకోసము చేస్తున్న ప్రచారము, అన్న విషయము చాలా తీవ్రమైనదిగా ఉన్నది. ఇది అభ్యంతరకరమైన విషయము. Crash Programme విషయములో అనేక మంది Call attention motions ద్వారా వారి దృష్టికి తీసుకొనివచ్చుటకు ప్రయత్నము చేసాము. నేను యిప్పుడు 7 Call attention motions ఇచ్చాను. 7 సమస్యలు Genuine అయినవే. వాటిని నిరాకరించడము జరిగింది.

నిన్న తిమ్మారెడ్డిగారి దగ్గరకు ఒక సమస్యపై ఖమ్మంనుంచివచ్చిన హరిజనులు పల్లెపాడుగ్రామములో, 156 ఎకరములలో 89 మంది హరిజనులు తలా ఎకరము అర ఎకరము సాగుచేసుకొంటున్నారు. రాజకీయ దురుద్దేశ్యములతో, ఇళ్ళ స్థలముల కోసమని చెప్పి, ఆశకొల్పి జనాన్ని పురికొల్పి, కొంతమందికి దీనిని కట్టబెట్టడానికి ప్రయత్నము చేస్తున్నారు.

మన Crash Programme బలపడుతున్నదనేది genuine కాదు. దీనికి పరిష్కార మార్గములను ఏమన్నా ఉంటే ముఖ్యమంత్రిగారు చెప్పవచ్చు. ఇది ఉపన్యాసముల కోసము చెప్పేదికాదు. ఇక్కడ ప్రతిపక్షములకు చాలా అభ్యంతరకరమైన విషయము.

శ్రీ బి. నరసింహారెడ్డి :— ఇది అదుర్దాకోసమా అని ముఖ్యమంత్రిగారు అన్నారంటే, ప్రభుత్వముచేసిన నిర్ణయాలు, అక్కడ అమలు జరుగుతున్నటువంటి ఘోరములు, వేదికమీదకు వస్తూవుంటే, గుర్తించవలసిన ముఖ్యమంత్రి, సహకరించవలసిన ముఖ్య మంత్రి, తమ కార్యక్రమాలలో భేషజములు బైట పడుతున్నవి. ఇది శాసనసభా వేదిక యొక్క గౌరవాన్ని భంగపరచడముకాదా అధ్యక్ష మహాశయా? ఇది చాలా తీవ్రమైన అభ్యంతరము.

Mr. Speaker :— I have already cleared the position. I told you that the Members have got a right to raise these matters in the House in the form of Call Attention Notice or Short Notice Question; I have already admitted one or two such notices. You can raise other matters also in the same way. Let there be no discussion bout it.

శ్రీ బి. నరసింహారెడ్డి :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారే ఈ వేదికమీద వారి యొక్క ఆదుర్దా ఏమి అని అంటే—ఎందుకోసము ఈమాట అనవలసి వచ్చింది.

శ్రీ ఎన్. రాములు (టెక్కలి) :— అధ్యక్షా, శాసనసభ్యుడు శ్రీ లింబారెడ్డిగారు demand notice లు ఇవ్వకుండా Standing attachment చేసి, auction కూడా చేస్తున్నట్లు, వారు టెలిగ్రామ్ ఇచ్చారు. దీనిని ఇక్కడ మంత్రిగారిదృష్టికి తీసుకొని వస్తున్నాను.

శ్రీ ఎస్. జగన్నాధము (నరసన్నపేట) :— అధ్యక్షా, Food Corporation of India వారు ప్రతి జిల్లాలోను Purchasing Centres పెడుతున్నారని ప్రభుత్వము వారు చెపుతున్నారు. కానీ ఇంతవరకూ శ్రీకాకుళము జిల్లాలో అటువంటి సెంటర్స్ పెట్ట లేదని చెప్పి రైతులు చాలా ఆందోళన పడుతున్నారు. మరి కలెక్టర్‌గారి దగ్గరకు deputation వెడితే agents దొరకలేదనే సాకుతో వారు Centres open చేయలేదని చెపుతున్నారు. మరి ఇటువంటి పరిస్థితులలో రైతులకు ఏదైనా ఇచ్చేవిషయమై గమనిస్తారా?

శ్రీ మదన్‌మోహన్ (హైద్రాబాద్) :— భారతీ హెవీ ఎలక్ట్రికల్ కార్మికులు కొంతమంది—వాళ్ళది రికగ్నైజ్డు యూనియన్ కాదు. నోటీసు యివ్వలేదు. కాని వారు డిశంబరునుండి స్ట్రయికులో ఉన్నారు. వారు స్ట్రయికులో ఉండడంవల్ల రోజుకు 4, 5 లక్షల రూపాయలు నష్టం అవుతున్నది. అంతేకాకుండా అక్కడ కొంత వాల్యుబుల్ మెషినరీ ఉంది. ఆ మెషినరీ చాలా ప్రమాద పరిస్థితిలో ఉంది. రోజుకు 4, 5 లక్షలు రూపాయలు నష్టం అవుతూఉంటే మేనేజిమెంటువారు కాని, ప్రభుత్వంవారు కాని ఎటువంటి చర్యతీసుకొన్నది తెలియదు. ఎందుచేతనంటే వాళ్ళు నోటీసులేకుండా ఇల్లీగల్ స్ట్రయిక్ చేస్తున్నారు. అది చాలా ముఖ్యమైనది.

Mr. Speaker :— Please put a short notice question. I will ask the Chief Minister to get the necessary information.

శ్రీ కె. సి. శ్రీరంగయ్యశెట్టి (సిందనపురం) :— అధ్యక్షా, నిన్నటిదినం అనంత పురం జిల్లాలో స్టూడెంట్సు స్ట్రయిక్ చేస్తున్నారు ఎందుకంటే సంవత్సరానికి 228 పిరియడ్స్ ఉంటే..................

Mr. Speaker :— You raise it tomorrow, The Minister for Education is not here.

## POINT OF INFORMATION

re: Forcible collection of land revenue, and levying penalties

ఒక గౌరవ సభ్యుడు :— 1964 నుండి 68 వరకు ప్రభుత్వం ఏ కిస్తులైతే ఆపిందో తిరిగి యీ సంవత్సరం అవన్నీ వసూలు చేయాలని రైతులను యిబ్బంది పెడు తున్నారు. ప్రభుత్వం అప్పుడు వర్షాలులేవని కలక్టరుగారి దగ్గరనుంచి రిపోర్టు తెప్పించు కొని వసూలుచేయడం మానివేసి, తిరిగి బకాయిలు వసూలు చేయమనడం న్యాయంకాదు. దానినిగురించి పరిశీలన చేయాలని కోరుతున్నాను.

**Mr. Speaker :— What has the Minister for Revenue to say about all the points raised by several members?**

శ్రీ పి. తిమ్మారెడ్డి :— అధ్యక్షా, నేను మనవిచేసే దేమిటంటే, యిది మామూలుగా రొటీన్‌లో ఎడ్మినిస్ట్రేటివ్ విషయం. క్రాప్ ఎటాచ్‌మెంట్ చేయడం బాగాలేదని చెప్పడం జరిగింది. నెససరీ ఇనస్ట్రక్షన్స్‌కూడా యిచ్చినారు. కాని నిన్ననో, మొన్ననో కలెక్టర్స్ దగ్గరనుంచి వచ్చిన కొన్ని రిపోర్ట్సుగురించి నేను మనవి చేసినాను. ఫరదర్ రిపోర్ట్సు తీసుకొని ఎక్కడైనా అవసరం ఉంటే బాగా దానినిగురించి చర్య తీసుకుంటామని చెబుతున్నాను. పెనాల్టీస్ గురించి తమరుకూడా చెప్పినారు అధ్యక్షా. కె. సి. కెనాల్‌గురించి ఆలోచిస్తాం అని చెప్పినాను. I would like to know if penalties are being collected. Penalties are not being collected as such. The Government is considering about it.

శ్రీమతి సుమిత్రాదేవి (మేడిచర్ల) :— రైతులు వరికోస్తూ ఉండగా పంటలు జప్తుచేయడానికి నోటీసులుకూడా వచ్చినవి. వారు బీద రైతులు. అధ్యక్షా........

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఇప్పుడు జరుగుతున్నది పెనాల్టీస్‌గురించి, సుమిత్రాదేవి గారు పన్నులుగురించి చెపుతున్నట్లు కనపడుతోంది. కొన్ని పెనాల్టీస్ త్రోసివేయవలసినవి ఉన్నాయి, కొన్ని వసూలుచేయవలసినవి ఉన్నాయి.

Sri K. Brahmananda Reddy :— So far as penalties are concerned, it is a matter covering many Districts. These penalties also are levied because of unauthorised cultivation which is going on and it is becoming increasingly difficult every year to control them where tail-end people are suffering. There are so many issues involved, Sir. Therefore, I have convened a meeting on 13th afternoon along with the concerned Ministers and the concerned officers to look into the matter.

Sri Butchirayudu :— Unitil the meeting is over, please see that nothing is done.

శ్రీ పి. సుబ్బయ్య :— అధ్యక్షా, కె. సి. కెనాల్ క్రింద జూటూరులో పెనాల్టీలు శిస్తుక్రింద స్టేండింగ్ క్రాప్‌ను ఎటాచ్ చేశారు. మంత్రిగారు స్టే యిచ్చారు. కాని అక్కడ అధికారులు దానిని ఖాతరుచేయడము లేదో యిక్కడ నుంచి పోలేదో మాకు తెలియడం లేదు. ముఖ్యమంత్రిగారు 13 వ తారీఖున కన్‌విన్స్ చేస్తాము అంటున్నారు.

Mr. Speaker :— Please give it in writing so that the Minister may take action.

re :—Shortage of tyres.

Dr. T.V.S. Chalapathi Rao :—Sir, I have received a telegram from the Secretary of the Motor Union Congress. It says there is an acute shortage of tyres of all varieties and the Government is being requested persistently to enforce what is called the Essential Commodities Order and they are not at all doing it. Will the hon. Chief Minister be pleased to say something on this? He too might have received it. I have only received a copy of the telegram.

Mr. Speaker :— Are you in a position to make a statement?

Sri K. Brahmananda Reddy :— No.

BUSINESS OF THE HOUSE

Sri C.V.K. Rao (Kakinada) :— Sir, I have to bring to your notice what the Government is doing without any respect to

the House. The circumstances under which you resigned are being repeated.

Mr. Speaker :—Why repeat all those things? What is the point you want to raise?

Sri C. V. K. Rao :— The issue is still very much alive and I want you to take drastic action on the matter I am raising. You know, Sir 4 or 5 days ago you have assured the House that in respect of all the questions which have been admitted the Government should send their replies. They have not. This is an issue which I have been bringing to the notice of this House since the last session. I have given 38 questions out of which only 11 questions are admitted and out of this 11 only3 or 4 questions answered. Under these circumstances, how are we to function? This is a point which I have been driving at. Now the Government that has failed to answer all questions which have been admitted by you is not only commiting a grave contempt of the House but also of the Speaker.

Mr. Speaker :— I will get the position examined.

Sri C. V. K. Rao :— But already 5 days have passed. We have got only another 5 days. I am prepared to concede. By this kind of conceding, I would be only violating my responsibility. I can't fail in the discharge of my duties.

Mr. Speaker :— According to you 30 questions have been admited...

Sri C. V. K. Rao :— 38 questions I have given notice. 11 admitted.

Mr. Speaker :— I do not know for how many questions answers have been received. Questions for which answers have been received will certainly be answerd during the session and if answers have not been received for the other questions I will see that answers are received as early as possible.

Sri C. V. K. Rao :— Within the next 5 days supposing they don't answer will you be prepared to allow a privilege motion from me?

Mr. Speaker :—That is why, I said, I would get the position examined and try to see that as many questions as possible which are admitted are answered before the end of the session.

Sri C. V. K. Rao :— Kindly follow the rules, Sir. Let the rules be followed.

Mr. Speaker :— I will see that the rules are followed. That is the end of the matter. Please sit down. I will see that all those questions which are admitted, if possible, are answered—

Sri C. V. K. Rao :— By that kind of 'if possible', we can as well take it for granted that the Government is not going to oblige. If you tell us "as many as possible" "if possible" and so on, we cannot get justice from this type of Government. Thev have got a collous attitude towards this House. Unless and until I make it very clear, there can be no meaning in myself functioning as a

Legislator. This applies to everyone of us. Is it not the responsibility of the men on the Treasury Benches that they should take immediate steps to answer the questions which have been admitted? You can't defend them. Excuse me, Sir. You can't defend them.

Mr. Speaker :— Mr. Rao, I am not defending anybody. You are simply wasting your energy. (Laughter)

Sri C. V. K. Rao :— I have wasted 4 years' energy. Let me tell you very clearly that for 4 years I have wasted and I am not going to waste any single minute. That is the very reason why I am going to find out the persons responsible who have not sent the answers. The question is a very important thing.

Mr. Speaker :—I am taking a very serious notice of what you have said. I shall see what I can do in the matter.

Sri C. V. K. Rao ;— We have got 5 days more and let me not be given an opportunity—

Mr. Speaker :—Kindly resume your seat.

Sri K. Brahmananda Reddy :— In his emotion which is conjured up for the purpose, to say that the Government is callous... (Interruption by Sri C. V. K. Rao) we have got the greatest respect to this House.

Sri C. V. K. Rao :— The Chief Minister takes matters so light. After all, we are not at the mercy of anybody. We are at the mercy of the people who have returned us here. Therefore, should the Chief Minister make so light of this whole affair- where you are here to guide the destinies of the House?

Mr. Speaker :— That is enough.

Sri C. V. K. Rao :— What is the opinion I get ?

Mr. Speaker :— Mr Rao, kindly sit down. I request you to kindly resume your seat. I have already told you I have taken a very servious notice of what you have said. I am going to take action. I will take action. Kindly sit down.

(Continued interruptions from Sri C. V. K. Rao)

Mr. Speaker :— No please. Now, Smt. Eswari Bai.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (యల్లారెడ్డి) :— అధ్యక్షా, రూలు 74 క్రింద నేను డిసెంబరు 3 వ తేదీన జూనియర్ కాలేజెస్ గురించి కాలెటన్షన్ నోటీసు యిచ్చాను, that is lack of laboratary equipment and lack of teachers also It is to general. అధ్యక్షా, మా తెలంగాణా జిల్లాలో మొత్తం చదువులేకుండా బాలా వెనక బడ్డారు.

Mr. Speaker :—This is a subject which concerns the Minister for Education. He is not here. Kindly raise it tomorrow. I will ask him to answer.

Smt. J. Eswari Bai :— I have given 3 notices under Rule 74. One is regarding family planning centres.

Mr. Speaker :— That is why, I apepal to the members. The number of call attention motions I am receiving every day is about 20 to 30. At that rate, it will be impossible to get all these call attention notices answered on the floor of the House. What I consider very important I am admitting.

Smt. J. Eswari Bai :— But this is important.

Mr. Speaker :—It is impossible to admit all the notices which members sent. If any member feels that it is a very urgent matter or a matter of very great importance, still he can come and discuss with me. You can come and discuss with me because you can't raise again on the floor of the House every notice which is disallowed.

श्री बबरा विशाल पित्ता :— यह लेजिसलेचर घर ता बहुत अच्छा काम कर रहा है। मैं मुबारकबाद देता हूँ। पहले यह सवाल आया था कि सवालों के उत्तर मंत्री पहले भेज दें तो सहूलत होगी जसा कि अब हो रहा है, उसी तरह जैसा कि मंसूर में और दूसरी जगह होता है। काल अटेन्शन मोशन जो दिये जाते हैं उन में भी यह हिदायत दी जानी चाहिए कि उन के उत्तर ७ दिन के अंदर आजायें तो उसका उद्देश्य पूरा हो सकता है और बडी सहूलत भी होगी।

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re: Need for rehabilitation of villages of Sriharikota.

శ్రీ కె. మునుస్వామి :— అధ్యక్షా, శ్రీహరికోట ప్రజల రిహెబిలిటేషన్ గురించి రెండు సంవత్సరాలనుండి జరుగుతున్నది. అక్కడ రిహాబిలిటేషన్ స్టాఫ్‌ను వేశారు. ఆ ఎవిక్ట్ అయిన విలేజెస్ అన్నింటికి - సమానంగా లాండ్‌ను వారికి ఇవ్వటానికి సర్వేచేసి రిహాబిలిటేషన్ స్టాఫ్ సక్రమంగా వర్క్‌చేస్తూ తొండూరు అనేచోట ఏకొల్లు, దొరవారి సత్రం, మల్లాం, అనే ఫిర్కాలో లాండ్ ఎక్వయిర్‌చేసి ఇస్తున్నారు. కాని చిక్కులు ఏమి వస్తున్నాయంటే - ఆ గ్రామాల ప్రజలు లోకల్ పీపుల్ అబ్జక్షన్ చేస్తున్నారు. కాబట్టి అది పరిశీలించి ఆ ప్రాంతంలో కాకుండా ఫారెస్టులాండ్, సాగుకు లాయక్కైన లాండ్ నివాసానికి యోగ్యమైన భూమి ఉన్నప్పుడు - అక్కడ వారికి పునరావాస సౌకర్యం కలిగించాలి. అయితే అక్కడ లోకల్ పీపుల్ ఇంటర్‌ఫియర్ అయిన ప్రాంతాలలో - వారికి నష్టపరిహారం ఇచ్చే విషయంలో చాలా తక్కువగా ఇస్తున్నట్లు గుర్తించబడింది. వారు అక్కడ స్టాంపేజ్‌కుభయపడిమంచిఫర్టయిల్‌లాండ్‌కూడ రు.200 రు.300లకుఇచ్చి, 2వేలు, 3 వేల రు. లు నష్టపడిన పరిస్థితులు ఉన్నవి. వారికి తగు న్యాయం చేకూర్చకపోతే వారు చాలా ఆందోళన చెందుతారు. లాండ్‌మాత్రం ఐడెంటిఫై చేసి దానికి కొండయిన్ వేయటంగాని వారికి నివాసయోగ్యంగా వేసిఇవ్వలేదు. మొట్టమొదట గవర్నమెంట్ ఇచ్చిన ఆదేశానుసారం ట్రాక్టర్స్‌తో పదునుచేసి ఆ హవుసెస్ కన్‌స్ట్రక్షన్‌కు ప్లాట్సుగాచేసి ఇస్తామన్నారు. దానిని అనుసరించి ఇంతవరకు ఒకచోటకూడ జరగలేదు. దీనివిషయంలో వారు ఆందోళన

పడుతున్నారు. వారిని తొందరగా వెళ్లిపొమ్మని వారు అంటున్నారు. వారు ఎక్కడకు వెళ్ళాలి ? వారు రెబల్ అయి, అందరూ ఏకమై మేము ఖాళీచేయటానికి వీలులేదుఅని గవర్నమెంట్‌కు నోటీసుఇచ్చే పరిస్థితి వచ్చింది. వీరు ఇలా ఉన్నట్లయితే - మంచి కార్యంకోసం ఏర్పడినది - ఆలస్యం అయిపోయి మళ్ళీ అది అక్కడనుండి తప్పిపోయే ప్రమాదంఉంది. దీని విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి. సెంట్రల్ గవర్నమెంట్ ఫండ్ ఇస్తున్నది. మన ప్రభుత్వం సక్రమమైన పరిస్థితులలో యీ రిహాబిలిటేషన్ వర్కు జరిగే విధానం సూచించినట్లయితే యీ బాధరాదుకదా. కాబట్టి స్పెషల్ ఆఫీసర్‌నువేసి యీపని చేయించాలి. రిహాబిలిటేషన్ స్టాఫ్ రోజూ పనిచేస్తున్నారు. కాని లోకల్‌గా తహశీల్‌దార్ జోక్యం చేసుకొని అక్కడివారిని వెళ్ళగొట్టి వేరేవిధంగా డబ్బు గడించటానికి ప్రయత్నం చేస్తున్నట్లు రిపోర్ట్సు వచ్చాయి. వీటిని చెక్‌చేసి, రిహాబిలిటేషన్ స్టాఫ్‌వారికే ఇది వదలిపెట్టి-కలెక్టర్ పర్సనల్‌గావెళ్ళి అక్కడ జరుగుతున్న అన్యాయం పరిశీలించి వారు వెంటనే ఎక్కడచేరాలి అన్నది చూడకపోతే, చాలా విపరీతమైన పరిస్థితి తయారయ్యే పరిస్థితిఉంది. దానిని గుర్తించాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :— శ్రీహరికోట ఐలెండ్‌గా ఉన్నటువంటి ప్రదేశం. అక్కడ ఏనాదులు ఎక్కువగా ఉన్నారు. ఆ ఏరియాలో రాడారు పెట్టటానికి ప్రయత్నం చేస్తున్నారు. చాలా సంతోషము. కాని అక్కడివారికి పునరావాస సౌకర్యం కలిగించకుండా వెళ్ళగొట్టడం న్యాయంకాదు. ప్రభుత్వం - మీకు పునరావాసానికి కావలసిన ఏర్పాట్లు చేస్తాము; మీకు ఇండ్లు కట్టిస్తాము; ఇండ్ల స్థలాలకోసం ఫారెస్ట్ ఏదన్నా ఉంటే - బుల్‌డోజర్స్‌చేత చదునుచేయించి మీకు ఇస్తాము" అని చెప్పారు. ఫారెస్ట్ ఏరియాస్ లిస్టు అంతా వారు వ్రాసుకొన్నారు. వీరు పదివేలమంది ఉన్నారు. బీదవారికి 5 సెంట్ల భూమి, 5 ఎకరాలు పొలం ఇస్తామని మొట్టమొదట చెప్పారు. పెద్దరైతులు ఉంటే - అంతే పొలం - ఐదు ఎకరాలపైన వేరేపొలం కొనుక్కొనే పద్ధతిలో ఇస్తాము, ఆ ఏరియాకు వెళ్ళండి అని చెప్పారు. అంతవరకు బాగానేఉంది. అందరు ఒప్పుకొన్నారు. కాని చివరకు జరిగింది ఏమిటి ? బుల్‌డోజర్స్‌పెట్టి అడవులు బాగుచేసేబదులు వారు ఖాళీ చేయలేదనిచెప్పి - వారి ఇళ్ళు చదునుచేసి వెళ్ళగొడుతున్నారు. పునరావాస సౌకర్యం కలిగించేవరకు అక్కడఉన్న వారికి కూలిపనులు చూపిస్తారా అంటే లేదు. ఇతర ప్రాంతాల నుండి ఆఫీసర్స్‌కు కావలసిన మనుషులను తీసుకువచ్చి కూలికి పెడుతున్నారు, వారికి పునరావాసం లేకపోగా వారు అక్కడనుండి కదలటానికి వీల్లేకుండాఉంది. వారు అక్కడ బ్రతుకుదామంటే పనిలేకుండా ఉంది. వారు ఇస్తామన్న 5 సెంట్లు ఇపుడు ఇవ్వటంలేదు. పాలసీ మార్పుచెందింది అంటున్నారు. రెవిన్యూ మంత్రిగారు నెల్లూరుజిల్లాకు వెళ్ళినపుడు యీ విషయాలన్నీ చెప్పారు. పత్రికలలో వచ్చింది. ఇపుడు - పొలం లేనివారికి పొలము ఇవ్వము; అక్కడ పొలం ఎవరికైతే ఉన్నదో వారికిమాత్రం 5 ఎకరాలు మాత్రం ఇస్తాము; ఇండ్ల స్థలాలకు - మాకు బాధ్యతలేదు - అంటున్నారు. వారు ఏమవుతారు ? అది ట్రైబల్ ఏరియా. ఒకవేళ విడిగా డబ్బులేకపోతే ఆ ట్రయిబల్ ఏరియాకు సంబంధించిన డబ్బు అయినా ఇచ్చి వేస్తారా ? వారికి కావలసిన సౌకర్యాలు వెంటనే కలుగజేసి యీ ప్రాజెక్టు త్వరగా వచ్చేటట్లు చూడాలని కోరుతున్నాను. అక్కడ ఎట్టి అభ్యంతరాలు లేకుండా చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. సి. రాజన్ :— అధ్యక్షా, ఆ ప్రాంతం దేశానికి అవసరం అనిచెప్పి, వారిని మనం అక్కడనుండి తొలగిస్తున్నాము. ఆ తొలగించబడినవారు ఇంకోచోటకుపోయి స్థిరపడేంతవరకు వారు అక్కడ ఇబ్బంది పడకుండా చూడాలి. మామూలుగా వచ్చేపోయే దారిలో పోయేవారినికూడ అరెస్టుచేసి లాకప్‌చేసి నిర్బంధంలో పెడుతున్నారు. ఈ మధ్య శవాన్ని ఆ దారినుండి తీసుకుపోనివ్వకుండా వారిని బాధపెట్టారు. వారు ఇంకోచోట స్థిర పడేంతవరకు మనం వారిని కారుణ్యదృష్టితో చూడాలి. వారికి అక్కడఉన్న భూమి ఎంత ఉందో అంతే ఇస్తామనికాకుండా, వారు పెట్టిపోషించిన చెట్లు వాటివిలువకూడా ఇచ్చి, వారు ఇంకోచోట స్థిరపడేంతవరకు వారికి ఇక్కడఉన్న హక్కులను భగ్నంకాకుండా చూడవలసిన అవసరం మనపైన ఉంది. ఆ రాకెట్ పెట్టేచోట పనులు ఉన్నాయి. కేరళ రాష్ట్రం నుంచి మద్రాసురాష్ట్రం నుంచి తీసుకువచ్చి పని చేయిస్తున్నారు. లోకల్‌గా ఉన్న వారికి పనులు కల్పించేదానిలో ప్రాముఖ్యత యివ్వాలనేది ప్రభుత్వం గుర్తించాలని కోరు తున్నాను.

Sri K. Brahmananda Reddy :— Consequnt on the establishment of East Coast Rocket Range at Sriharikota Island, the State Government had to acquire all the private lands including village sites in the following villages on behalf of the Government of India:

1. Kalavangu
2. Beripeta
3. Kondaledu
4. Chennagaripalem
5. Nataripalem
6. Rettamala
7. Chengalapalem
8. Doravaripalem
9. Kokkaramula
10. Chandrasi Kuppam
11. Pullinjeri Kuppam

Originally there was no proposal to acquire the lands and the village site of Pullinjeri Kuppam; The Project authorities have since decided to acquire the private lands and the village site of this village also. The rehabilitation involves shifting of about 2000 families of the 11 villages.

The entire cost of the rehabilitation will be borne by the Govt. of India. This Government in consultation with the Govt. of India have issued orders to the Collector to adopt the following principles for rehabilitating the displaced persons.

1. Displaced families who do not desire to be rehabilitated in the rehabilitation centres established by Government shall be given an outright cash grant of Rs. 500/- per family.

2. Displaced families seeking rehabilitation at the rehabilitation centres shall be provided house sites at the rate of 10 cents per family free of cost. They shall be provided with transport at Government cost to enable them to shift along with their belongings from the acquired village to the rehabilitation centre.

3. The displaced families will be permitted to remove free of cost the dismantled materials or residential buildings, while in respect of non-residential buildings such removal may be permitted on payment of 75% of the assessed cost. At the rehabilitation centres the scrubjungles will be cleared and house sites and approach and internal roads will be laid at Government cost. Amenities will also be provided at the rehabilitation centres in the shape of drinking water wells, community halls, school buildings and temples, the scale being determined in accordance with requirements and taking into account the availability of funds. If after meeting the above expenditure any surplus funds are available out of the total allotment for rehabilitation, calculated at Rs. 500/- per family, further amenities will be provided.

4. Displaced families will also be granted, free of cost Government land for cultivation purposes equivalent to the extent acquired from them subject to a maximum of 5 acres of dry land or 2 acres of wet land per family. The remaining lands in the rehabilitation area after meeting the above requirements will be assigned to landless poor persons among the displaced, under the normal assignment policy.

Necessary staff to attend to the work of rehabi itation has already been sanctioned. Government also have issued orders for disreservation of the forest areas in the following blocks for the rehabilitation of persons displaced from Sriharikota :—

| Name of the block | Area to be disreserved (in acres) |
|---|---|
| Vavveru | 1125 |
| Dagadarthi | 310 |
| Kothapalli | 1140 |
| Tonduru R. L. | 544 |
| Tondur (Revenue Land) | 307-17 |
| Rosanur | 500 |
| | 4026 acres |

The Collector has sent proposals for dis-reservation of further extent of forest lands. These are under consideration. The Govt of India have already placed necessary funds Rs. 20 lakhs) at the disposal of the Collector, Nellore, for land acquisition and rehabilitation. We have requested the project authorities to give first priority to qualified persons from the families which are being shifted from the Sriharikota island, while filling up posts for the project.

The State Government have been doing what all they could to help the displaced persons and will also assist them to the extent possible.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— వారు చెప్పినంతవరకు అమలు జరిగితే ఫరవాలేదు, అది అమలు జరగడంలేదు. ఇమిడియేట్‌గా అమలు జరపమని యిన్‌స్ట్రక్షన్స్ యివ్వండి. డిలే అవుతున్నది. చాల బాధ పడుతున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— జరుగుతున్నాయి. తొందరపడకండి.

re : rought conditions in Ongole district.

శ్రీ పి. సుబ్బయ్య :— అధ్యక్షా, ఒంగోలు జిల్లాలోని మార్కాపురం, దర్శి, పొదిలి, కనిగిరి, గిద్దలూరు 5 తాలూకాలు చాల కరువుకు గురి అయినటువంటి తాలూకాలు. ఈ సంవత్సరం అక్టోబరు నవంబరు రెండు మాసాలు పూర్తిగా వర్షాలు లేకుండా పోయినాయి. ఆ కారణంచేత వేసిన పైరులు ఎండిపోయినాయి. రైతాంగానికి, పైరు ఎండిపోవడమే కాకుండా వాళ్ళు పెట్టిన ఖర్చులు కూడ పోయినాయి. చాలచోట్ల యిదే పరిస్థితులు ఉండి మంచినీటికి కూడ యిబ్బంది కలిగే పరిస్థితికి దారితీసినది. ఇట్లా క్షామ పరిస్థితులు తీవ్రంగా ఉండిన కారణంచేత కూలీలకు పనిలేక ఆయా ప్రాంతాల నుంచి సర్కారుజిల్లాలకు తరలిపోవడం అనేది నిత్యకృత్యంగా జరుగుతున్నటువంటి వ్యవహారం. అక్కడ చేసుకుందామన్నా పనిలేకుండా, తినడానికి తిండి లేనటువంటి పరిస్థితి దాపురించింది. రాష్ట్రం మొత్తంగా జరుగుతున్న వ్యవహారంగా తీసుకొన్నప్పుడు యిది పెద్ద కరువు కాకపోవచ్చును గాని ఆ పాకెట్‌కు తీసుకున్నప్పుడు 5 తాలూకాలు చాల తీవ్రమైన కరువుకు గురిఅయినట్లుగా పేపరులో వచ్చినది. మాకు లెటర్స్ వచ్చినాయి. అక్కడ నుంచి వచ్చిన వారంతా చెపుతున్నారు. మంత్రివర్యులు ఏదో కమిటీ వేసి పరిష్కారం చేస్తామనే దానికంటే అక్కడ కలెక్టర్స్ నుంచి వచ్చిన రిపోర్ట్స్ బట్టి వెంటనే సహాయ కార్యక్రమాలు ప్రారంభించాలి. 76 ఫసలీలో హైకోర్ట్ స్టే వల్ల పన్నులు వగైరాలు ఆగిపోయినాయి. 77, 78 ఫసలీలకు కరువు వచ్చినది. పోయిన సంవత్సరం పండిందనే ఉద్దేశ్యంతో ఈ నాలుగు సంవత్సరాల పన్ను అంతా వసూలుచేశారు వారి దగ్గర. ఇప్పుడు కరువు వచ్చినది. తీవ్రమైన పరిస్థితి కాబట్టి వెంటనే అక్కడ శిస్తు కలెక్షన్స్ నిలుపుదల చేస్తూ సహాయ కార్యక్రమాలను చేపట్టి ఆ కరువు ప్రాంతాన్ని ఆదుకోవాలి. లేకపోతే తీవ్రమైన అవస్థలకు దారి తీస్తుందని మనవి చేస్తున్నాను. ఈ వ్యవహారాన్ని ఏదో కమిటీ లేకపోతే కలెక్టర్స్ కాన్ఫరెన్స్ పిలుస్తామని కాకుండా here and now గా డీల్ చేసి వ్యవస్థను పరిష్కారంచేయాలని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. మహానంద (దర్శి) :— అధ్యక్షా, ముఖ్యంగా మార్కాపురం, గిద్దలూరు ప్రభుత్వం వారే క్రానిక్ అఫెక్టెడ్ ఏరియా అని లోగడ నిర్ణయించి ఉన్నారు. ఒక సంవత్సరం కాకపోతే ఒక సంవత్సరం యిలాంటి కరువులు వస్తున్నాయి. దర్శి, పొదిలి తాలూకాల విషయం చూసినట్లయితే రెయిన్‌ఫాల్ విషయం తీసుకుంటే గవర్నమెంటువారు యిచ్చిన లెక్కలు 1968 జూన్ నుంచి సెప్టెంబరు వరకు, ముఖ్యంగా పంట పీరియడ్‌లో 367-66 మి.మి., 69 లో 348-7 మి.మి., 1970 లో 1970 లో 290-8 మి.మి. మినిమమ్ కురవవలసిన వర్షం కూడ లేకపోయినందువల్ల వేసిన పైరులు లెక్కచూస్తే ఒక్క పది

విషయం తీసుకుంటే 5,800 ఎకరాలు 78, 79 ఫసలీలలో వేస్తే ఈ సంవత్సరం 870 ఎకరాలు మాత్రమే సాగుచేయాల్సి వచ్చినది. ఈ పరిస్థితులన్నీ చూస్తే చాల తీవ్రంగా కరువు వచ్చినది. అక్కడ నుంచి వందల వేలకొలది మనుష్యులు డెల్టా ప్రాంతాలకు పనులకోసం వలస పోతున్నారు. అక్కడ చేసుకోడానికి పనులులేవు. పశువులకు మేత విషయంలో కూడ చాల తీవ్రమైన పరిస్థితులు ఏర్పడినాయి. పోయిన సంవత్సరమే బాధగా ఉంటే రెవెన్యూ మంత్రిగారు అన్నారు. మమల్ని ఏమి చేయమంటారు, మీ కరణాలు వ్రాస్తేగదా రెమిషన్ అని అన్నారు. తాతలనాడు వ్రాసినటువంటివి ఫామిన్‌కోడ్‌కు సంబంధించిన రూల్స్. ఆ రూల్స్ పట్టుకొని ఊగులాడుతూ ఉంటే న్యాయం జరగదు. అక్కడ పంటలు పోయి, పశువులు, చనిపోయి వలసపోతూఉంటే వాళ్లు ఎవరో వ్రాయలేదనే ఉద్దేశ్యంతో పోయేటట్లయితే న్యాయం ఉండదు. రక్షణ ఉండదు. ప్రత్యేకంగా మంత్రిగారికి పిటీషన్ యిచ్చాము. కలెక్టరుకు చెప్పుకున్నాము. ఏవిధంగా నిర్బంధంగా అన్‌సీజనల్‌గా, ఒక దమ్మిడి కూడ పుట్టనటువంటి రోజులలో, ఒక్క గింజ కూడ చేతికి రానటువంటి రోజులలో యిన్‌స్టాల్‌మెంట్స్ గవర్నమెంటువారు ఫిక్స్ చేయనటువంటి టైమ్‌లో తాసిల్దార్లు సర్క్యులర్స్ యిచ్చారు. ఈ డబ్బు వసూలు చేయకపోయినట్లయితే మునసబును మీ జుట్టు ఊడగొడతాము అని ఏ విధంగా యిచ్చారో అది కూడ మంత్రిగారికి చూపించాను. తక్షణం ఆ ప్రాంతంలో ఉండే రైతులను ప్రజలను ఆదుకోడానికి శిస్తువసూళ్ళు నిలుపుదల చేయాలి. అప్పుల వసూళ్ళు నిలుపుదల చేయాలి. సహాయ కార్యక్రమాలకుగాను మాకు నాగార్జునసాగర్ కాలవ యిస్తామంటున్నారు. రాయలసీమ ప్రాంతంలో గిద్దలూరు, మార్కాపూర్‌లను రూరల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం క్రింద చేర్చివున్నారు. ఆ డబ్బు అయినా అక్కడ వెంటనే ఖర్చుపెట్టి, కాల్వలు త్రవ్వించినట్లయితే వారు పనులు చేసుకుని బ్రతకడానికి అవకాశముంటుంది. వారందరూ పోయిన తరువాత, అక్కడ మేము వుండి ప్రయోజనంలేదు, ఇక్కడ మీరు వుండి ప్రయోజనంలేదు. వావిలాల గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతన పోయిన నెల 23 వ తేదీన సభ జరిపితే పదిపదిహేనువేలమంది జనం వచ్చారు. మేమెవరమూ తట్టుకోలేని పరిస్థితి ఏర్పడింది. "కరువువచ్చి మేమంతా నాశనమయిపోతున్నాం; ఉద్యోగులు వచ్చి దౌర్జన్యం చేస్తున్నారు; పశువులకు కూడా మేత లేదు, కృష్ణా జిల్లా, గుంటూరు జిల్లాలకు వలసపోతున్నాం; మేం చచ్చిపోతున్నాం; మీరు ఏమిచేస్తున్నారు" అని వారు తీవ్రమైన ఆందోళన వ్యక్తపరచారు. మంత్రిగారు అక్కడి కలెక్టరు పంపించినే రిపోర్టు చదివేస్తే లాభంలేదు. చాలా త్వరగా అక్కడ చర్యలు తీసుకోవాలి. పదహారవ తేదీన కలెక్టర్స్ మీటింగు అన్నారు. ఆ లోపల చర్యలు తీసుకోకపోతేమాత్రం చాలా బాధలకు వారు గురిఅవుతారనిమాత్రం మనవిజేస్తున్నాను. వెంటనే చర్యలు తీసుకోవలసినదిగా మరొకసారి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటరెడ్డి (కనిగిరి) :— అధ్యక్షా, కనిగిరి, పొదిలి, దర్శి, మార్కాపూర్ తాలూకాలు ఎప్పుడూ కరువుతో బాధపడే తాలూకాలు. అక్కడ, మామూలుగా కాల్వ వున్నప్పుడు కూడా, డెఫిసిట్ ఏరియా; పంటలు పండని పరిస్థితివుంటుంది. అక్కడివారిలో సగానికంటే ఎక్కువమంది యితర ప్రాంతాలకు వెళ్ళి, కదుళ్ళు దబ్బనాలు చేసుకుని, కూలీనాలీచేసుకుని ముత్యాలు, పగడాలు అమ్ముకుని బ్రతికే పరిస్థితివున్నది. 67-68, 68-69 రెండు సంవత్సరాలూ కరువువలన ఆప్రాంతం పూర్తిగా చితికిపోయింది. పోయినసంవత్సరం

కొద్దిగావర్షం పడడంతో కొద్దిగా ఆశకనబడింది. సంవత్సరం మొదట్లో కొద్దిగా వర్షాలుపడడం వలన, పరిస్థితి కొద్దిగా ఆశాజనకంగా కనబడి, మెట్టపైర్లు వేశారు,, కొద్దిగా మొలిచాయి; పైరుకాగానే వర్షాలు లేక, నెలరోజులుగా వర్షాలులేక పైరుఅంతా ఎండిపోయినది. కనిగిరి తాలూకాలో మెట్టపైర్లు పూర్తిగా నాశనమై పోయినవి. మాగాణి పైర్లు వేస్తే, చెరువులు మొదలు అంతా ఎండిపోయివున్నవి. అక్కడ మాకు మోటా రిజర్వాయరు అని వుంది, దానిక్రింద మా తాలూకాలో ఆరువేల ఎకరాలువుంది: మొత్తం వానిక్రింద పన్నెండువేల ఎకరాలు వుంది; యీ పన్నెండువేల ఎకరాలూ నాశనమైపోయింది. నెలరోజులుగా నీళ్ళు లేకుండా పోయినవి; తాలూకాలోని చెరువులన్నీ ఎండిపోయినవి. పంటలన్నీ పూర్తిగా నాశనమైపోయినవి. తమకు తెలుసు, వరి పైరుకు కనీసం రెండువందలు, మూడువందలు పెట్టుబడిపెట్టాలి. ఇంతకుముందు వర్షాలు లేకపోవడంవలన, పైర్లు పెట్టకపోవడంవలన పరిస్థితి ఒకరకంగా వుండేది; ఇప్పుడు కాస్తవర్షం పడిందిగదా అని పైర్లుపెట్టడం, తరువాత వర్షం లేక పైర్లన్నీ ఎండిపోయినవి; రైతాంగం రెండువిధాలా నష్టపోవడం జరిగింది. ముఖ్యంగా బావులక్రిందకూడా నీళ్లలేక పైర్లు ఎండిపోయినవి. అందుచేత, శిస్తువసూళ్ళు చేయకపోవడము, వాటిని పోస్టుపోన్ చేయడము మాత్రమేగాక, ప్రధానంగా తక్షణమే ఆ ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి. వెంటనే కరువు పనులు అక్కడ ప్రారంభించాలి. తద్వారా వారు కూలినాలిచేసుకుని బ్రతకడానికి అవకాశముంటుంది. మంత్రి గారు శ్రద్ధతీసుకుని, వెంటనే ఆ ప్రాంతాన్ని కరువుప్రాంతంగా ప్రకటించి, కరువుపనులు ప్రారంభిస్తారని ఆశిస్తున్నాను. తద్వారా ప్రజలు వలసపోకుండా అరికడితేతప్ప, లేకపోతే తీవ్రమైన పరిస్థితి ఏర్పడుతుందని మనవిజేస్తున్నాను.

Sri P. Thimma Reddy :— Sir, in the month of October 1970, the Board of Revenue Reported to Government that seasonal conditions in all the 21 districts of the State were quite satisfactory and that there was no need to take up any relief measures and that scarcity conditions existed in some pockets here and there which is a normal phenomenon. Recently, there have been representations to Government about prevalence of drought conditions in Ongole, Anantapur, Kurnoor, Cuddapah and Nellore and some other districts and the Government have called for special reports from the Collectors for discussion in the Assembly on the 14th and 15th These reports are just now arriving and all necessary and possible action will be taken in the light of discussion mentioned above. So far Ongole District is concerned, Sir, the Collector's report just now received shows that the taluks of Giddalur, Markapur, Podili, and Kanigiri have been somewhat affected for want of timely rains; while the Conditions in Darsi taluk are said to be fairely satisfactory except in Donakonda and Parichedu firkas. The Collector is closely watching the situation and has promised to come up early next month for undertaking relief measures wherever necessary.

re:– Fire accident in Singaram, Gopalapatnam, Malkapuram, Maddilapalem, Yerada etc., villages in Visakhapatnam taluk.

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్నం) :— అధ్యక్షా, మా విశాఖపట్నం తాలూకాలో [illegible] అయిదుగ్రామాలు అగ్నిప్రమాదానికి గురికావడం జరిగింది. అందులో

ప్రధానంగా, ఏరాడ గ్రామం, గోపాలపట్నం గ్రామాలు పూర్తిగా - ఆ గ్రామాలలోని ఇళ్లు పూర్తిగా కాలిపోవడం జరిగింది. అంతేగాకుండా, ఏరాడ గ్రామంలో 27 వ తేదీన జరిగిన ప్రమాదంలో మరుపిళ్ళ సింగారమ్మ, అనే స్త్రీ చనిపోవడం, అలాగే సత్యాల పైడన్న, నాగోతు అప్పయ్య, బంక అప్పన్న, నాగోతు పోలుపిల్లి అనేవారి శరీరాలు మొత్తం కాలిపోవడం ఇంకొకాయన, సర్వసిద్ధి పెదనూకాలు అనే ఆయన కాలువిరిగిపోవడం జరిగింది. నవంబరు నుండి ఫిబ్రవరి వరకు, యీ మూడు నాలుగు నెలలలో మా ప్రాంతంలో అగ్ని ప్రమాదాలవలన నిత్యం ఇళ్ళు కాలిపోవడం జరుగుతూవున్నది. ప్రభుత్వం కాలిపోయిన యిళ్ళు ఒక్కొంటికి యాభై రూపాయిలచొప్పున యివ్వడం జరుగుతూవుంటుంది. దానికి కూడా ఒకపద్ధతి పెట్టడంజరిగింది - అది ఇరవై రూపాయిలపైన శిస్తు కట్టేవారికి లేదు. అలాగే యాభై రూపాయిలపైన ఆదాయం వచ్చేవారికిలేదు. ఈ రోజుల్లో యాభై రూపాయిల ఆదాయం అంటే, అది ఎంత ఆదాయమో, ఎంతపెద్ద ఆదాయమో తమరే ఆలోచించండి. ఇది ఎప్పుడో బ్రిటిష్ ప్రభుత్వకాలంలో వారుపెట్టిందో, లేక మన ప్రభుత్వమే పెట్టిందో తెలియదు. యాభై రూపాయిలపైన నీకు ఆదాయంవస్తుంది కాబట్టి, నీకు ఆదాయం హెచ్చుగా వున్నది కాబట్టి, నీకు పరిహారంలేదు అనడం జరుగుతున్నది. ఆ విధంగా 150 కుటుంబాలకు నష్టపరిహారం లేకుండాపోయింది. ఇప్పుడు తమరు ప్రత్యేకంగా ఆలోచించవలసిన దేమిటంటే - ఒక సంవత్సరం క్రిందట కుటుంబానికి నష్టపరిహారం 30 రూపాయలు యిచ్చేదానిని, చాలదని, ఇక్కడ శాసనసభలోనే మనం 50 రూపాయలకు పెంచడం జరిగింది. అదేవిధంగా ఆదాయపరిమితినికూడా పెంచకపోయినట్లయితే అనేక కుటుంబాలకు అన్యాయం జరుగుతుంది. ఇంకొక విషయంకూడా యీ సందర్భంలో ప్రభుత్వదృష్టికి తీసుకురావలసివున్నది. యాభై రూపాయల ఆదాయంగలవారు ఇళ్ళు ఏవిధంగా కట్టుకోగలరు? ఇచ్చే నష్టపరిహారంకూడా, ఆ యాభై రూపాయిలు ఏవిధంగా సరిపోతుంది? విశాఖపట్నం చుట్టుప్రక్కల గ్రామాలలో వందకమ్మ పదిరూపాయలపైన అమ్ముతుంది, వెదురుగడల సంగతి చెప్పడానికే వీలులేదు. అంటే, ఒక ఇంటికి అయిదారువందల రూపాయిలకు పైగా ఖర్చుపెట్టవలసివస్తుంది. ఈ పరిస్థితులను గమనించి, యీ రేటును పెంచమని కోరుతున్నాను. అసలు ప్రతి సంవత్సరం రాష్ట్రం మొత్తంమీద ప్రతిసారి అగ్నిప్రమాదాలు జరగడం, ప్రభుత్వం లక్షల రూపాయిలు, దీని నిమిత్తం ఖర్చుపెట్టవలసివస్తున్నప్పుడు, అసలు యిటువంటి ప్రమాదాలను అరికట్టడానికి ప్రభుత్వం ఎందుకు ప్రయత్నించడం లేదు. ఆ విధంగా ఎందుకు ఆలోచించడంలేదు? ప్రజల సహకారం తీసుకుని, ప్రభుత్వం వీటిని అరికట్టడానికే ప్రధానంగా ప్రయత్నించాలి. దీనివలన, ప్రజలకు ప్రభుత్వానికి కూడా విపరీతంగా నష్టం ఏర్పడుతున్నది. సిమెంటురేకులు కావాలంటే ఉచితంగానైనా యిచ్చి, కనీసం అర్ధరేటుకైనా యిచ్చి, శాశ్వత పరిష్కారానికి, యీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రయత్నించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

Sri P- Thimma Reddy :— Fire accident occured in Singaram village on the 4th November 1970. 94 houses were gutted. The loss of property is estimated about Rs. 16,150. The victims were given cash relief to the extent of Rs. 3,700 and Messrs. Bharath

Heavy Plates and Vessels Limited offered 94 palmyrah leaves to the victims.

Fire accident occured at Gopalapatnam on 11-11-1970. 454 houses were gutted. The loss of property is estimated at Rs. 1,02,600 442 families were affected and 364 families who are eligible for assistance were given relief. A sum of Rs. 13,125 was disbursed as cash relief to the victims. Immediately free food was aeraged at a cost of about Rs. 5,000. There was no loss of life,

There was a fire accident in Malkapuram on 6th and 8th November1970. 27 houses were gutted in all. The loss of property was estimated about Rs. 5,700. 23 families were affected. Rs. 900 were given as cash relief. There was no loss of life.

Fire Accident occured in Maddilapalem. 8 House were gutted, The loss of property was estimated about Rs. 2,100. 8 families were affected. Four deserving families were granted cash relief of Rs. 200 each. A Harijan boy was burnt to death. There was no loss of cattle.

A major fire accident occured at Yerada village on 27-11-1970 775 houses were gutted. The loss of property was estimated to be about Rs. 1,34,500. 760 families were affected and all the affected victims were granted the cash relief of Rs. 33,200. In this connection, it is reported that out of 760 families, 128 families drawing salaries exceeding Rs, 50/- were granted cash relief. In view of the major fire accident free food was arranged to the victims at a cost of Rs. 1,500. One old wonan died due to choking. 6 more individuals received minor injuries and burns. The Collector is takintg steps to sanction ex-gratia payment to the diseased.

శ్రీ పి. సన్యాసిరావు :— యారాడ విలేజిలో ఆదాయం చూడకుండా నష్టపోయిన వారిని ప్రత్యేకంగా యిచ్చారు కలెక్టరుగారని చెప్పారు, ఇది చెప్పుకోదగ్గవిషయం. ఇతర చోట్లకూడా యిదేవిధంగా యిచ్చేటట్లు చూడాలని నేను ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. వారంతా చాలా కష్టపరిస్థితులలో వున్నారు. తక్కువ ఆదాయాలతో బ్రతికే ప్రజానీకం. వారు యిళ్ళు కట్టుకోలేని పరిస్థితిలో వున్నారు, అలాంటివారికి కూడా 50 రూపాయలిచ్చే పరిస్థితిని ఆలోచించి చేయాలని కలెక్టరుకు డైరెక్షన్ను యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఇందులో ప్రత్యేకంగా డైరెక్షన్ను యివ్వడం యిబ్బంది అవుతుంది. ఇటువంటి సందర్భాలలో ఏవిధంగా సహాయం చేయాలో రూల్సు, ఇన్స్ట్రక్షన్సు వున్నాయి. There are certain rules. Sometimes the Officers will be accused and on the other hand they will be said to have shown interest. అదిగాక, వారు సింపథెటిక్‌గా వుండి, చేయగలిగిన సహాయం చేస్తుంటారు.

(Mr. Deputy Speaker in the chair)

re ;— Delay in admissions to medical colleges.

శ్రీ ఎస్. జగన్నాథం (నరసన్నపేట) :— అధ్యక్షా, మెడికల్ కాలేజి ఎడ్మిషన్సు సమస్యమీద ఆ పెంట్లిగ్రాపారంభమైనప్పటినుంచీ ఏదోఒక పద్ధతిలో సమస్యలు తలెత్తుతున్న

చేస్తున్నారు. ఐనప్పటికీ ప్రభుత్వం సరిగా పట్టించుకోకుండా, పెడచెవినిపెడుతూ కాలక్షేపం చేస్తూ వచ్చింది; సామాన్య పరిస్థితులలో కాలేజీ ఎడ్మిషన్సు జులై నెలలో జరిగేవి. యూనివర్శిటీ రిజల్ట్సు పబ్లిష్ అయినతరువాత, గవర్నమెంటు ఎంట్రెన్సు ఎగ్జామినేషను సిస్టం పెట్టడం జరిగింది. దానిమీద కొందరు హైకోర్టుల్లో రిట్సువేయడం, హైకోర్టువారు యీ రెండు పరీక్షలలోనూ వచ్చిన ఏవరేజి మార్కులు తీసుకొని ఎడ్మిషన్సు చేయాలని తీర్పుచెప్పడం - దానివల్ల ఆలస్యం జరిగింది, హైకోర్టు తీర్పు తరువాతనైనా ఎడ్మిషన్సు చేయకుండా, సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు అంటూ ఎడ్మిషన్సు చేయకుండా గవర్నమెంటు టైము తీసుకుంది. తరువాత సుప్రీంకోర్టుకు ప్రభుత్వం అపీలుకు వెళ్లింది నవంబరు నెలాఖరుకు యీఎడ్మిషన్సు ఫైనలైజుచేస్తాము, సుప్రీం కోర్టులో వేశాము. యింటిరిం స్టే కూడా వచ్చింది, స్టేని యాబ్సల్యూట్ చేస్తారనే ఉద్దేశంతో నవంబరు నెలాఖరులో చేయవలసినవి చేయకుండా కాలక్షేపంచేస్తూ వచ్చింది. స్టూడెంట్సులో ఎంత ఆందోళన వున్నవో ప్రభుత్వానికి అర్థమవుతున్నదో లేదో కానీ, కొందరు స్టూడెంట్సు యితర కాలేజీలకు కూడా అప్లయిచేయకుండా ఐడిల్‌గావున్నారు. రేపు ఎడ్మిషన్సు ఎంతమందికి వస్తాయో తెలియదు. సుప్రీంకోర్టులో స్టే యాబ్సల్యూట్ చేసిన తరువాత - ప్రభుత్వం ఒకనిర్ణయానికి వచ్చినట్లు, యీ నెలాఖరులోగా ఎడ్మిషన్సు ఫైనలైజుచేసి, క్లాసులు ప్రారంభిస్తారని ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో న్యూస్ వచ్చింది. మెడికల్ కాలేజ్ ఎడ్మిషన్స్ ఆన్ కంబైన్డ్ మెరిట్ బేసిస్ అని వచ్చింది. మళ్లా 550 సీట్సుకూ ఎడ్మిషన్సు ఫైనలైజు చేయము, 350 సీట్సుకు మాత్రమేచేసి, 20 సీట్సు అట్టేపెడతామని చెప్పినట్లు వున్నది. ఇది ఎంతవరకు నిజమో తెలియదు. ఇదే నిజమయితే ప్రభుత్వం ఏ ఉద్దేశంతో 350 మందికే ఎడ్మిషన్సు యిస్తున్నారో తెలియదు. తరువాత గవర్నమెంటు ఓడిపోతే యిబ్బందులు రాకుండా చూచుకోదానికి 200 సీట్సుకు ఎడ్మిషన్సు యిప్పుడు ఫైనలైజు చేయకుండా అట్టిపెట్టుతున్నారట. ప్రభుత్వం గెలిస్తేకూడా ఒక యిబ్బంది ఉంది. ఓడిపోతే ఒక యిబ్బంది ఉంది, 350 సీట్సుకు ఎడ్మిషన్సుచేసి మిగతా 200 సీట్సు అట్టేబెట్టితే వ్యాక్యూమ్ క్రియేట్ అవుతుంది. ఈ విషయంలో సుప్రీంకోర్టు డైరెక్షనుకూడ ఒకటున్నట్లుంది. "The Court therefore made this stay obsolute leaving to the discretion of the Government to proceed with the admissions". దీని ప్రకారం యిప్పుడు గవర్నమెంటు అర్ధనారీశ్వరత్వం పాలో అవుతున్నట్లు కనిపిస్తోంది. ఇది చాలా ప్రమాదం. ఇప్పుడు సుప్రీంకోర్టులోవున్న అపీలునైనా విత్‌డ్రా చేసుకొని ఎడ్మిషన్సు ఫైనలైజు చేయడం సరైన పద్ధతి అవుతుందనుకుంటున్నాను నేను. దీనివల్ల ఎంట్రెన్సు ఎగ్జామినేషను పెట్టకూడదని మా ఉద్దేశం కాదు. న్యాయంగా కావాలి. యూనివర్శిటీ రిజల్ట్సు పబ్లిష్ అయిన తరువాత, ఎంట్రెన్సు ఎగ్జామినేషనుపెట్టి 6 మాసాలైపోయింది. ఈ 6 మాసాల కోర్సు ఎట్లా ఎడ్జస్ట్ చేస్తారు ? 200 సీట్సు కాళీగా పెట్టితే అవి ఎవిధంగా పూర్తిచేస్తారు, వారికి ఆ కోర్సు ఎట్లా పూర్తిచేయడం జరుగుతుంది? ఇదేమి అర్థంకావడంలేదు. అందువల్ల, యిప్పుడు 550 సీట్సుకు కూడా త్వరగా ఎడ్మిషన్సు జరిపి క్లాసులు ప్రారంభించాలని కోరుతున్నాను.

శ్రీ బి. రత్న సభాపతి :— సర్, సర్....

**Mr. Deputy speaker** :— I do not allow anybody.

శ్రీ బి. రత్న సభాపతి :— కాల్ ఎటెన్షన్ నోటీసులో పార్టీలు ఎక్కడవస్తాయి? ఒక ముఖ్యమైన కాల్ఎటెన్షను నోటీసు ఒకపార్టీ యిస్తుందనుకోండి. మాపార్టీ తరపున అక్కడ పేర్లు ఉండవు. ఆ యింపార్టెంట్ యిన్యూపైన డిస్కస్ చేయడానికి మా పార్టీకి కూడా ప్రాతినిధ్యం యిస్తారని ఒప్పుకుంటే దాని నంగీకరించడానికి నాకు అభ్యంతరంలేదు. You do not go by the parties One point may be emphasised by one member and another point by another member.

Mr. Deputy speaker :— We should pin down somewhere.

Dr. T.V.S. Chalapati Rao (Vijayawada) :— Sir, it is very unfortunate or deplorab e that on a vital matter like this, the Government have bungled the issue on account of lack of imagination. Let me clarify at the outset that in principle I am not against the entrance examination. I have been urging for this for the last several years. The Government slept over this matter. After Warangal College has experimented this, very late in this year, they started this entrance examination. I remember even during the last Session, so many times I raised this issue. Then only the hon. Minister was pleased to give a notification in the papers in the last week of July or somewhere in the first week of August. In the last week of August, Examinations were held and more than 2000 applications have come. What is the result? They said that they are going to have spot valuation arrangement and the examiners also will not be allowed to come out even to answer calls of nature. But what has happened. In actual practice, the usual things have been allowed to take place with the result the suspicision in the minds of the public especially in the minds of the parents and students at large is very rampant that the candidates in whom the Government or Ministers or officers are interested are going to be helped in the name of these entrance examinations. The events that have taken place from that time till to-day confirm that suspicion to a very great measure, How, you may ask? The examinations were conducted in August. In some manner or in the manner they deemed fit, valuation of papers also has taken place. What prevented the Government to publish the results, to publish the marks? It is true that the students and parents have dragged the matter to the Court. Even when the Court is seized of the matter, there is no Stay order preventing the Government from publishing the marks or publishing the candidates names who they think are eligible for admission. The fact that they are silent again I repeat, confirms the suspicion that this examination at a late hour is designed only to manoeuvre and manipulate to get some of the students in whom the Government and particularly the Ministers are interested, gain admissions because they did not get sufficient marks or Class marks in the University examination. Even now, after the Supreme Court has settled the matter, it is more than three days, for the first time it is really surprising that a Chief Minister who is considered to be one of the dynamic in the Union of India pleads that his Govern- is not posted with the decision of the Supreme Court. Can anybody take it seriously? That also again confirms that the Government is not interested in speedy disposal of this matter. Therefore, Sir,

now we have given notice of this matter for this reason. Even now, at this stage, the Supreme Court decision or no decision, why not the Government publish the list of candidates along with their marks? What prevents them? What comes in the way? Is there no entry of the marks to-day? Why should they wait for the decision of the Supreme Court? Now and here they can publish the list. They can place a copy of the list of the successful candidates or according to the marks secured by them before this House. If they fail to do so and drag on this matter, this examination is not serving any useful propose. It has only negative purpose. What is the negative purpose? The unfortunate students of the Ist M. B. B. S. this year have lost one year of education. How are they going to repair this damage, Sir? They promised that they will not take the matter in appeal to the Supreme Court while by breaking their own problems they again dragged the matter. Even when the Supreme Court has decided, they say they have not received the copies of the judgment Therefore, Sir, I urge upon the Minister through you, Sir, that now and here atleast within 24 hours from the time of the announcement, the Government must be pleased to publish the list of candidates who are found to be successful along with the marks and also they must give a statement as to why they deviated from the primise or from the policy which they enunciated at the beginning of the entrance examination. Thank you Sir.

శ్రీ యస్. వేమయ్య (సిరిశిల్ల) :— అధ్యక్షా. ప్రప్రధమంగానే అసలు ఈ ఎంటాన్స్ పరీక్ష పెట్టడమే లోపభూయిష్టమని మనవి చేస్తున్నాను. పరీక్ష పెట్టిన తరువాత యింకా ఆలస్యంచేసి విద్యార్థులను తలిదండ్రులను అనేకరీతుల బాధపెట్టేటటువంటి పద్ధతి ఈ ప్రభుత్వం అవలంభిస్తున్నది. ప్రభుత్వానికి అధినేతలుగా ఉన్నవారు తమ బుర్రలో పుట్టిన ఆలోచనలను విద్యార్థులమీదను పూరర్ సెక్షన్స్‌మీదను యింప్లిమెంటు చేయడానికి చేసే విధానముగా ఈ పద్ధతి కనిపిస్తున్నది. మెడికల్ కాలేజీలో సీటుకోసం ఎక్కడా చేరకుండా ఎదురుచూస్తున్నారు. కాలేజిలలో పుస్తకాలుకొని ఫీజులుకట్టి సీటువస్తే నష్టపడి కాలేజీలో చేరవలసిన పరిస్థితి ఉంది. ఈ జాప్యంవల్ల తీరని అన్యాయం మధ్యతరగతివారికి క్రిందవారికి విద్యార్థులకే కాకుండా తలిదండ్రులమీద జరుగుతున్నది, చాలా నష్టపడుతున్నారు. ఇప్పటికే చాలాజాప్యం అయిపోయింది. ఇమ్మీడియేటుగా చర్యతీసుకొని ఫైనలైజ్ చేయాలి. ఇప్పటికే చాలా చాలా నష్టంతో విద్యార్థులు ఒక సంవత్సరం అకడమిక్ కోర్సు వృధాగా పోవడం సంభవించింది ప్రభుత్వం చేసినటువంటి క్రొత్తవిధానంవల్ల విద్యార్థులకు తలిదండ్రులకు చాలా నష్టం కలిగింది. అటువంటి విధానానికి స్వస్తిచెప్పాలి. కోర్టుకు పోయినారని యిప్పటికయినా నిర్ణయం తీసుకోలేదు. ఏదో ఒక నిర్ణయం చేయాలి. ఎవరిని రక్షించడానికి ఈ ఎంటెన్స్ పరీక్షపెట్టారో తెలియడంలేదు. ఈ ఎంట్రెన్స్ పరీక్షవల్ల ప్రభుత్వం సాధించిన ఆదాయంగాని విధ్యావిధానంలో వచ్చిన మార్పుగాని ఏమయినా ఉందా? ఏమి లేదు. జాప్యంవల్ల అన్యాయం జరుగుతున్నది. అందుచేత వెంటనే డెసిషన్ తీసుకుని చర్య తీసుకోవాలి.

శ్రీ వై. వెంకటరావు :— అధ్యక్షా. ఇది అతి ముఖ్యమైన విషయం. దీనిగురించి నేను 27 వ తారీఖున కాలెటెన్షన్ మోషను యిచ్చాను వచ్చిన మరునాడే. మేము అను

కున్నది ప్రభుత్వం త్వరగా దీనిని ఆన్సరు చేస్తుందేమో తలిదండ్రులకు పిల్లలకు కష్టాలను సరిదిద్దుతుందేమోనని అనుకున్నాముగాని ఎందుకు పోస్టుపోను చేస్తున్నదో తెలియడంలేదు. మాకు వస్తున్న టెలిగ్రాములు చూస్తూంటే తలిదండ్రులు పడుతున్న ఆవేదన తెలియ పరుస్తున్నది. కాని మనప్రభుత్వానికి చీమకుట్టినట్లుకూడాలేదు. కారణం ఏమిటంటే యివ్వాళ పేపరులో కంబైన్డ్ మెరిట్ బేసిస్ మీద ఈమంత్ ఎండింగ్‌కు సెలెక్షన్సు జరిగిపోతాయని వచ్చింది. యూనివర్సిటీ పెట్టిన క్వాలిఫైయిడ్ ఎగ్జామినేషన్‌ను యిగ్నోరుచేసి ప్రభుత్వం ఎంట్రాన్స్ ఎగ్జామినేషన్స్ పెట్టడం చాలా తప్పు. దానివల్ల చాలా వ్యయప్రయాసలకు గురి అయినారు. తరువాత సుప్రీంకోర్టు డెసిషన్ అట్లా ఉండగా ప్రిఫరెన్సు టు ఎంట్రాన్స్ టెస్ట్ యిస్తామని ప్రభుత్వం వాదన. డాక్టరుగారు చెప్పినట్లు ఎంట్రాన్స్ పరీక్షలో అర్హత కలిగినవారు ఎవరో వారిరిజల్ట్సు ప్రభుత్వంచెప్పలేదు. ఎందుచేతనంటే రాజకీయాలున్నాయి. వారి మనుషులను తీసుకొనిరావడానికి ఎంట్రాన్స్ ఎగ్జామినేషను పెట్టారు, రిజల్ట్సు అనౌన్సు చేయకుండా అట్టేపెట్టారు. ఇమీడియటుగా రిజల్ట్సు అనౌన్సు చేయాలి. విద్యాప్రమాణాలు పెరగాలని ఒక ప్రక్కనుంచి చెబుతూంటారు. అప్పుడే 6 నెలలు అయిపోయినవి. పోర్షన్సు కవర్ అయేది ఎట్లా? దానినికూడా ఏర్పాటుచేయాలి. 550 కాళీలు ఉంటే 300 మందిని మాత్రమే సెలెక్టు చేసుకుంటాన్నారని తెలుస్తున్నది. సుప్రీం కోర్టుకి అపీలు విత్‌డ్రా చేసుకుని కంబైన్డ్ మెరిట్ చూసుకుని హైకోర్టుతీర్పు ప్రకారం రెండువేల అప్లికేషన్సులో సెలెక్షన్సుచేయడం చాలా సముచితంగా ఉంటుందని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బి. నిరంజనరావు :— ఈ వ్యవహారం చూస్తుంటే ప్రభుత్వం కుంభకర్ణుని నిద్రలో వున్నట్లు తోస్తున్నది. అసలు ఎప్పుడు ఎంట్రాన్స్ ఎగ్జామినేషన్ పెట్టుకోవాలని అనుకున్నారో తెలియదు కాని జూనులో ఒక జి. ఓ. యిష్యూ చేశారు. దానిప్రకారం ఎంట్రాన్స్ ఎగ్జామినేషన్ పెట్టారు. కోర్టుకుపోవడం అట్లాఉంచి వచ్చిన రిజల్ట్సు ఎన్ని మార్కులు వచ్చాయో బయటపెడితే సీటు వస్తుందో రాదో కొంతవరకు తెలుస్తుంది. ఈ రోజునుంచి వారం రోజులలో ఫైనలైజ్‌చేసి లిస్టు పబ్లిష్ చేస్తామని చెప్పండి. తలిదండ్రులు ఆతృతగా ఉన్నారు. నార్దరన్ యిండియాలో 15 వేలు డొనేషనుయిస్తే సీటుయిచ్చే కాలేజీలున్నాయి. కనీసం అక్కడికయినా పోతారు. ఎంట్రాన్స్ పరీక్ష చాలా అవసరం. ఇతర స్టేట్సులోకూడా వుంది. ఎంట్రాన్స్ ఎగ్జామినేషన్ ఉండాలి. చేసేపని ముందుగాచేసి ఉంటే చాలమట్టుకు యిబ్బందులు లేకుండా పోయేవి.

శ్రీ నిచ్చెర్ల రాములు :— 550 సీట్లలో 300 సెలెక్టుచేసి 250 ఆ తరువాత చేస్తాం అన్నారు. క్వాలిఫికేషను మార్కులు ఎంట్రాన్స్ మార్కులు రెండింటికీ యావరేజి కట్టి చేస్తారా? ఆ విషయం క్లియరుగా చెప్పాలి.

Sri Mohd. Ibrahim Ali Ansari : Sir, the question of holding an Entrance Test Examination for admission to the M. B. B. S. Course in all Government Medical Colleges in the State first came up for consideration of the Government, after the results of the qualifying examinations viz., H. Sc., (MP) P. U. C. for 1969-70 in Telangana area were announced.

2. When the authorities of the Kakatiya Medical College, Warangal conducted the Entrance Examination for admission of

students for the Medical Course last year their college it yielded very good results and the Government decided to conduct similar test for admission to Government Medical Colleges also.

3. The whole matter was discussed with the Andhra Pradesh Regional Committee and the Vice-Chancellor, Osmania University, at the time of framing of rules for admission to the Medical Colleges in Telangana area.

4. The only hurdles in holding the Entrance Test during 1969-70 was the lack of sufficient time. Hence no such examination was conducted in respect of admissions to Medical Colleges in Andhra area during 1969-70. To have a uniformity in this regard, it was decided to introduce the Entrance Test for both the areas during 1970-71.

5. Since the academic year 1970-71 in respect of the Medical Colleges in Andhra area has started as usual, during June and July 1970 the Government have decided to hold the Entrance Test for admissions to the Medical Colleges in Andhra area during 1970-71 to start with. Accordingly orders were issued in G. O. Ms. No. 1628. Health, dated 18th July, 1970, in this regard.

In the rule for admission to the M. B. B. S., Course in Andhra area during 1970-71 necessary provision to hold the Entrance Test has also been incorporated.

6. Accordingly the Government held the Entrance Test on 30th August, 1970 in six centres, Viz., Guntur, Kurnool, Tirupathi, Visakhapatnam, Kakinada and Hyderabad.

7. The action of the Government in holding the Entrance Test was questioned in the Andhra Pradesh High Court by Sri L. Narendranadh and 19 others in W. P. No. 3859 of 1970 and three others Writ Petitions. The Andhra Pradesh High Court in its Judgement dated 5-9-70 while dismissing the Writ Petition upheld the action of the Government in holding the Entrance Test. The Honourable Judge held that the action of the Government in holding the Entrance Test was only to evolve a safe method of selecting the best possible candidates out of those who have passed in the qualifying examinations.

8. Against the above judgement of the Andhra Pradesh High Court, Writ Appeals were filed by the same petitioners. The Division Bench of the Andhra Pradesh High Court in their Judgement dated 18-9-1970 held that the Government did have a right to hold an entrance Examination for the purpose of admission to Medical Colleges but directed that the marks obtained by the candidates in qualifiying examinations should be added to those obtained in the Entrance Examination and selection made on the basis of the list prepared accordingly.

9. The Government felt that the Judgement of the Division Bench of the High Court will defeat the very intention of the Government in holding the Entrance Test and decided to file an appeal in the Supreme Court against the decision.

10. Accordingly, Leave Petition to file an appeal in the Supreme Court was filed by the Government and the same was rejected by the High Court in their Judgement dated 23-10-1970.

11. The Government moved the Supreme Court by a Special Leave Petition and the same came up for hearing on 23rd November, 1970. The Supreme Court allowed the Special Leave Petition to appeal against the orders of the High Court, granted interim ex-parte stay of the orders of the High Court and posted the matter for preliminary hearing on 8th of December, 1970.

12. The Supreme Court on 8-12-1970 however made the ex-parte stay given earlier absolute. However, our Advocate Sri S. V. Gupta has advised that the most desirable action would be to admit candidates common to the Entrance Examination list and the list prepared in accordance with the High Court formula. It is expected that the number of such common candidates should be around 300. This suggestion is under active consideration of the Government. The Supreme Court will be hearing the matter finally on the 25th of January, 1971 and will be giving their decision at the end of January, 1971. The remaining candidates would be admitted after the judgement of the Supreme Court is known.

13. The Government have also extended time upto 15-12-1970 for the submission of certificates from candidates belonging to Backward classes. In this respect a statement has also been made by the Minister (I & P. R.) on the floor of the Assembly on 4-12-1970.

Dr. T. V. S. Chalapathi Rao :—Two important issues are emerged The Hon. Minister just now referred the letter of their Advocate's Sri Gupta at Delhi. Will the Hon. Minister be pleased to read that letter, because it is not clear what advice has been given by him. Otherwise, it will be confusion. Has he got that letter? Supposing a student in the University Examination gets 80% of the marks and 60% marks in the Entrance Examination. Will he get the seat or not? Either he must read the advice given or he must give some other clarification which will satisfy the members of this House and the students also.

Sri Mohd, Ibrahim Ali Ansari :— I don't have the letter. But I may mention here that these lists were prepared as per the Entrance Examination, selecting 550 candidates and as per the judgement of the High Court also, adding the University Marks plus the Entrance Examination marks. Another list was prepared selecting 150 candidates. Now the advice of the advocate is to consolidate the candidates whose names are published in the lists.

Dr. T. V. S. Chalapathi Rao :— Who are in the safe zone according to the judgement of the High Court ?

Sri Mohd. Ibrahim Ali Ansari :— The Supreme Court has not yet decided. If to-morrow they uphold the judgement of the High Court, this list will not affect.

Dr. T. V. S. Chalapathi Rao :— What is the benefit derived by the Government or by public by taking this matter in appeal? So there is no guarantee that the appeal will be allowed. There is some amount of uncertainty. Why not the Government even now withdraw the appeal and follow the advice of the judgement of the High Court, because there is no guarantee. Thereby they will not be split into two—one of batch according to the High Court and another after the final decision.

Sri Mohd. Ibrahim Ali Ansari :— I submit that by the time the list is finalised

Dr. T. S. Murthy :—On the same point I am putting my point of view also. What about for the next year?

Dr. T. V. S. Chalapathi Rao :— They can pursue the matter even after withdrawing the same. But now they don't withdraw. That is being further complicated. The students who sat for the examination are split into two categories-one according to the judgement of the High Court and another category after awarding the final decision of the Supreme Court. Why this bungling? Already it is bungled. Therefore the right course, the honourable course, without any sense of false prestige, is to withdraw the appeal from the Supreme Court. They should put up the list as per the judgement of the High Court at least for this year. Let them decide for the next year.

Sri T. V. Raghavulu : – The matter becomes sub-judice as the the appeal is pending in the Supreme Court.

Dr. T V.S. Chalapathi Rao :— Ours has been a sovereign body.

Sri T. V. Raghavulu:–(Gopalapuram) Why should the Government be pressurised to withdraw the appeal?

Mr. Deputy Speaker :— Let us not go to debate. It is not going to prejudice the case.

Sri T. V. S. Chalapati Rao :— It is not a all pressurism. It is a suggestion. It is desirable that the Govermenrt should withdraw. It serves no purpose on the part of the Government

Mr. Deputy Speaker :— In any way, it is not going to prejudice the case :

Sri Vivilala Gopalakrishnaiah ;– Don't take average two marks i e., University Marks as well as the Entrance Examination Marks. Please arrange a list where 1st list comes. Take the priority. At the same time take, the marks either at the University Examination or this thing. If he passes in the highest rank, you can select him. It will then be all right. If anything is complicated, and if the judgement is reversed, the person who was admitted will be sent out.

శ్రీ పి. సుబ్బయ్య :— Issue ను అంతా Bungle చేశారు. ఇప్పుడు డిసంబర్‌లో ఉన్నాము. safe side unsafe-side అనేది తేల్చేవరకు జనవరిలో పడుతాము-

అంటే ఒక సంవత్సరం విద్య పోతుంది. ఈలోపల High Court ఏదైతే చేస్తుందో దానిని అనుసరిస్తే సరిపోతుంది. It is a saner advice.

Sri Mohd. Ibrahim Ali Ansari :— I beg to submit that if the suggestion of the hon Member is accepted, we will be washing off our hands of the right of holding entrance examination; the very object of holding entrance examinations will be lost.

Dr. T. V. S. Chalapathi Rao :— The Minister is not correct. The Government does not lose the right to hold the entrance examination; he says the Government is going to lose the right of holding entrance examination in future. How can the Government forfeit their right? Had the High Court Division Bench held that the action of Government is wrong, then they will certainly forfeit their right. They have got the right. They said when they delegated the powers to the university, how far the Government is justified: that is the point. Let the Government take the opinion of the senior advocate of the Supreme Court. The only thing is, the Government should assert their right, right in time and arm themselves with sufficient legal opinion for the next year. We are not at all asking that the Government should give up its right

Mr. Deputy Speaker : Are you annoucding the results and putting the names on the board ?

Sri Mohd. Ibrahim Ali Ansari :— That will be after 16th.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:— Supreme court లో case పెట్టిన తరువాత Entrance Examination మీదఆధారపడాలా లేకపోతే Qualifying Examination మీద ఆధారపడాలా అంటే, Qualifying Examination లో మార్కులు అన్ని inflate అయిపోతున్నాయి, కాబట్టి Standards కాపాడడానికి, న్యాయం చేయడానికి Entrance Examination పెట్టాలి. దానిమీద చర్చ వచ్చింది. High Court ఒక విధంగా యిస్తే Supreme Court కు వెళ్ళారు. ఈ stage లో నేను అనుకుంటాము. మేము కొత్తగా సలహాయిస్తే ఉపయోగకరమైనటువంటి కార్యక్రమం ఏమి జరుగదు. దయచేసి Government, Common list లో ఉన్నవారిని తొందరగా ప్రకటించాలి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— 16th తరువాత అన్నారు.

Dr. T.V.S. Chalapathi Rao :— There is the danger of discrimination between student and student. The Government have to face another writ either here or in Delhi. How can the Government discriminate between one student and another student, in the absence of a specific and clear judgment from the highest Court of India? These are very complicated matters. Already the future of 500 medical students is at stake: their future is sacrificed on account of lack of reason and bungling on the part of the Government; now they want to further bungle. I submit respectfully and without any sense of false prestige, let them withdraw the appeal; their own advocate is not certain of the success; let them start the entrance examination next year sufficiently early after arming themselves with

sufficient legal opinion. That is the only way of safeguarding the interests of students which is more paramount than the Government and their prestige.

re :— Naxalite activities in Yellandu taluk.

శ్రీ జి. సత్యనారాయణ :— అధ్యక్షా, ఇల్లందు నియోజకవర్గములో నక్సలైట్లు చర్యల గురించి ఖమ్మంజిల్లాలో ప్రత్యేకంగా నానియోజకవర్గమైన ఇల్లందులో హింసాయుతమైన ఘాతుక చర్యలు తారాస్థాయిని చేరుకున్నాయి. అత్యంత ముఖ్యమైన సమస్య గాబట్టి ప్రభుత్వ దృష్టికి తీసుకరావలసిన అవసరం కలిగింది. అక్టోబరు నెలలో 8 లేక 9వ తేదీనో గంధంపల్లి అనే గ్రామములో సాయంత్రం ఏడున్నర, ఎనిమిది గంటల ప్రాంతములో- ఆ గ్రామం రోడ్డుప్రక్కన వుంది- జాగర్లమూడి భాస్కరరావు ఇంటిలో- ఆయన ఇల్లు కూడా రోడ్డుప్రక్కనే వుంది- నక్సలైట్లు ప్రవేశించి ఆయనను ఒక బండికి కట్టివేసి, గొడ్డళ్ళతో, కత్తులతో 40 పోట్లు పొడిచారు- నేను కూడా వెళ్ళి చూచివచ్చాను. Home minister గారు కూడా వెళ్ళివచ్చారు. సుమారు అయిదువేల రూపాయలను తీసుకవెళ్ళారు. ఆయన భూములకు సంబంధించిన కాగితాలన్నిటిని తీసుకెళ్ళారు. ఆయన పెద్దగా అరిస్తే గ్రామీణులు రాబోతువుంటే, నక్సలైట్లు ఫైరింగ్ చేశారు. దానివల్ల ఎవరూ రాలేక పోయారు; రెండవరోజు అంటే పదియవ తేదీన కొమరారం అనే గ్రామములో యిద్దరు లంబాడీలను యీ నక్సలైట్లు చంపివేశారు. ఇల్లందు నియోజకవర్గములో పరిస్థితి ఎలాగుందంటే, అసలు ప్రజలు గ్రామాలలో ఉండగలుగుతారా అనిపిస్తున్నది. ముల్కనూరు, దుప్పగూడెం గ్రామాలలోని రైతాంగం అంతా రాత్రిపూట వచ్చి గార్లలో నిద్రపోతున్నారు. వారి పొలాలను వదులుకుని వస్తున్నారు. పరిస్థితి చాలా దారుణంగా వుంది. నవంబరు నెలలో గార్లలో బెరైటీస్ మేనేజర్‌ను జవాన్లను కూడా పట్టుకొనిపోయినారని ఆంధ్రప్రభలో వచ్చింది. తరువాత తెలుసుకుంటే, ఆ విషయం నిజమేనన్నారు. ఇలాంటి పరిస్థితులలో యీ ప్రభుత్వం నక్సలైట్ల చర్యలను నిరోధించడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నది? ఈ చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఏమైన సహాయం చేస్తుందా ? ప్రభుత్వ దృష్టికి తీసుకరావలసిన యింకొక ముఖ్యవిషయ మేమంటే, యీ ప్రభుత్వం class-war చర్యలను సృష్టించి, ఇల్లందు నియోజకవర్గములో, యింకా యితర scheduled areas లో నక్సలైట్లు చర్యలకు దోహదం చేస్తున్నాదని చెబుతున్నాను, అదేమంటే షెడ్యూల్డ్ ఏరియాస్‌లో 1959 రెగులేషన్ అని, 1970 రెగులేషన్ అని తీసుకవచ్చి పెట్టారు. 1959 యొక్క రెగులేషన్ ఉద్దేశమేమంటే, కోయవారి భూములను ఎవరు కొనకూడదని- ఎప్పుడో 1940 ప్రాంతములో కోయభూములు కొన్నవారు ఉన్నారు. భూములు కొనుక్కొని అక్కడే సెటిల్ అయిపోయినవారు ఉన్నారు. ఈ 1959 రెగులేషన్‌ను దృష్టిలో పెట్టుకుని అలాంటి వారిని కూడా భూములలో నుండి తొలగిపొమ్మని ప్రభుత్వమువారు చెబుతున్నారు- పంటలను వదిలిపెట్టి పొమ్మంటున్నారు. నేను ఎన్నో writ petitions కూడా వేయించాను. ఈ రెగులేషన్ ప్రజలలో class war కు, అసంతృప్తిని తీసుకరాబోతున్నది. వరంగల్ జిల్లాలోని ములుగు తాలూకాలో కూడా యిలాగే వుందని చెప్పారు. తరువాత 1970 రెగులేషన్ తీసుకవచ్చారు. దీని ఉద్దేశమేమంటే, షెడ్యూల్డ్ ఏరియాస్‌లో ఎవరికైతే పట్టా భూములు ఉంటాయో, వారు ఆ పట్టా భూములను కూడా అమ్ముకోకూడదట. ఇది కాన్‌స్టిట్యూషన్‌కు,

వ్యతిరేకమని గత అసెంబ్లీ సమావేశములో కూడా చెప్పాను. ఇది పూర్తిగా Tribal Area కు అనువర్తిస్తుంది. Non-Tribal Area కు వర్తించదు. పట్టా భూములు కూడా అమ్మకోరాదంటే ఏమైన అర్థము వుందా! అమ్మకున్నప్పుడు Tribals కొనాలట. Tribals కొనలేకపోతే ల్యాండ్ అక్విజిషన్ ఆఫీసర్ కొనాలట. పదివేలు ఖరీదుచేసే భూమిని ప్రభుత్వం రు. 400/- లకు, రు. 500/- లకు కొంటానంటుంది. ప్రభుత్వం ఏమి అనుకుంటున్నదంటే, Tribals పిచ్చివారు, ప్రభుత్వము గనుక సహాయం చేయకపోతే వారంతా నక్సలైట్లు అయిపోతారనుకుంటున్నది. నేను ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. ఒకవేళ ఈ రెగులేషన్‌ను పునరాలోచించి సరిచేయకపోతే ప్రభుత్వములో Intelligent Naxalites తయారు అవుతారు. అసంతృప్తి పూర్తిగా పెరిగిపోతే 70 రెగులేషన్‌ను సరి చేయకపోతే ఈ భూముల నుంచి తొలగించే పక్షములో, పట్టా భూములను అమ్ముకోవద్దని చెప్పే పరిస్థితిలో ప్రజలలో అసంతృప్తి వస్తుందని ప్రభుత్వం గుర్తించాలి. ఈ రెగులేషన్‌ను సరిచేయాలని నేను యీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. వీరు, ఒకటి బాగుచేయ డానికి రెండవది నాశనం చేస్తున్నారు. Class-war ను తీసుకరావద్దని కోరుతున్నాను. ప్రభుత్వము యిలాంటి విషయాలలో ఏమి చేయబోతుందో, ఈ పార్టీపైన Bail పెట్ట డానికి ఏమైన ఆలోచన వుందా, యీ నక్సలైట్లను నిరోధించడానికి Home minister గారు ఏమి చర్యలు తీసుకుంటున్నారో తెలుపుతూ, చనిపోయినవారి కుటుంబాలకు ప్రభుత్వం వారు ఏమైన సహాయం చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :— అధ్యక్షా, తేదీ 20-10-70 న 20 మంది నక్సలైట్లు, "గెద్దము వెంకట్రామిుడు అనే ఆయన ఆధ్వర్యములో. 'జంగంపల్లి' విలేజ్, ఇల్లందు తాలూకా ఖమ్మంలో "రైడ్" చేసి జాగర్లమూడి భాస్కరరావు అనేటువంటివారిని హత్య చేయడము, ఇప్పుడే సత్యనారాయణరావుగారు చెప్పినట్లుగా ఆయనను పట్టుకొని కట్టివేసి చాలా దారుణముగా హత్యచేయడము జరిగింది. సుమారు రు. 4,700 - వస్తువులు, రు. 16,000. - క్యాష్ తీసుకొని వెళ్ళినారు. అంతేగాక "కొమరాదము" అనేటువంటి గ్రామములో ఇద్దరు లంబాడీస్, బంజారాస్, ఇద్దరు అన్నదమ్ములను కూడా చంపడము జరిగింది. ఈ మధ్యనే ఇది అంతా జరిగినది. ఇప్పుడే సత్యనారాయణరావుగారు చెప్పినట్లు కొంత భయాందోళనలు ఉండటమువల్ల నేను స్వయముగా ఆ ప్రదేశమునకు వెళ్ళిచూచి, అక్కడ కావలసిన ఏర్పాట్లుచేసి ఇంకా పోలీసు బందోబస్తు ఎక్కువపెట్టాము. సాధ్యమైనంత త్వరలో 1, 2 మాసములలోనే ఇలాంటివి లేకుండాచేయుటకు పోలీసులు తీవ్రముగా పనిచేస్తున్నారు. ఈ జనము, పోయినవారు, భూమి ఉన్నటువంటివారు. అందువల్ల వారికి ప్రభుత్వము వేరేసహాయము చేయవలసిన పరిస్థితులులేవు. కానీ, మళ్ళీ ముందు ఇట్లాంటివి జరుగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు పెట్టడము జరిగినది. పోలీసులు రాత్రి, పగలు, పని చేస్తున్నారు. ఎవ్వరో ఇంకా ఎక్కడో 'గార్ల' లో జరిగిందన్నారు - అది సరైందికాదు. అది false information అని మనవిచేస్తున్నాను.

re :— Removal of huts of the Houseless poor by the Police in Anantapur on 19-11-1970.

శ్రీ పి. సుబ్బయ్య :— అధ్యక్షా, అనంతపురము మునిసిపాలిటీలో, 500 మంది పేదలు ఇల్లు వేసుకొన్నారు. ఆ స్థలమును వారు ఆక్రమించుకొన్నది కాదు - అక్కడ

ఇప్పుడు ఉన్నటువంటి ఛైర్మన్ జ్వాలము అయ్యగారు అనే ఆయన ఆ ప్రాంతమువంతను layout వేసి plots చేసి, అందరికి ఇస్తానన్నాడు. ఆయన 15 రోజులలో చేస్తాననిచెప్పి రెండుమాసములైనను ఇవ్వకపోతే, పేదలు అంతా 500 పోయి, దాదాపు రు. 200/- 250 - ఖర్చు చేసుకొని పాకలు వేసుకొన్నారు. అక్కడ జాలం అయ్యగారు ఛైర్మన్‌గా కొత్త కాంగ్రెస్ తరపున ఎన్నిక అయినారు. ఇక్కడ M. L. A. కొత్త కాంగ్రెస్‌లో ఉన్నవారే. 500 మందిని వారు ప్రవేశపెట్టి వాళ్ళు పాకలు వేసుకొన్న తరువాత "బుల్డోజరు" తోటి నెట్టి వేయించారు. దానికి సహాయము జలగం వెంగళరావుగారి పోలీసులు - పోలీసులు పేదలకు రక్షణ ఇవ్వవపోగా, ఛైర్మన్ గుండాలకు, వత్తాసు ఇచ్చారు. పోలీసులు అచ్చట స్త్రీలను అవమానపరచారు, అది unbearable thing. వాళ్ళు అంతా ఇక్కడకు వచ్చారు. దానిమీద ముఖ్యమంత్రిగారు, మన పోలీసు మంత్రిగారు, ఏమి హామీఇచ్చారో గాని సమస్యాపరిష్కారము చేయకుండా దానిని అట్లాగే పెట్టుకొన్నారు. ఇప్పుడు అక్కడ వాళ్ళకు ఏమి న్యాయము జరుగలేదు. అక్కడ ఉండేటువంటి Bar Association ఒక తీర్మానాన్ని pass చేసింది. This Association strongly resents the attitude adopted by the Anantapur Municipality in demolishing the residential huts in old town Anantapur high-handedly and inhuman fashion without resorting to process of law. గుడిసెలు వేసుకొన్న తరువాత Madras encroachment Act క్రింద notice ఇవ్వాలి. Labour ను ఖాతరు చేయకుండా పేదలు వేసుకొన్న పాకలను బుల్డోజరుతో పోలీసువారి సహాయముతో నెట్టి వేసారు కాబట్టి వారికి ఆ స్థలమును "లీజ్" కు ఇచ్చి తరువాత వారికి పట్టాలుఇచ్చే పద్ధతిగా ప్రభుత్వము పూనుకోవాలి - ఆరకముగా అన్యాయమును వారు బాపుకోవాలని కోరుతున్నాను.

Sri J. Vengala Rao :— Sir, the Municipal Council Ananthapur' in its resolution No. 124 dated 7-7-1970 resolved to allot lands of the Municipality to poor people of that area. Sri I. Sadasivan and Sri Gurusanthappa, of C. P. I. taking advantage of this conspired with their partymen and some other persons, and formed themselves into an unlawful assembly with the common object, of committing criminal trespass into the Municipal lands bearing survey Nos. 2109 and 2110. They erected huts in the said land unauthorisedly. The Municipal Secretary informed the unauthorised occupants on 30-9-1970 and 23-10-1970 by beat of drums to vacate the said land unauthorisedly occupied by them. The Municipality sought the help of the Police as the encorachment turned into Land Grab Movement.

On a complaint by the Chairman, Municipal Council, Police registered a case on 12-11-1970 in Cr. No. 155/70 u/s 120-b, 147, 447 IPC read with 127 Cr. P. C. in Anantapur Ps. No. I. As the encroachers did not vacate the land in spite of the warning of the Municipality, the Municipal Secretary authorised the Building Inspector to get the encroachments removed with the assistance of the office staff under Police protection. On 16-11-1970, the Municipal Secretary gave a requisition for a Police bandobust to assist their officers in removing the huts. The Inspector of Police, Anantapur urban,

went with one section of Armed Reserve bandobust Party and local police.

The Inspector of Police, Anantapur urban, arrested on 16-11-1970 90 persons including Sri Sadasivan, Gurusanthappa, E S. Sarma etc. and 12women, They were produced before the Sub-Divisional Magistrate, Anantapur, who remanded only male members to custody. The women were released on bail on the same day. The remaining other accused absconded from the scene of offence.

The Inspector also arrested Prabhakar Reddy, Ramalinga Reddy, Rajamma, Parvathamma, B. Fatimma, M. Fatima Bee and 13 others u/s 151 Cr. P. C. to prevent serious breach of peace and they were however released on bail by the Sub-Divisional Magistrate, Anantapur, on 17-11-1970. The Building Inspector along with his staff removed encroachments on 16-11-1970 and 17-11-1970 under the Police protection, and police did not actually participate in the removal. It is reported by the Collector and District Magistrate that there were no untoward incidents.

The Municipal Officers and workers demolished some of the huts while hut dwellers themselves removed their own huts and carried their belongings including the materials in hired carts. The Policemen on duty did not participate in pulling down the hurs. The Inspector of police, Anantapur urban, Sub-Inspector of Police No. I Town P.S one R. S I. one Section of Armed Reserve with one A. R. S I. and local police were present at the site. The Deputy Superintendent of Police, Anantapur, was also present with the Police party at the scene, and he never allowed any Police constable or Head Constable to enter huts or assist the Municipal authorities in demolishing the huts.

A representation dated 25-11-1970 from A. P. Mahila Federation, Hyderabad, making allegations of ill-treatment by Police of the office-bearers of the Federation pulling down of huts and inhuman treatment of women was received. The Collector and District Magistrate, Anantapur, reported that no representation in this regard was received by him. The allegations against the Police are far from truth. The Deputy Superintendent of Police, Anantapur, was personally present till about 10 P.M. at the site supervising the Police bandobust and that no one had come forward or lodged any complaint about harassment or ill-treatment of women. The Collector of the District has also not received any petition or representation regarding any police excess or harassment.

శ్రీ పి హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— ఈ ప్రభుత్వోద్యోగుల యొక్క ఈ కథనము అంతా చక్కగా ఉందని వారి సమాధానమువల్ల స్పష్టము అవుతున్నది. unlawful assembly గా గుడిసెలు వేసారని. ఇల్లుకట్టడము, గుడిసెలు వేయడము, బావులు త్రవ్వడము, ఒకగంటలో, రెండుగంటలలో జరిగేవనా? కొంతకాలముగా గుడిసెలు వేసుకొన్న పేదలు అంతా, సురక్షితముగా ఉన్నతరువాత వాళ్ళు రాజకీయ కక్షలతో తొం

గించాలని పోలీసువారి సహాయముతో, ప్రభుత్వము సహాయముతో చేసినపని- unlawful assembly ను పాటించినట్లయితే సంవత్సరములు పిదప ఎందుకని పాటించాలి? ఎందుకని వాళ్లను వారించలేదు? అలా వారించకుండా గుడిసెలు వేసుకొన్న తరువాత, రాజకీయ కక్షలతో, భూమి ఆక్రమణ సంబంధమని పేరుపెట్టి ప్రభుత్వము ఈవిధముగా, నిర్దాక్షిణ్యముగా ఇట్లా చేయటము ఎంతవరకు న్యాయము. ఇళ్ళస్థలములుగానీ, బంజరుభూములుగానీ, అవసరముకొద్దీ, చట్టమునకు వ్యతిరేకముగా కట్ట, ఆక్రమణ అనేటువంటి సందర్భములలో ప్రభుత్వము న్యాయముచేసి వాళ్ళకు పట్టాలు ఇచ్చేట్లు చూడాలి. అనంతపురము ఇళ్ళస్థలములు ఆక్రమించుకొని, గుడిసెలు వేసుకొన్నవాళ్లను కొన్ని వారాలుపాటు కబ్జాలో ఉంచడము ఇది చాలా అన్యాయము. ఇది క్షమతవ్యముకాదు. దయచేసి ప్రభుత్వము వెంటనే వాళ్ళ స్థలములను వాళ్ళకు ఇప్పించి మళ్లీ గుడిసెలు వేసుకొనుటకు తోడ్పడాలని మనవి చేస్తున్నాను. ఇందులో రాజకీయ ఉద్దేశ్యములను పెట్టుకొని, గ్రూప్ కక్షలతో వ్యవహరిస్తే ప్రజాస్వామ్యమునకు న్యాయము జరుగదని మనవి చేస్తున్నాను. అధికారులు స్థానిక రాజకీయములపైన ఆధారపడితే ఇక దేశపరిపాలన జరుగదు. ఇప్పుడు మంత్రియైనగాని సరియైన మార్గాన్ని చూపించి తమ అధికారాన్ని కంట్రోల్‌లో పెడితే తప్ప ప్రజాస్వామ్యం నడువదు. కాబట్టి మంత్రిగారు సీరియస్‌గా దానిని ఆలోచించి యీ సమస్యను పేదప్రజలకు అనుకూలంగా, తిరిగి వాళ్లస్థలాలను వాళ్లకు యిప్పించవలనని కోరుచున్నాను.

డిప్యూటి స్పీకర్ :— మీరేమైనా అసలు విషయం హోమ్ మినిస్టర్‌తో ఏమైనా క్లారిఫికేషన్ కావాలంటే చేయండి.

శ్రీ పి. సుబ్బయ్య :— అసలు విషయం ఏమంటే, హోమ్‌లెస్ పెరసన్స్ వాళ్ళ దగ్గర నుంచి 3 వేల ఆప్లికేషన్స్‌దాకా రిసీవ్‌చేశారు. ఇవన్నీ మునిసిపాలిటీస్‌లో ఇంక్లూడ్ అయినాయి. అందులో కమ్యూనిస్టులు ఉన్నారు, ఓల్డ్ కాంగ్రెసు ఉన్నారు, జనసంఘం ఉన్నారు. అందరూ ఉన్నారు. మునిసిపల్ కౌన్సిలర్స్‌తో అప్పుడు 3 వేలు అప్లికేషన్స్ స్క్రూటినీ చేసి ఎవరికైతే హట్స్ లేవో 600 అప్లికేషన్స్ రిజక్టుచేసారు. మరి ప్లాట్స్ వేశారు, లాట్స్ వేశారు. అప్పుడు కనుక్కున్నారు మన రైట్ కమ్యూనిస్ట్స్. ఎందుకంటే వాళ్ళకు 67 సం. లో 4 వందల వోట్లు వచ్చినాయి. నేను ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే, వాళ్ళు రాజకీయ ఉద్దేశాలతో చేసినారు అంటే నేను ఈ రెండు విషయములు అదేదో 6 వందల అప్లికేషన్స్ చేస్తే 3 వేల అప్లికేషన్స్‌లో 6 వందలు అప్లికేషన్స్‌వస్తే ఎంతోమంది డిజపాయింట్‌మెంట్ అయినారు. అటువంటివారిని అందరినీ ప్రోగుచేసుకొని, హట్స్ అన్నీవేసి అమాయకులను రెచ్చగొట్టి - మరి మేము మీ వెనకఉన్నాము, ఎవరు ఆ మున్సిపల్ ఛైర్మన్- మేము డిసైడ్ చేసేది, అని రాజకీయ ఉద్దేశం మనస్సులో పెట్టుకొని అమాయకులను రెచ్చగొట్టింది వారుకాని, మేముకాదు. చట్టం తెలసికూడా చట్టం తిరస్కరించి అమాయకులను రెచ్చగొట్టి వేసుకోండి. మీరు.... (Many members rose) ఎవరు యీహట్స్ వేయించిన వారు, ఈ హట్స్ వేసిందిమీరా, మేమా ? మన మిత్రులు, ఇది ఒకనాడు జరిగినది కాదు. పదిరోజులు నుంచి హట్స్‌వేస్తూ బావులు త్రవ్వుతూ మేమే అధికారులమని చెప్పి చేసిన విషయం. ఇంకా ప్రభుత్వం యాక్షన్ తీసుకోనందుకు.... (Many members rose.)

Mr. Deputy Speaker :—House is adjourned for 2 minutes

శ్రీ పి. సుబ్బయ్య :—ట్రెజరీస్ బెంచెస్‌లో కన్సరెంచ్‌వారు- నా నియోజకవర్గం, నేను కొన్ని క్లారిఫికేషన్స్ యిస్తానని స్పీకర్ పర్మిషన్ తీసుకున్న తర్వాత వాళ్ళుచెప్పడం సహజమే, దానికి విరుద్ధంగా మరల లేచి యిదికాదు, యిది పొలిటికల్ యాస్పెక్ట్ అని వాళ్ళు లేవడంలో....వారి సభ్యులకు opportunity వస్తుంది.

( Many Members rose )

Mr. Deputy Speaker :— No, No, Therefore this is not a new thing.

( Many Members rose )

Mr. Deputy Speaker :— I am helpless, carry on. The house is adjourned tll 12-10 P. M.

The House re-assembled at 12-10 p. m.

(MR. DEPUTY SPEAKER IN THE CHAIR)

(Shri A. Venkata Reddy rose.)

శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, దయచేసి ఒక నిమిషం ఇవ్వండి. 500 గుడిసెలు పీకివేసిన తర్వాత వారు ఎవరు మాట్లాడటానికి ?

Mr. Deputy Speaker :— I am not going to hear you. We shall go to the next item.

(Interruptions)

Sri Ch. Rajeswara Rao :— I am not going to discuss any matter. I shall only clarify.

(Interruptions)

Mr. Deputy Speaker :— I cannot allow.

Sri Ch. Rajeswara Rao :— In all fairness I must be allowed to clarify. You have permitted me.

(Interruptions)

Sri B. Ratnasabhapathi :— Point of Order, you have allowed a Member to cast aspertions on a Party and it is in the fitness of things to give others to clarify.

(Interruptions)

Mr. Deputy Speaker :— If members do not hear me I shall have to adjourn the House again.

Sri B. Ratnasabhapathy :— No such extreme step is necessary. In all humility we are here to obey you, but when certain remarks have been made against the Communist Party of India they have to be clarified. If they are not allowed to clarify, they will go unrebutted......

Mr. Deputy Speaker :— It is not governed by any rules. There is no point of order.

(Interruptions)

శ్రీ మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఈ సభలో ఇది యీదినమే జరిగిన విషయము కాదు. ట్రెజరీ బెంచీల నుండి మెంబర్స్ మాట్లాడినపుడు — పొలిటికల్ వ్యూస్ ఉన్నవని, పొలిటికల్ యాస్పెక్ట్ అని అపోజిషన్ సభ్యులు చెప్పటము....Please listen to me. When political aspersions are made there is political aspect in it.

శ్రీ పి. వి. కె. రావు :— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

(Interruptions)

Mr. Deputy Speaker :— When members of the Opposition rise, the members on the Treasary Benches rise; and when the members on the Treasury Benches rise, the Opposition members rise.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, ట్రెజరీ బెంచెస్ నుండి ఒక గౌ. సభ్యులు కొన్ని సమస్యలు లేవనెత్తినపుడు- దానిని గురించి నేను కొంత క్లారిఫై చేయ వలసిఉంటుంది.

Mr. Deputy Speaker :— When the member completes, I told you I would allow an opportunity, but none of you yielded

(Interruptions)

శ్రీ బి. నరసింహారెడ్డి :— అధ్యక్షా, కాల్ ఎటెన్షన్ నోటీసు ఇచ్చిన సభ్యులు మాట్లాడిన తర్వాత దానికి సంబంధించిన మంత్రిగారు సమాధానం ఇవ్వవలసి ఉంటుంది. ఆ నియోజకవర్గానికి చెందిన మెంబర్ సమాధానం ఇవ్వటము ఆర్డరా ? అది సందర్భమా ? ఆ నియోజకవర్గం సభ్యులు కొత్త సమస్యలు సృష్టించి చెప్పటం సందర్భమా? నోటీసు ఇచ్చిన మెంబర్స్‌కు మాట్లాడటానికి అవకాశం ఇవ్వకపోవటం సమంజసమేనా ?

(Interruptions)

Mr. Deputy Speaker :— This will not end.

(Interruptions)

Sri Ch. Rajeswara Rao :— Mr. Speaker, Sir, On a personal explanation .. నాకు అవకాశం ఇస్తే సరిపోతుందికదా ?

Mr. Deputy Speaker :— Mr. Rajeswararao seems to be bent upon having an opportunity...

Sri Ch. Rajeswara Rao :— Under your Chairmanship I must have...

Mr. Deputy Speaker ;— I never expected it. We have all along been accomodative and co-operative...

Sri Ch. Rajeswara Rao :— I never imagined that such a situation would arise. I must have a say. They had levelled certain

charges. The Speaker of this August House will be Speaker in the real sense of the term. I hope the Deputy Speaker will rise to the occasion and give me an opportunity,

(Interruptions)

Sri N. Ramachandra Reddy :— What is lost in giving an opportunity to him ?

(Mr. Speaker in the Chair)

Sri Ch. Rajeswara Rao :— On a point of submission... అధ్యక్షా, రూలు 74 క్రింద మోషన్ ఇచ్చిన వారిలో నేను, పూల సుబ్బయ్యగారు ఉన్నాము. ఆ మోషన్‌పైన సుబ్బయ్యగారు మాట్లాడారు. సుబ్బయ్యగారి తర్వాత నేను మాట్లాడలేదు. అనంతపురంలో కొన్ని వందల గుడిసెలు పీకివేసిన సంఘటనలు-అందులో పోలీసులుకూడ పురోగమిస్తున్నారు అనే విషయంపైన ఆ మోషన్‌ఉంది. దానిపైన మంత్రిగారు సుదీర్ఘమైన స్టేటుమెంట్ చదివారు. దానిపైన నేను డిప్యూటీ స్పీకర్‌గారి పర్మిషన్‌తో - క్లారిఫికేషన్, ఎక్స్‌ప్లనేషన్‌అడిగాను.మన సాంప్రదాయ పద్ధతిలో-అక్కడితో అయిపోతుందిఅనుకొన్నాము. కాని దానిపైన అక్కడి శాసనసభ్యులకు మాట్లాడటానికి అవకాశం ఇచ్చారు. వారి ఉపన్యాసంలో అక్కడ భారత కమ్యూనిస్టుపార్టీ ఇంకేవో రాజకీయ దురుద్దేశ్యాలతో ఏవో చేసినారని, మేము అక్కడ అక్రమాలు చేసినామని చెప్పినపుడు మధ్యలో నేనులేచి - నాకు క్లారిఫికేషన్ ఇవ్వటానికి అవకాశం ఇవ్వమన్నాను.

Mr. Speaker :—If I have been following the proceedings correctly, the trouble arose because Mr. Poola Subbayya attributed political motives and made certain allegations.

Sri Ch. Rajeswara Rao :— Not allegations.

Mr. Speaker :— Allegations in the sense that he spoke about women, etc., etc. Whatever that may be, I am afraid we are not following the procedure or criteria laid down under Rule 74. Once a Member makes a statement and the Minister replies that is the end of it. There is no scope for any body to get up and put questions or ask for clarifications or make speeches, as the Rules stand. Even in regard to a matter of clarification, if there is any matter of clarification, the hon. Member can ask and the hon. Minister would reply. But unfortunately, what has been happenning in this House is immediately agter the Minister makes a statement, several members go on puttng questions and the Minister ir made to answer. It is not a correct procedure. In this particular case after the Minister made a Statement, some hon. member from Anantapur District seems to have made a statement. The Deputy Speaker who was in the Chair was trying to control him. Inspite of that he would not heed to the Deputy Speaker and went on speaking which again is not correct, I do not say what he did is a correct thing.

But unfortunately this has been happenning every day. I would appeal to the hon. members that as far as possible to avoid it because I am admitting so many call attention notices. Unless you co-operate with me, I wan't de able to dispose of all these.

Sri N. Ramachandra Reddy :— If the Minister's statement does not cover all the points raised, it is only by these supplementaries...

Mr. Speaker :— Because Mr. Subbaiah made some allegations the member said these are not correct.

Sri N. Ramachandra Reddy :— Not only this, Sir. About other statements also if the Ministers' statements cover all the points, there is no scope for supplementaries.

Sri P. Subbaiah :— I have made no allegations.

Mr. Speaker :- Whatever it is, if a member feels that another member has made an incorrect or false allegation, he can bring it to the notice of the Chair. There is an end of it. No member can have the right to make a speech again under Rule 74. Let us stop with it. There is an end of it. As far as this case is concerned, if he has made any unwarranted allegations, under the Rules, I will see it is expunged from the records.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— తమరు శెలవిచ్చిన తరువాత నేను ఎవరికి సమాధానం చెప్పడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోదలచుకోలేదు. ఒక్కటే మనవి చేస్తున్నాను. అనంతపురంలో వేలాదిమంది పేదప్రజలు గుడిసెలువేసుకొని బావులు త్రవ్వుకొని గృహాలలో నివశించిన తరువాత కొన్నివారాల తరువాత-ఆవిధంగా అనేక కారణాలు చెప్పవచ్చు; కమ్యూనిస్టుపార్టీ పేదప్రజలను ఉపయోగించుకొని అమాయకులను రెచ్చగొట్టి అనే పదాలు ఎన్నిఅయినా ఉపయోగించుకోవచ్చు - ఎవరు పేదప్రజల అమాయకత్వాన్ని ఉపయోగించుకొని దేశంలో తమ స్వార్థాలకొరకు పాకులాడుతున్నారో, పేద ప్రజలను అణచివారేస్తున్నారో నేను ప్రత్యేకించి చర్వితచరణంగా చెప్పనక్కరలేదు. ఆ సమస్యలన్నీ రాజకీయోద్యమాలలో మనం చూసుకుంటూనే ఉన్నాము. అనంతపురంలో కొన్ని వందల మంది పేదప్రజలు గృహాలు నిర్మించుకుంటే వాటిని పీకివేయడానికి ప్రభుత్వం తోడ్పడం, పోలీసు తోడ్పడం గర్హనీయమని యిప్పటికైనా ప్రభుత్వం తిరిగి వారికి ఈ అవకాశాలు కల్పించాలని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :— There are still 7 more notices. I have got one hour five mintues. I would request the members to be very brief in making their speeches and similarly the concerned Ministers also. I do not want them to read the statements. I want them to give a summary of them.

re :— Alleged raid by C. P. I. workers and goondas in Kurumedu village on 6-12-70.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునుగోడు) :— అధ్యక్షా, దేవరకొండ తాలూకాలో కురుమేడు గ్రామంలో 6 వ తారీఖునాడు కమ్యూనిస్టు నాయకులు అనుకొనబడే భూస్వాములు

పట్వారి పోలీసు పటేల్ యింకా మిగతా కొంతమంది చుట్టుప్రక్కల గ్రామ భూస్వాములు కొంతమంది గుండాలను తీసుకొని ఆ గ్రామంపైన మూడుసార్లు దాడిచేసినారు. అంతకంటె ముందు నాలుగైదు రోజులనుంచి ఆ గ్రామంపైన దాడిచేయాలని ప్రయత్నంచేస్తూ వచ్చినారు. అందుకే రైతులుకూడ కొంతమంది జమఅయి దానిని ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నారు. నాలుగవ తారీఖునాడు విపరీతంగా తప్పత్రాగి ఈ నాయకుల అధ్వర్యంలో వారంతా ఆ గ్రామంపైన దాడిచేసినారు. ఆగ్రామంలో ప్రజలు ఎదుర్కొనడానికి ప్రయత్నం చేసినారు గాని జనసమూహం క్రింద వారు ఆగలేక వారంతా దెబ్బలుతిని పడిపోయినారు. ఆతరువాత ఆగ్రామంలో హరిజనుల యిండ్లలోజొరబడి యిండ్లన్నీదోచుకొని తలుపులన్నీ విరుగగొట్టి త్రోవలో కనబడ్డ ప్రతి యింటిముందు సామానంతా కూలవేసి యిచ్చా రీతిగా మూడుసార్లు, నాలుగుగంటలకు ఒకసారి, 6 గంటల కొకసారి, రాత్రి 9 గంటల కొకమారు మొత్తం గ్రామం అంతా దోచినారు. ఆ యిండ్లలో ఉన్నటువంటి పిల్లలను, స్త్రీలను దెబ్బలు కొట్టినారు. 12 మందికి తీవ్రంగా గాయాలు తగిలినాయి. నల్లగొండ హాస్పటల్‌లో వారిని చేర్చడం జరిగింది. 6 వ తారీఖునాడు మొత్తం యిన్‌సిడెంట్ జరిగింది. ఆ గ్రామంలో ఉన్న ప్రజలంతా పిల్లలు, పెద్దలు, స్త్రీలు ఆ రాత్రే గ్రామాన్ని విడిచి వెళ్ళిపోవడం జరిగింది. దెబ్బలు తిన్నవారు తప్పించి. ఈ కమ్యూనిస్టు నాయకులు అంతా 7 వ తారీఖున మీరు పోలీసుకు రిపోర్ట్ యిచ్చినట్లు ఉంటే, లేకుంటే ఈ కేసులో సాక్ష్యం యిచ్చినట్లు ఉంటే మీ అందరిని విపరీతంగా కొట్టడం జరుగుతుందని వారందరిని భయపెట్టడం జరిగింది. 7 వ తారీఖు రాత్రికిగాని పోలీసు రావడం జరగలేదు. ఈ విలేజ్ మెయిన్‌రోడ్ పైనఉన్నా, గాని పోలీస్‌స్టేషన్‌కు చాలదూరంలో ఉండడంవల్ల ఆ గ్రామం నుంచి ఎవరిని పోకుండా చేయడంవల్ల పోలీసువారికికూడ రిపోర్ట్‌అందడానికి అవకాశం లేకపోయింది. అదేకాకుండా యింకా రెండు మూడు గ్రామాలపైన దాడిచేసి వారిమేకలను ఎత్తుకొనిపోవడం, రాసులన్నీ తగలబెట్టడం, దెబ్బలు కొట్టడం యిదంతా సాగిస్తూ వచ్చినారు. దాదాపు 15 గ్రామాలలో తీవ్ర దుర్మార్గకాండ చేస్తున్నారు. ముఖ్యంగా ఆ గ్రామంలో హరిజనులపైన దాడిచేసిన పరిస్థితిచూస్తే చాల హృదయవిదారకంగా యున్నది. నిన్న మా పంచాయితి సమితి అధ్యక్షులు, యింకా చుట్టుప్రక్కల గ్రామాల పంచాయితి మెంబర్స్ అందరముపోయి చూచినాము. వారియొక్క కుండలన్నీ పగలగొట్టినారు. పెట్టెలన్నీ చూచి 100, 200 రూపాయలు హరిజనుల దగ్గర ఉన్నవన్నీ దోచుకొని పోయినారు. గింజలన్నీ దోచుకొని పోయినారు. చాల విపరీతమైన పరిస్థితి యున్నది. మీ ద్వారా ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాము, ఆ చుట్టుప్రక్కల గ్రామాలలో పోలీసు బందోబస్తు గట్టిగాచేసి, కమ్యూనిస్టు భూస్వాములు అనే దుండగులను ఎదుర్కొనుటకు పోలీసు ప్రయత్నం చేయవలసిందని, అదనపు పోలీసు బలగాన్ని పంపించి శాంతిభద్రతలు కాపాడవలసిందిగా కోరుతున్నాము.

శ్రీ జె. వెంగళరావు :— అధ్యక్షా, దేవరకొండ తాలూకా కురిమేడు అనే గ్రామంలో జరిగిన సంఘటన. కమ్యూనిస్టుపార్టీ సి. పి. ఐ. వారికి కాంగ్రెస్ వర్కర్స్‌తో ఘర్షణ. 12 ఎకరాల బంచరాయి విషయంలో తగాదావచ్చి దానిసందర్భంలో కొట్లాట జరగడం, వారు వీరు తీవ్రంగా కొట్టుకోవడం దానిలో అయిదుగురు కాంగ్రెస్‌కు చెందిన వారు, నలుగురు కమ్యూనిస్టుపార్టీకి చెందినవారికి దెబ్బలు తగిలినాయి. పోలీసు డిపార్ట్

మెంట్ 10 కేసులు రిజిస్టర్‌చేసి అందరిమీద యాక్షన్ తీసుకోవడం జరిగింది. అప్పుడే అరమ్‌డ్ బందోబస్తుకూడ పికెట్ పెట్టబడింది. పోలీసు చాల తీవ్రమైనచర్య తీసుకుంటుంది. నేను కూడ 13 వ తారీఖు స్వయంగా ఆ ప్రాంతానికి వెళ్ళి చూసి పోలీసు కట్టుదిట్టంగా ఏ రాజకీయపార్టీకి చెందినా ఎవరు తప్పుచేస్తే వారిమీద కఠినమైనచర్య తీసుకోడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :— చుట్టుప్రక్కల గ్రామాలమీద వచ్చి కొట్టారా లేదా ?

శ్రీ జె. వెంగళరావు :— చుట్టు ప్రక్కల గ్రామాలమీదకు కూడ వచ్చారు. కొట్టారు.

re :— Attack by Sri Yerra Jaggaiah, Sri Bhadrappa and 20 other goondas on the ryots in Kurumed village in Devarakonda taluk on 6-12-70.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, ఈ కురిమేడు గ్రామంలో - యింతకు ముందు వచ్చిన కాలెటన్‌షన్ విషయంకూడా దీనికి సంబంధించిందే అయినప్పటికి- అక్కడ యీ పరిణామానికి పూర్వం గత మాసములో అలపాల్‌రెడ్డి అనే పెద్దభూస్వామి అక్కడ కొన్నివేల ఏకరాల బంజరుభూమిని ఆక్రమించుకున్నటువంటి వారి భూములను అక్కడి పేదప్రజలు తిరిగి ఆక్రమించుకుని, స్వాధీనంచేసుకుని, ఖబ్జా పెట్టుకుని వ్యవసాయం చేసుకొంటున్న విషయం మంత్రిగారికి, ప్రభుత్వానికి తెలుసు. ఆ కార్యక్రమంలో విజయం సాధించిన పేదప్రజలను తిరిగి అణచివేయడానికి, వారిలో భయభ్రాంతులు కల్పించడానికి కురిమేడుగ్రామ ప్రజలపై దాడిచేయడానికి, అయ్యవారిపల్లి నుంచి రైతులు యీ కురిమేడు గ్రామానికి, ఆ హామ్లెట్ నుంచి వస్తూవుంటే, దారిలో యీదుర్మార్గులు కొంతమంది కలిసి- అందులో కాంగ్రెసు కార్యకర్తల ప్రోత్సాహం, ప్రత్యక్ష సహాయంతో వీరందరూ కలిసి, యీ సామాన్య రైతాంగంపై దాడి చేశారు. 20 మంది దాడిచేశారు. దాడి చేయించిన వారిలో ఎర్రి జగ్గయ్య, భద్రప్ప, వీరి నాయకత్వంలో ఇరవైమంది దౌర్జన్యపరులు దాడి చేయడం ఫలితంగా కృష్ణారెడ్డి అనే వ్యక్తికి తలపగిలినది, పాపిరెడ్డి అనే వ్యక్తికి పన్ను విరిగిపోయినది. ఈవిధంగా చాలామంది గాయపడ్డారు. గాయపడిన తరువాత, వారు ఆత్మరక్షణ చేసుకుంటూ ఆ గ్రామంలో వారు తమయొక్క కార్యకలాపాలు సాగిస్తూవున్నారు. గ్రామంలో ప్రతి చిన్నసమస్యను పెద్దసమస్యగా సృష్టించి, గ్రామ ప్రజలను భయభ్రాంతులను చేసి. బెదిరించడానికి ఖామునా ఆదేపనిగా యీవారం రోజులనుంచి కార్యక్రమాన్ని కేంద్రీకరించింది. వారికి ప్రత్యక్షసహాయం యిస్తున్నవారు అక్కడి సబ్-ఇనస్పెక్టర్; నిన్నగాక, మొన్న రాత్రిపూట పదిహేనుమంది అమాయకులైన రైతులను అరెస్టుచేసి తీసికెళ్ళి చిత్రహింసలు పెడుతున్నారు. భోజనం పెట్టడంలేదు. బయటకు పోనివ్వడంలేదు. అనేక బాధలు కలిగిస్తున్నారు. గ్రామాన్నంతా టెర్రరైజ్‌చేసి, యీవిధంగా తిరిగి లోబరచుకుని, తమయొక్క పెత్తందారీతనాన్ని బలపరచుకోవాలిని అక్కడ భూస్వాములు కుట్రతో, కాంగ్రెసుపార్టీ కార్యకర్తల ప్రత్యక్ష తోడ్పాడుతో, ప్రభుత్వంయొక్క పోలీసుల ప్రత్యక్ష

విర్దుష్టమైన సహాయంతో యీకార్యక్రమం అక్కడ సాగిస్తున్నారు. ఈవిధంగాచేస్తూ, ఏదో, కమ్యూనిస్టులని, అక్కడ భూఆక్రమణ జరిగిందని చెప్పి, యీవిధమైన రాజకీయ ఉద్దేశాలకు దారితీసే పద్ధతి అయితే దేశంలో సమస్యలు పరిష్కారంకావని, ప్రజలకు న్యాయం జరగదని చెబుతున్నాను. ఏదోఒక దశలో రాజకీయభేదాభిప్రాయాలు వచ్చినప్పటికి, కక్షలు వచ్చినప్పటికి, తిరిగి సమస్య పరిష్కారంఅవుతూ, ఒక స్థాయికి వచ్చినతరువాత అయినా, మనం ప్రజలయొక్క సమస్యగా దానిని ఆలోచించకపోతే సమస్యలు పరిష్కారంకావు; కాబట్టి, మంత్రిగారు ఖచ్చితమైన చర్యలు తీసుకుని, ఎవరెవరు దీనికి బాధ్యులో, వారిపైన కేసులుపెట్టి, అక్కడ ప్రజలకు రక్షణ కల్పించాలని, లేకపోతే పరిస్థితులు రోజురోజుకూ తీవ్రంగా దిగజారిపోయే ప్రమాదంవున్నది కాబట్టి, మంత్రిగారు తక్షణచర్య తీసుకోవాలని మనవిజేస్తున్నాను.

శ్రీ జె. వెంగళరావు :— అధ్యక్షా, నేను ఇందాక కాలెటన్షన్కు జవాబు చెప్పినట్లుగా, అక్కడ ఏ రాజకీయపార్టీకి చెందినవారైనా, అరాచకం సృష్టించి ఎవరు దౌర్జన్యం చేసినా, వారందరిపై నిష్పక్షపాతంగా కేసులు పెట్టబడతాయి. ఇప్పటికి పదికేసులు పెట్టబడ్డాయి. ఇప్పుడు వారు చెప్పినట్లుగా, ఇక్కడ కాంగ్రెసువారు కొంతమంది కమ్యూనిస్టులను కొట్టారు; కమ్యూనిస్టు పార్టీవారు, కొంతమంది చుట్టుప్రక్కల గ్రామాలనుండి యాభైమందిని తీసుకొచ్చి, కాంగ్రెసువారి, హరిజనుల ఇళ్ళను దోయడం, యీ రెండు సంఘటనలు జరిగాయి. ఇద్దరిపై కేసుపెట్టడం జరిగింది. నేను ఇందాక చెప్పినట్లుగా పుల్ బందోబస్తు పెట్టడం జరిగింది. నేను పదమూడవ తారీఖున అక్కడికి స్వయంగా వెళుతున్నాను. ఎవరిపైన అయినప్పటికి, నిష్పక్షపాతంగా, న్యాయంగా, చర్యతీసుకోవడం జరుగుతుందని మనవిజేస్తున్నాను.

re : Alleged murder of a Petty merchant of Kurimidda on 2-8-70

శ్రీ బి. నరసింహారెడ్డి :— అధ్యక్షా, నేను దీనిపై దీర్ఘంగా ఉపన్యసించవలసిన పనిలేదు. ఇక్కడ చెప్పవలసిన విషయమల్లా ఒక్కటే. దాదాపు మూడుమాసాల క్రిందట వీరబ్రహ్మరాములు అని ఇబ్రహీంపట్నం తాలూకాలో, కురిమిద్ద అనే గ్రామంలో ఒక చిన్న వర్తకుడు, అతన్ని హత్య చేయడం జరిగింది. ఇంతవరకూ ఆ హంతకులను పట్టుకుని తగిన చర్య తీసుకోవడం జరగలేదు. ఇంతకుపూర్వం పింగాళం అనే గ్రామంలో ఒక హరిజనుణ్ణి హత్య చేయడం జరిగింది. కప్పపాడు అనే గ్రామంలో ఒకరిని హత్య చేయడం జరిగింది. గత సంవత్సరం ఆరుట్ల గ్రామంలో యిద్దరిని హత్యచేయడం జరిగింది. వరుసగా యిట్లా హత్యలు జరుగుతూవుంటే, యిదేదో యాక్సిడెంట్‌గా జరగడంకాదు, ఇక్కడి పెత్తందార్లు తమకు ఎదురు తిరిగిన వారిపైన, తమ ప్రయోజనాలకు ఎదురుతిరిగిన వారిపైన హత్యాకాండ సాగిస్తున్నారు. వీరిపైన యింతవరకూ ఎలాంటి చర్య తీసుకోకపోవడం- ముఖ్యంగా, పాలకవర్గ పార్టీకి సంబంధించిన నాయకులు స్వయంగా కొన్ని గుంపులను ఏర్పాటుచేసి యీ హత్యలకు ప్రోద్బలం యిస్తున్నారు. దానివలననే యిదంతా జరుగుతున్నది. పోలీసులు కూడా చర్య తీసుకోకపోవడానికి కారణం, పాలకవర్గపార్టీ యీ హత్యలకు ప్రోద్బలం యిస్తూవున్నందువలననే. ఇప్పుడు హోం మినిష్టర్‌గారు హంతక

దళాలనువేసి, నిర్మూలిస్తామని చెబుతున్నారు. కాని, తమ పార్టీవారు ప్రోద్బలం చేస్తున్న సందర్భంగా, వారిపై, తగిన చర్యలు తీసుకోకపోతే మాత్రం శాంతిభద్రతలు అనేవి వుండ వనేది గమనించాలని, దీని సీరియస్‌నెస్‌ను గమనించాలని కోరుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :— అధ్యక్షా, ఇప్పుడు శ్రీ నరసింహారెడ్డిగారు తీసుకొచ్చిన కాలెటన్‌షన్ మోషన్ సందర్భంలో- ఈ ఒకటి రెండు హత్యలు ఏవయితే జరిగాయో, వాటికి, రాజకీయాలుగాని, పార్టీలుగాని- అధికారపార్టీగాని, అనధికార పార్టీతోగాని ఏమి సంబంధంలేదు. వారు చెప్పినట్లుగా- ఈ వీరబ్రహ్మరాములు అనేవారిని మర్డర్ చేశారు. ఎవరో, మామూలుగా దొంగతనానికి వచ్చి, వస్తువులు ఎత్తుకుపోతూ, ఆ సందర్భంలో ఆయనను చంపడం జరిగింది. అదంతా ఇన్వెస్టిగేషన్‌లో వున్నది. కేసంతా ఇన్వెస్టిగేట్ చేస్తున్నారు. కల్‌ప్రిట్స్ యింకా దొరకలేదు.

శ్రీ బి. నరసింహారెడ్డి :— కల్‌ప్రిట్స్ దొరకలేదా? కల్‌ప్రిట్స్ నిర్ణయం కాలేదా?

శ్రీ జె. వెంగళరావు :— కేసు సెకెండ్‌న జరిగింది. కేసు రిజిష్టర్ అయినది కూడా అదేరోజున. దానిలో సి. ఐ. డి. ఇన్వెస్టిగేషన్ కూడా ఆర్డర్ అయింది. ఇంతవరకు కల్‌ప్రిట్స్ ట్రేస్ కాలేదు. రెండవ కేసులో- యింకా ఏమి డిటెక్ట్ కాలేదు. సింగారం విలేజ్‌లో ఎవరయితే- బూర్ల పిచ్చయ్య- ఎవరయితే చనిపోయారో, ఆ కేసు చార్జిషీట్ అయింది. కోర్టు కన్‌విక్షన్ కూడా దొరికినది దానిలో. వారు చెప్పినదానిలో అది కూడా కరెక్టు కాదు. మిగతా దానిలో, ఇన్సిడెంట్స్ ఎక్కడ జరిగినా, పోలీసు యిమీడియేట్‌గా యాక్షన్ తీసుకున్నది. ఎవరు చనిపోయినా, దానికి రాజకీయాలు ముడిపెట్టడం మంచిది కాదు. ఎక్కడ జరిగినప్పటికి, పోలీసు యిమిడియేట్‌గా యాక్షన్ తీసుకుంటున్నది.

శ్రీ బి. నరసింహారెడ్డి :— ఆ వర్తకుని హత్యకు సంబంధించి యింతవరకూ నేరస్థులు దొరకలేదంటే....

మిస్టర్ స్పీకర్ :— ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నదని చెప్పారు.

శ్రీ బి. నరసింహారెడ్డి :— నాలుగు నెలలక్రిందట హత్య జరిగితే, యింతవరకూ హంతకుడు దొరకలేదనడం....

మిస్టర్ స్పీకర్ :— ఇంకా విచారణ చేస్తున్నారని చెప్పారు.

శ్రీ బి. నరసింహారెడ్డి :— అక్కడి భూస్వాములే స్వయంగా పూనుకుని చేయించినది. అసలు నేరస్థులు ఇంటి వెనకనే వుండగా, ఎక్కడనో....

మిస్టర్ స్పీకర్ :— ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నదని చెప్పారు.

re :— Death of a prisoner in Chittoor Sub-jail on 1-12-70.

Sri G. Sivaiah (Puttur) :— Mr. Speaker Sir, the police and the jail authorities opened fire on prisoners on 1-12-1970 at Chittoor Special Jail resulting in one death of one Sri Narayana Reddy. Not only that. The police also charged with their boynets and three people have received boynet injuries inside the Special Jail. My

submission is this. The Government has imprisoned certain persons inside the Special Jail as under-trial prisoners. They have filed preliminary charge-sheets. These cases are going on for the last one year. As under-trial prisoners they have been kept for more than one year in that Special Jail without proper amenities. I have interviewed the prisoners both at the Special Jail and also at the Court-premises. They told me that they are not supplied food that could be given to them even under the rules. They also told me that the blankets supplied to them are wrose and contains germs with which they could not sleep. In such horrible conditions they are undergoing trouble. For the last six months they are demanding the Jail authorities to give them proper food that could be allowed under the rules, which the Jail authorities are not giving. On 1-12-70, I was told that all the 9 prisoners who are detained in the Sub-jail as under—trial prisoners demanded the Jail authorities to give them proper food atleast on that Ramzan day. The Jail authorities refused. When they refused, the prisoners said, that would not like to take food. All the nine prisoners who are called as Naxlite communists refused to take food till evening. In the evening, the Police authorities and the jail authorities came and tried to push them inside the jail. The intention of the prisoneres was only to draw the attention of the higher authorities about the horrible conditions existing in the jail. Later, these prisoners seemed to have demanded that they would like to meet the Jail Superintendent so that they could express their views. In this specific jail, it is the District Medical Officer who is in charge of this jail. If it is under the Judicial officials normally we can get better facilities. Since it is under the District Medical Officer they are not getting proper facilities In these circumstances where is the need for the police to open fire? Now, they may say that the prisoners tried to escape and they have threatend. That is not true Now you have imprisoned them for the last one year keeping them as under-trial prisoners. The police have not filed final charge-sheets and they have not taken necessary steps to complete the trial and they have kept them in jail and refusing to give them proper food that is permissible under rules. They have charged them with baynets and killed one person. This is a very serious thing, and I would like to represent to you for two reasons. Firstly, this is the first of its kind in the history of either Hyderabad former State or Andhra State or Andhra Pradesh State that a prisoner, that too a political prisoner is shot dead inside a jail. It is a very serious matter. Therefore, I demand that there should be a judicial probe into the matter and also request you to appoint a Committee of this House to go into the details otherwise there cannot be any protection for any prisoner inside the jail. Therefore, I demand not only judicial probe but there should also be a Committee of this House to go into the details. It is only then, justice can be met.

(Mr. Deputy Speaker in the chair.)

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :— ఉపాధ్యక్షా, శివయ్యగారు చెప్పినట్లు యీ 9 మంది ప్రిజనర్సు రాయిటింగ్ అండ్ డెకాయిటీ కేసుక్రింద చిత్తూరు జైలులో నిర్బంధించబడ్డారు. కానీ, పోలీసు హైహాండెడ్‌నెస్ వల్లనే యిది జరిగిందని చెప్పాలి. రంజాన్‌నాడు వినోదం చేసుకుందాము. ఒక కోడితో పలావు చేసుకుందామనుకొని—మంతనాలు జరుపుకొని—చేసుకోవడం జరిగింది. కానీ నారాయణరెడ్డి అనే ఆయన తిట్టాడని ఒక నిందారోపణచేసి అతనిని కాల్చేయడం జరిగింది. పోలీసు ఆఫీసర్సు మెజిస్ట్రేటు ఉత్తరువులేనిదే కాల్చడం, ఫైరింగుకు రిజార్డుకావడం, తరువాత మేజిస్ట్రేటుదగ్గర ఆర్డర్సు పొందడం జరుగుతోంది. నేను హోం మంత్రిగారికి మనవి చేసేదేమంటే—అసలు ముందు ఈ ఆర్డరు లేనిది ఫైర్ ఆరమ్సు ఎందుకు ఓపెన్‌చేశారు? నక్సలైటులని నిర్బంధించారు. విచారణ జరపకముందే అతనిమీద యీ విధంగా చేసి, చంపేయడం జరిగింది. నారాయణరెడ్డి అనేవారు మా వూరి వారికి అల్లుడు, నాకు తెలిసినవారు. చాలా మంచివారు. కాని యీ విధంగా పోలీసులు, యీ జైలర్సు మంతనాలు చేసుకొని చేయడం బాగాలేదు. దీనిమీద సత్వరమే చర్య తీసుకొని, జుడిషియల్ కాకపోయినా, ఒక విచారణ జరిపిస్తే బాగుంటుందని మనవి జేస్తున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు:— అధ్యక్షా, ఇది చాలా దారుణమైన సంఘటన నాలుగు గోడలమధ్యన వున్న 9 మంది రాజకీయ ఖైదీలను కాల్చేసేవరకూ పరిస్థితివచ్చింది. నాలుగుగోడలమధ్య పది గజాలలో మిగతావారున్నారు. ఆ జైలుప్రక్కనే 50 గజాలదూరం లోపల జిల్లా కలెక్టరుఆఫీసు వున్నది. ఆ సమయంలో కలెక్టరుగారుకూడా ఆఫీసులోనే వున్నారని తెలిసింది. ఎవ్వరి పర్మిషనుకూడా తీసుకోకుండానే అక్రమంగా కాల్పులు జరిగాయి. రాజకీయ అభిప్రాయాలున్నప్పటికీ, వారిలో వారు తగాదాలు పడినప్పటికీ యిట్లా కాల్పులు జరపడం మంచిదికాదు. దాదాపు సంవత్సరంనుండి వారు రాజకీయఖైదీలుగా వున్నారు. మంత్రిగారు వారి సమాధానంలో వారు పారిపోవడానికి ప్రయత్నంచేస్తున్న సందర్భంలో కాల్చారని చెబితే చెప్పవచ్చుకానీ అదికాదు. అక్కడ అనవసరంగా ఫైరింగు జరిగింది. 50 గజాల దూరంలోవున్న కలెక్టరు పర్మిషనుకూడా వారు తీసుకోలేదు, డి. ఆర్. ఓ., కలెక్టరుకూడా అప్పుడు ఆఫీసులోనే వున్నారు. మంత్రిగారు కేవలం పోలీసు వారు, అధికారులు పంపించిన రిపోర్టుపై ఆధారపడకుండా, ప్రత్యేకంగా ఎంక్వయిరీ చేయించాలి. అక్రమంగా కాల్పులు జరిపిన అధికారులమీద తగుచర్యలు తీసుకోవాలి. ఒక జడ్జి చేతనైనా నిష్పక్షపాతంగా ఎంక్వయిరీ జరిపించాలని కోరుతున్నాను.

Sri J. Vengala Rao :— Sir, thirteen Naxlite under trial prisoners were detained in the Sub-jail, Chittoor. They were all involved in Cr. No. 94/69 u/s 397, 402, 120-B I P. C. read with Sec. 25 of the Indian Arms Act and Section 5 of the Indian Explosives Act of Pallam Police Station, Srikalahasti Circle. They were arrestdd on different dates at different places. They were charge sheeted on 5-10-1970. All these Naxalite prisoners were being provided with food and other facilities according to the standards priscribed under the Rules.

On 1-12-70 eight of these under trial prisoners were taken out of the cell in the Sub jail at about 11-00 a.m. for mid-day

meal. They demanded special diet such as mutton and a chappathis as that day was the Ramzan festival day. The Jailor pleaded his inability to supply the special diet demanded. After taking their melas, the prisoners refused to go back to the cell. At about 6-00 p. m. the Jailor persuaded them through the warders to get into the cell as they cannot be permitted to remain out of the cell. The prisoners did not heed their advice. All of a sudden, they collected stones, bricks and fire wood and came to the main gate pelting stones at the police party and the Jailor. The Jailor and one Constable received injuries. He, therefore, instructed the Armed Reserve Police stationed at Sub-Jail for bandobust, to make lathi charge in self-defence and apprehending that the prisoners would escape from the Jail. Due to lathi charge, seven prisoners sustained injuries. As a result of this, the prisoners turned violent and attacked the police party with brick bats. Two more police constables received injuries and fell down. One of the prisoners Sri M. Narayana Reddy alias Nagaiah snatched away the musket from one of the police constables who fell down and attempted to shoot at the police party. Apprehending danger to their lives, the police under the instructions of the Jailor, opend fire in the air to scare the prisoners. As it had no effect, the police fired on the unruly under- trial prisoners. Due to firing three prisoners who had sustained some injuries due to lathi charge, were hit by bullets. Out of them, one M. Narayana Reddy who had snatched away the rifle, died and two others (K. Nagaraja Rao and K. Chinna Muni Krishna Reddy) sustained injuries on their thighs. All the injured were admitted in the local Government Hospital and were given prompt medical treatment. In the incident seven Armed Police Men and the Jailor were injured.

The Government have instructed District Revenue Officer and the additional District Magistrate to conduct a Magisterial Enquiry into the incident.

Sri G. Sivaiah :— Sir, one submission, Sir...

Mr. Deputy Speaker :— The house itself agreed that after the statement of the Minister there Should not be any clarification or anything. It is 12.45 now and let us go with the other important matters which are more urgent.

Sri G. Sivaiah :— I have raised two points, one about the Judicial probe and another for the Committee of this House. I am certainly disputing about the correctness of the Minister that it is a false statement.

Sri J. Vengala Rao :— I can also say that his statemement is not correct.

Sri G. Sivaiah :— Let him agree to appoint a High Court Judge to enquire into the matter.

Mr. Deputy Speaker :—He is not agreeing to your suggestion to appoint a High Court Judge to enquire the the matter.

Sri G. Sivaiah :— He is afraid, Sir. He is giving false statement, Sir, Let there be Judical Enquiry, Sir.

శ్రీ జె. వెంగళరావు :- నేను ఆయన స్టేటుమెంటు ఫాల్స్, కంకాక్టెడ్ అంటాను. ఇన్‌కరెక్ట్ అంటాను.

Mr. Deputy Speaker :— He is not agreeing to appoint a Judge to enquire into the matter. I will go to the next Call attention matter given notice of by Sri S. Jagannatham.

re : Unemployment position in the state.

శ్రీ యస్. జగన్నాధం :- అధ్యక్షా, నిరుద్యోగ సమస్య అనేది దేశంలో పాపం ఎట్లా పెరుగుతుందో అట్లా పెరిగిపోతోంది. ప్రభుత్వం ఎన్నో స్కీములు వేసాము. ఉద్యోగాలు ఇస్తాము అంటున్నారు. పది ఉద్యోగాలు వేస్తే 15 మందిని తీసివేస్తున్నారు. గ్రాడ్యుయేట్సు, డబుల్‌గ్రాడ్యుయేట్సు, ఇంజనీర్లు, పోస్టుగ్రాడ్యుయేట్సు, డాక్టర్సు ఎంతో మంది నిరుద్యోగులుగా ఉన్నారు. ఇంజనీర్లు ఎంతమంది నిరుద్యోగులుగా ఉన్నారో లెక్క చెప్పవలసిన పనిలేదు. డాక్టర్లకైనా ఉద్యోగాలు దొరుకుతాయేమో అనుకుంటే మొన్నటి వరకు డాక్టర్‌అని చెబుతూనే ఉండేవారు కాని నేడు వారికికూడా ఉద్యోగాలులేవు. విద్యావంతులలోనే పరిస్థితి ఈ విధంగా ఉంటే విద్యలేనివారి విషయం పట్టించుకునేవారేలేరు. ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజిలలోకూడా వారిని రిజిష్టర్ చేసుకోడంలేదు. ఎడ్యుకేటెడ్ వారైతేనే చేసుకుంటున్నారు. అన్‌ఎడ్యుకేటెడ్ వారు వెళ్ళి అడగితే సర్టిఫికేటు తెచ్చుకో అంటున్నారు. వారికి ఏ సర్టిఫికేటులేనందువల్ల రిజిస్టర్‌కావడంలేదు. సోషలిజంపేరుతో తెచ్చిన అనేక లెజిస్లేషన్సువల్ల నిరుద్యోగం పెరుగుతోంది. గోల్డ్ కంట్రోలు ఆర్డరువల్ల స్వర్ణకారులకు వృత్తి పోయింది. ఉద్యోగాలు ఇవ్వలేక పోతున్నారు. ప్రభుత్వ పాలసీయే నిరుద్యోగం ఈ రకంగా పెరిగిపోవడానికి కారణమని చెప్పకతప్పదు. హైదరాబాదు, సికిందరాబాదు పట్టణాలలో ఎస్. ఎస్. సి; ఇంటర్మీడియట్ చదువుకున్నవారు రిక్షాలుత్రొక్కి బ్రతుకుతున్నారు. వీరందరి నిరుద్యోగం ఏ విధంగా పరిష్కరిస్తారో తెలియదు; యువకులలో డెస్పరేట్ కావడంవల్లనే నక్సలైట్ ఉద్యమం పెరుగుతున్నది. దీనికి వివరమైన సమాధానం మంత్రిగారు చెబుతారని అనుకుంటున్నాను.

Sri G. Sanjeeva Reddy :— Sir, the growing unemployement problem in our State like in any other part of our country has become very acute despite the fact that increased efforts are put in by the Government to solve this problem attacking it from various directions. This is the burning problem of the day at the national level and unless joint efforts are made both by the State and Central Governments, it may not be possible to meet the situation that is developing on account of increased number of educated young men joining the ranks of unemployed. The tatal number of persons seeking employment through the Employment Exchanges in our State as on 31-10-1970 is 2,77,256 of which 1,24,620 are from Telangana Region and 1,52,636 are from Andhra Region. This data is only in accordance with the Live Registers of the Exchanges, but by no means reflects the actual total unemployed

in the entire State, since it is only a certain percentage of the unemployed youth who register themselves with the Exchange mostly from urban areas. Still quite a good number of uenmployed youth, particularly from the villages, would not have offered themselves for registration with the Exchanges for various reasons, such as, economic conditions and the uncertainity of obtaining job opportunities, etc.

Due to the efforts of the Employment Exchanges, the following number of personnel have been placed on jobs for the period from 1-7-1969 to 30-6-1970 :— Educated 13,895; Skilled 743; Unskilled 5,632. The break up of the figures for those placed on jobs in respect of educated persons is as follows : Matriculates 7,845; above Matriculates and below Graduates 3,172; Graduates 2,472; Post Graduates 506. From a comparision of the recent trends in the registrations made with the Employment Exchange, it is observed that there has been an increase by 27.6% in the persons comming to the employment exchange. Of these, the educated registrants showed an increase of 15% when compared to the figures for the corresponding period of last year. It could be observed that unemployment is fast growing inspite of the fact that a number of industries have come up in the State, both in the public and private sectors, besides various other schemes being taken up by the Government for creating employment potential.

1. Self-Employment Schemes and other Schemes to create job opportunities... The State Government have launched self-employment scheme programme wherein the craftsmen trained in the Industrial Training Institute and other technicians of similar standards may take abvantage of it. To start with, these Self-Employment Schemes are being undertaken on a pilot basis in the district headquarters of Warangal, Ananthpur and Mahaboobnagar, taking advantage of the loan facilities extended by the nationalised banks.

2. The Department of Employment and Training have prepared a scheme costing about Rs. 20 lakhs, in which about 1000 craftsmen can be employed and this scheme is to be studied further subject to availability of finances.

3. The Andhra Pradesh Small Scale Industrial Develapment Corporatian have launched two types of Self-Employment Schemes. The first one is to provide Self-Employment for Technocrats, that is, Engineering and Science Graduates and Diploma Holders with about 100 in all. These industrial uints provide employment for 2000 skilled and unskilled workers. So far 70 units have been set up for graduates and diploma holders—50 in twin cities and 10 each in the districts of Telangana and Andhra respectively. The total investiment on these schemes i. e. Rs. 2 crores. Each Technocrat will be provided with a maximum loan of Rs. 2 lakhs, with a building accommodation costing about Rs. 30,000/-. To rehabilitate craftsmen, two Guilds are being constructed by this corporation to accommodate 50 units in each. The cost of the two Guilds is Rs. 6 lakhs. These will accomodate ultimately 100 small units with an

investment of Rs. 25,000/- each towards the cost of machinery, raw materials etc., The craftsmen will set up their own industries after some initial training under the Guilds Scheme. The total investment on the industries coming in this Guild Scheme is about Rs. 30 lakhs. Under this Scheme about 200 craftsmen will be given opportunities for self-employment and ultiately about 2000 persons, both skilled and unskilled are expected to be absorbed.

(4) Apprentice Training for Graduates, Diploma Holders and Craftsmen...To overcome the difficulty of lack of experience for raw graduates and diploma holders for absorption in the major industrial establishments, both private and public sectors, the Department of Employment and Training proposed Apprentice Training Scheme, under which 800 Engineering Graduates, 1000 Diploma Holders and 1000 Craftsmen are expected to be trained in the existing industrial establishments in the State. This Scheme will cost the Government Rs. 54.25 lakhs, which included the cost of the organisation, stipends to the Apprentices at the rate of Rs. 250 for Degree Holders, Rs. 150 for Diploma holders and Rs. 100 for Craftsmen. However, these schemes are being carefully studied further in view of huge finances involved and a decision will be taken by Government subject to availability of funds.

5. Employment Schemes for Twin Cities...Under this scheme a number of production items, such as making envelops, paper bags file pads, tags. note books, corrugated card board boxes, bandage cloth etc., ard being munufactured in the Units set up in the Exhibition Grounds. In this Scheme as many as 1400 people are employed. The products manufactured by them are being said mainly to the Government Departments.

6. Scheme for Settling unemployed Agriculture Graduates on land...There are as many as 768 Agriculture Graduates on the Live Registers of the Employment Exchange in the State. It is not possible to absorb all them in Government Service. It is proposed to organise a scheme to settle these Graduates on land by allotting abouting about 10 to 12 acres of forest land to each agriculture graduate and to give them a cash loan of about Rs. 60,000/- each from the nationalised banks to enable them to improve and develop forest land as agriculiure land. To start with, about 100 agriculture graduates may be considered to set them on soil and the scheme may cost Rs. 60 Lakhs besides free allotment of forest land. The Director of Agriculture has been asked to further examine the matter.

Efforts are being made by the Department of Employment and Training to reorganise the existing training programmes in the I. T. Is. and to introduce as many as possible new trades which have employement potential in the same locality. Instructions have been issued to all the Principals of I. T. Is. to survey each district, evaluate and suggest new traders, utilising the natural resources available in the districts. Such diversification programmes will solve two problems, namely, generating employment in the same district and preventing migration to urban areas.

The Employment Exchanges Compulsory Notification of Vacancies Act, 1959, requires that every employer has to notify vacancies in his office or establishment. On account of this, banks and public sector industries are approaching the Exchanges for getting the required personnel and the services of the Exchanges in this regard are being utilised by these private and public sector establishments also more and more, day by day.

Vocational Guidance...The Vocational Guidance activity has been considerably increased for giving suitable guidance to the individuals at different stages to select a correct line of education or vocation. Various employment opportunities and suitable training facilities are being suggested by the Vocational Guidance Officers to the students of high schools and colleges so that the boys after completing their high school or college career may select a right line of education either professional or research at the appropriate time to suit their aptitude. This goes a long way in guiding the youth on the proper lines.

Considering the increasing need for expanding the employment Exchange organisation to areas with an industrial background having more than 25,000 population, the Government have launched a phased programme to open new Exchanges and to start with, Rajahmundry and Tirupati have been selected for this year.

This is a major problem facing the Government and it is not easy to find any immediate solution. However, all efforts are being made by the Government to evolve schemes, both in public and private sectors, with a view to generate employment potential. It is hoped that the educated youth will take advantage of the several avenues that are becoming available to them under the various schemes contemplated both in the public and private sectors and get themselves gainfully employed.

To solve un-employment problem it is necessary that industrialisation should take place on a large scale. In this context, I am happy to announce that all Labour Unions have given assurance that they will not go on strike for 3-5 years in case any new industry is set up in the State. It is a very good gesture on the part of the Labour Unions to attract Industrialists both within and from outside the State. It is hoped that the Industrialists both in public and private sector within and from outside the State will take advantage of the Union's assurance, provided the managements also give assurance, not to declare lock-outs and implement the labour laws and wage policy.

The Government on their part are prepared to extend all possible fecilities to establish new indutries.

శ్రీ పి.హెచ్. రాజేశ్వరరావు :— మంత్రిగారు చదివినదాని టేబులుమీద పెట్టిస్తారా ?

Mr. Speaker :— He could give copies to the House by tomorrow or the day after.

Sri G. Sanjeeva Reddy: — It is on Monday we will be able to give, Sir.

శ్రీ ఆర్. మహానంద :— అది పాలసీ స్టేటుమెంటు. గవర్నమెంటు ఏమిచేస్తుందో చెప్పలేదు.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :— ఆ స్టేటుమెంటు రేపుయిస్తే సోమవారం చర్చలో పాల్గొనడానికి సదుపాయంగా ఉంటుంది.

Sri G. Sanjeeva Reddy :— I will try.

re :— Need for hostel facilities to scheduled castes and Adi Andhra students at Rajahmundry.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— రాజమండ్రిలో ఆది ఆంధ్ర హరిజన విద్యార్థుల వసతి సౌకర్యం గురించి చాలా ఆందోళన పడుతున్నారు. మన రాష్ట్రంలో షెడ్యూల్డ్ కాస్ట్స్ విద్యార్థుల సౌకర్యార్థం కోట్లవరకు సహాయం కేటాయించినాం. అది ఎంతవరకు ఏ పద్ధతిలో ఖర్చు అవుతున్నదో తెలియదు. ఇంత డబ్బు కేటాయించినా హాస్టలు ఏర్పాటులో ఎందుకు విఫలం అవుతున్నారో అర్థంకావడంలేదు. మంత్రిగారు అక్కడికి వెళ్ళినప్పుడు వాగ్దానం చేసినారని తెలిసినది. దాని ప్రకారం ఆది ఆంధ్ర విద్యార్థులకు హాస్టలు సౌకర్యం కలిగించాలని దానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

Sri A. Vasudeva Rao :— At present there are 6 subsidised hostels for girls with a sanctioned strength of 162 permanent grant and 4 subsidised hostels for boys with the sanctioned strength of 130 permanent grant functioning at Rajahmundry proper. In addition to these subsidised hostels, one Government Hostel for College boys has also been opened during the current year 1970 and 1971 with 30 boarders. In Rajahmundry town alone there is hostel provision for 322 boarders. The above 11 hostels are sufficient to meet the requirements of Rajahmundry Town. There are many other backward areas in the State where there is demand for the opening of Government Hostels. After meeting the needs of all such areas and if the funds are provided, action will be taken to provide more hostels at Rajahmundry.

Sri Ch. Rajeswara Rao :— What about the promise of the Minister.

శ్రీ ఎ. వాసుదేవరావు :— 70 - 71 లో 30 బోర్డర్సు హాస్టలు పెడుతున్నారు.

re :— Refusal of the Food Corporation of India to purchase paddy at the rate fixed by the Government.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :— అధ్యక్షా. ఇది గతంలోకూడా వచ్చింది. గ్రామాలలో ఉన్న రైతులవద్దనుంచి ధాన్యం కొనాలనే ఉద్దేశ్యంతో ఎఫ్. సి. ఐ. కి అప్ప చెప్పినమాట వాస్తవం. ధర గవర్నమెంటు ఫిక్సుచేసినది కాని మంత్రిగారి దృష్టికి ఒక విషయం తీసుకురాదలచుకున్నాను. ధర ఫిక్సుచేశారు. కాని గ్రామాలలో ఆ ధరకు

ఎఫ్. సి. ఐ. వారు కొనడంలేదు. పశ్చిమ గోదావరి జిల్లాలో మాధ్యమిషికి కొన్ని కేసులు వచ్చినవి. కొన్ని సెంటర్సు నరసాపురంలో పెట్టినప్పటికీ అవసరిపోయినప్పటికీ ఒక బోగస్ విషయం జరుగుతున్నది. ఆఫీసర్సుకు లంచం యిచ్చినవారికి అక్కడ్ళకు 38 రూపాయిల ధర ముడు తున్నది. ఇవ్వనివారికి తడిగాఉందనో దెబ్బలున్నాయనో రెండురూపాయలు కట్ చేస్తున్నారు. కరప్షను విపరీతంగా పెరిగిపోయింది. 90% రైతులకైనా సక్రమంగా రేటు యివ్వడంలేదు. ఎఫ్. సి. ఐ. ఏదో పేరుతో రెఫ్యూజ్ చేస్తున్నారు. మంత్రిగారు దీనిని స్వయముగా ఎంక్వయిరీ చేయవలసిన అవసరంఉంది. ఆ విధముగా చేయాలని డిమాండు చేస్తున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి:— అధ్యక్షా, ఫుడ్ కార్పొరేషన్ రైతులను బాగుచేయడానికి, రేట్సు కంట్రోల్ చేయడానికి వచ్చిన సంస్థ అంటున్నారు. కాని అది మోసముతోకూడిన సంస్థఅని మనవిచేస్తున్నాను. ఫుడ్ కార్పొరేషన్‌వారు మార్కెటులోకి రారు. వారి గోడౌన్స్‌కే వడ్లను తీసుకుపోవాలి. అక్కడకు తీసుకుపోయిన తరువాత వడ్లు తడిసిపోయినవి, అట్లా వున్నవి, ఇట్లా వున్నవి అని చెప్పి 2 రూపాయలు తక్కువరేటు అంటారు. గవర్నమెంటు ఫిక్స్‌చేసిన రేటుకూడ యివ్వడములేదు. కల్తీ విత్తనము వుంది అంటారు. దానివల్ల రైతాంగము చాల యిబ్బందులు పడుతున్నారు. మార్కెటుకు తీసుకువచ్చిన బండిని వాపసు తీసుకువెళ్ళడము యిష్టపడక ఫుడ్ కార్పొరేషన్ రేటు తగ్గించి యిచ్చినా విధిలేక రైతాంగము అమ్మవలసి వస్తున్నది. షావుకార్లు మార్కెటులోకివచ్చి ఏ విధంగా పాల్గొంటారో ఫుడ్ కార్పొరేషనుకూడ ఆ విధంగా ధాన్యమును ఖరీదుచేసే పద్ధతివుండాలి. ఫుడ్ కార్పొరేషను మార్కెటులోకివస్తే వారు యిచ్చే రేటు రైతుకు గిట్టుబాటు అయితే వారికి అమ్ముతారు లేకపోతే లేదు. ధాన్యము బాగా పండినచోట తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో ఏజంట్లను నియమించారు. వారు ధాన్యము తీసుకొంటారు. ఫుడ్ కార్పొరేషన్ ఎంత రేటు ప్రకారము యిస్తే అది యిస్తాము అంటారు; ఈ ఏజంట్లు కమీషన్ వ్యాపారస్తులు, ఆ డబ్బును ఏ 15, 20 రోజులకో తీసుకువచ్చి యిస్తారు. ఈ యిబ్బందుల దృష్ట్యా ఫుడ్ కార్పొరేషనే స్వయముగా మార్కెటులోకివెళ్ళి సరియైన ధర అంటే గవర్నమెంటు నిర్ణయించిన ధరకు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఆర్. మహానంద:— అధ్యక్షా, ఫుడ్ కార్పోరేషన్ గురించి ఎన్ని రోజుల నుంచో చెబుతూవుంటే ఇప్పటివరకు ఏమీ చర్య తీసుకొనలేదు. ఫుడ్ కార్పొరేషన్ మనము చెప్పినట్లు వినడములేదు; తెల్ల ఏనుగుమాదిరి తయారైనది అని ముఖ్యమంత్రి గారు అన్నారు. టేబుల్ క్రింద చెయ్యిపెట్టినవారికి సరియైన ధర. లేకపోతే లేదు. ప్రైవేటు మర్చెంట్సు కొనే ధరకంటే తక్కువధరకు కొంటారు. ఎక్కువధరకు అమ్ముతారు. ప్రైవేటు మర్చెంట్సు ధరకు, ఫుడ్ కార్పొరేషను ధరకు 10 రూపాయలు తేడావుంటుంది. ఆ చార్జెస్ అని, ఈ చార్జెస్ అని కన్‌స్యూమర్ నెత్తిపైన వేస్తారు. ప్రొడ్యూసర్‌కి లాభములేదు, ఇటు కన్‌స్యూమర్‌కి లాభము కలగడము లేదు. కొంతమంది ప్రతికలవారికి ఈ సంస్థను తయారుచేసినట్లు వుంది. మార్కెట్‌తో కంపీట్ చేయాలి. తడిసిందనో, తూకము సరిగా లేదనో, యింతకలో చేస్తే ఇటువంటి చిన్న విషయాలు అన్ని ప్రభుత్వానికి చెప్పుకోవడానికి రైతులకు యిబ్బంది కలుగుతుంది. వారు అమ్మేధరకు ఓపెన్ మార్కెటులోను ఎందుకు తేడా వుంటుందో చెప్పవలసివుంది. ఈ ధరల వ్యత్యాసమువల్ల

రైతులు నష్టపడుతున్నారు. అందువల్ల ప్రభుత్వము తగినచర్య తీసుకొనాలని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా, ఇంతకుముందు ఈ సమస్య వచ్చినపుడు దీనిమీద సమగ్రమైన రిపోర్టును యిక్కడ పెడతాను అని మంత్రిగారు అన్నారు. ఫుడ్ కార్పొరేషనుపైన ఈ ప్రభుత్వానికి ఎంతమటుకు అధికారమువుంది? ఎంతమటుకు ఫుడ్ కార్పొరేషను చిన్న రైతాంగానికి ఉపయోగపడేటట్లు చేస్తున్నారు? అంటే పూర్తిగా శూన్యమని చెప్పకతప్పదు. మంత్రిగారు చాల పొడుగైన వారే కాని చాల మెత్తనివారు. ధాన్యమును వెంటనే అమ్ముకొనేవారు పేదరైతాంగము. ధనికులు అయితే లంచాలు యివ్వగలుగుతారు. వారి ధాన్యమును ఫుడ్ కార్పొరేషను కొనే రకముగా చేస్తారు. లంచాలు యిచ్చుకోలేనిది పేదవారు. వారే యిబ్బందులు పడుతున్నారు. అందువల్ల ఫుడ్‌కార్పొరేషను ధాన్యము కొనుగోలు వ్యాపారమును గురించి సమగ్రముగా ఆలోచించడము ధర్మము. పేద రైతాంగానికి న్యాయము కలుగచేయకపోతే చాల చిక్కు పరిస్థితులు వస్తాయని మనవి చేస్తున్నాను.

డా. టి. యస్. మూర్తి :— అధ్యక్షా, మధ్య దళారుల యిబ్బందిలేకుండా దక్కేలాభము రైతులకు కలగాలని, సోషలిస్టు ప్రిన్సిపుల్ అని చెప్పి ఫుడ్ కార్పొరేషనును ఏర్పాటు చేశారు, కాని మధ్య దళారులకంటే ఇది అన్యాయముగా తయారైనది. ఫుడ్ కార్పొరేషన్‌వారు మరల మర్చెంట్సునే తీసుకువచ్చి ఏజంట్లుగాపెట్టారు. వారు కొనకుండా మార్పొంటారు. ధర తగ్గించి కొంటారు. డబ్బు ఆలస్యముగా ఇస్తారు. మధ్యలో రైతుకు గిట్టుబాటుగా వుండడములేదు. దానివల్ల ఫుడ్ కార్పొరేషన్ పెట్టిన ఉద్దేశ్యము నెరవేరకుండా పోయింది. ఏదో వంకపెట్టి ధరను తగ్గించడానికి ప్రయత్నము చేస్తున్నారు. ప్రభుత్వానికి కట్టవలసిన రెమిషన్ యిస్తారా అంటే ఫుడ్‌కార్పొరేషనుకు ధాన్యము అమ్మిస్తున్నాము కదా, వెంటనే శిస్తు కట్టాలని అంటారు. ఫుడ్‌కార్పొరేషను దుర్మార్గపు పోకడలు తొందరగా పోగొట్టకపోతే చిన్నరైతులు దెబ్బతింటారు. వారు తక్కువధరకు కొంటారు. ఎక్కువ ధరకు అమ్ముతారు. తగిన శ్రద్ధ తీసుకొని ఫుడ్‌కార్పొరేషను అన్యాయాలను అరికట్టాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :— అధ్యక్షా, రైతులు పండిస్తే ఒక కష్టము. పండించకపోతే దేశానికి నష్టము. మన ఆంధ్రదేశములో ఈ రోజున కోట్లరూపాయల విలువగల ఆహార పదార్థములు వున్నవి. ఆ ఆహారపదార్థములను ఫుడ్‌కార్పొరేషనుద్వారాకాని ఆహార పదార్థములను కొనడానికి వినియోగించే ఫారిన్ ఎక్స్‌చేంజిని మిగుల్చుకొనవచ్చు. అక్కడక్కడ కొన్ని సంఘాలను తెరిచారు. అక్కడవున్న పరిస్థితిగురించి నల్గొండవారు నాకు ఒక కంప్లెయింటు యిచ్చారు. ధాన్యమును తీసుకు రమ్మంటారట. తెచ్చిన ధాన్యములో కొద్దిగా కొంటారుట. క్వాలిటీ బాగా లేదని క్వాలిటీ ఇనస్పెక్టరు అబ్జెక్షన్ రెయిజ్ చేస్తారట. ధాన్యమును మార్కెటుకు తెచ్చిన రైతు మిల్లరుకు తక్కువరేటుకు అమ్ముకొనవలసి వచ్చిందట, ఇది అంతా ఎందుకు జరుగుతోంది? ఫుడ్‌కార్పొరేషన్ ఏజంటు, మిల్లు యజమాని, క్వాలిటీ ఇనస్పెక్టరు ముగ్గురూ కలసి రైతుకు నష్టము చేస్తున్నారు. ఇటువంటివన్నీ చెక్‌చేయాలి. ఏజంట్లను, క్వాలిటీ ఇనస్పెక్టర్లను అదుపులోపెట్టి రైతులకు సక్రమమైన రేటు యిచ్చివున్న స్టాక్సుఅంతా కొనవలసి వుంటుంది. రాయలసీమ కరువు

ప్రాంతమని తెలిసినదేకదా. అక్కడ కె. సి. కెనాలు క్రింద పండిన ధాన్యముకూడా వేల బస్తాల ధాన్యమును కొనలేక పోతున్నారు. మొత్తము ధాన్యమును ఈ ఫుడ్ కార్పొరేషను బ్రాంచీలు కొనే ఏర్పాటు చేయాలని, రైతులకు గిట్టుబాటుధర యివ్వాలని మనవిచేస్తున్నాము.

శ్రీ బి. హెచ్. నరసింహారెడ్డి :— అధ్యక్షా, ఫుడ్ కార్పొరేషనువారు ధాన్యము కొంటుందని ప్రభుత్వము చెప్పినది. కాని వారు కొనకపోవడానికి కారణము ఏమిటి? రైతులు ధాన్యమును ఎక్కడ అమ్ముకోవాలి? ధాన్యము కళ్లములో వుండే సమయములో ధర తక్కువగా వుంటుంది. కొత్తపాతల నందులో ఎక్కువగా వుండడమువల్ల విల్వదారులు ఎక్కువగా ఉపయోగపడడము జరుగుతున్నది. ఈ విషయాన్ని ప్రభుత్వము ఇప్పటికీ గుర్తించలేదా? ఈ ధరలను నిలకడగాపెట్టి సామాన్య రైతులకు సౌకర్యము కల్గించడములో ప్రభుత్వము ఎందుకు విఫలము అవుతోంది? దీనికి మంత్రిగారు తగుసమాధానము యివ్వాలని కోరుచున్నాను.

Sri A. Sanjeeva Reddy :— Sir, during the current crop year commencing from 1–11–1970 the State Government in consultation with the Central Government has arranged for purchasing of paddy directly from the producers through the agency of Food Corporation of India and Andhra Pradesh Co-operative Marketing Federation. Both the agents have already opened 355 purshasing centres throughout the State and so far a quantity of 27,482 tons of paddy have been purchased by the above agents in 13 districts. The F. C. I and also Co-operatives are purchasing paddy at the Government notified prices after imposing less than the prescribed cuts in the price towards excess moisture content and other admixtures.

Regarding imposition of cuts, it has been decided in the meeting with the Union Minister for Food on 8–11–1970 that for coarse paddy a flat cut of Re. 1/- would be levied for moisture if it is beyond 15% and another Rupee for all fractions put together. **Padma** and Jaya are high yielding varitiese of paddy and after delivery by the proceducers to the FCI or the co-operatives, as the case may be, a delivery bonous of Rs. 3/- per quintal will be paid to the producers in addition to the notified price. పంకసన్నాలు అనేవికూడా వున్నాయి. Donkasannalu and Gowrighogalu varieties of paddy have already been classified as fine varieties and price has been fixed at Rs. 60/- per quintal. పూల సుబ్బయ్యగారు చెప్పినదానికి, ఎమ్మ్. టి. తిమ్మారెడ్డిగారు అన్నగద్దలో, ఆ ప్రాంతాలలో కొంతవరకు అక్కడక్కడ కొంటున్నారని, వారి ధాన్యాన్ని కూడా కొన్నారని చెప్పారు. కొంత అక్కడక్కడ సెంటర్స్ సక్రమంగా పనిచేయడం లేదని మెంబర్స్ చెప్పారు. ఇప్పటికి రెండుసార్లు చీఫ్ సెక్రటరి గారు, అన్ని సెంటర్స్‌ను విజిట్ చేయడం జరిగింది. నేడు ఫుడ్ కార్పొరేషన్ డైరక్టర్ మేనేజరు, చీఫ్ సెక్రటరి యిద్దరుకూడా వెళ్ళినారు. కృష్ణా, వెస్ట్ గోదావరిలలో యిద్దరూ రేపు పర్యటిస్తారని తెలుపుతున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :— పర్యటించి లాభము ఏమిటి? అక్కడ జరిగేది జరుగుతున్నది.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:— ధర గురించి అడుగుతున్నారు.

శ్రీ ఎ. సంజీవరెడ్డి :— మొన్న opposition leaders తో conference, Chief minister గారి ఛేంబర్‌లో జరిగింది. దానిలో ముఖ్యమంత్రిగారు యిప్పుడిప్పుడే Harvest ఆయి arrivals వస్తున్నాయి, యింకొక 15, 20 రోజులపాటు యీ ఫుడ్ కార్పొరేషన్ ఎలా పనిచేస్తుందో నిఘాపెట్టి చూచిన తరువాత మాట్లాడుకుందామని చెప్పారు.

శ్రీ సి. జంగారెడ్డి :— మార్కెట్టుకు వారు స్వయంగా పోయి కొనే పరిస్థితి వుండాలి. ఫుడ్ కార్పొరేషన్‌వారు monopoly గా తయారు అయినారు. వారిని మార్కెట్‌కు స్వయంగా వచ్చి వేలంపాట ద్వారానో లేకపోతే గిట్టుబాటు అయిన ధరకో అక్కడనుండి తీసుకపొమ్మనండి. అక్కడ వున్నటువంటి లైసెన్సుదారులు మార్కెట్టుకు వచ్చి వడ్లు తీసుకపోతున్నారు. ఈ ఫుడ్ కార్పొరేషన్‌కు స్పెషాలిటీ ఏమిటి? వారి గోడౌన్స్ దగ్గఱకి ఎందుకు తీసుకపోవాలి ?

శ్రీ పి. సుబ్బయ్య :— ఫుడ్ కార్పొరేషన్ శాఖలతోనే యీ ఆహారపదార్థాలన్ని కొనుగోలు కావు. ఆ యా ప్రాంతాలలో కెపాసిటి గలిగివున్న డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ సొసైటీస్, కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీస్ ద్వారా కొనుగోలు చేయించగలిగితే చాలా స్టాక్‌ను క్లియర్ చేయగలుగుతాము. ప్రభుత్వము ఆ విధంగా ఆలోచిస్తుందా !

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :— అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు, పర్యటిస్తున్నారు అన్నారు; నా సలహా ఏమంటే, అధికారులు హంగూ ఆర్భాటములేకుండా, జిల్లాకు ఒకరిద్దరు ఆఫీసర్లు రైతులవలె ధాన్యం తీసుకొనిపోయి అమ్మితే Practical గా అక్కడ ఎట్లావుంటుందో తెలియవస్తుంది. అవి Consider చేస్తారా?

శ్రీ బి. హెచ్. నరసింహారెడ్డి:— ప్రభుత్వం ధరలు నిలకడగావుండే ఏర్పాటుచేస్తుందా? ఒకసారి ధరలు అమాంతంగా దిగిపోవడం, మరొకసారి పెరిగిపోవడంవల్ల, నిల్వదారులకు ప్రయోజనం కలుగుతున్నది. Reasonable Rate ను నిలకడగా ఉంచడానికి ఏదైనా ఏర్పాటు చేస్తారా? లబోదిబో మొత్తుకుంటేకూడా సమాధానం రాకపోతే ఎట్లా!

శ్రీ ఎ. సంజీవరెడ్డి :— అధ్యక్షా! ధరలు తగ్గకుండా చూడడానికి Food Corporation Support - Price యిస్తున్నది, జాస్తి కట్ లేకుండా రెండు రూపాయల వరకే, Moisture కు ఒకరూపాయ, admixture కు ఒక రూపాయ, Maximum అంతకంటే కట్ చేయడానికిలేదు, ఆ విధంగా కొనుగోలుచేయడం జరుగుతుంది. ధాన్యం మంచిది అయినప్పుడు కట్ లేకుండా తీసుకోవాలని రెండు రూపాయలకంటే Cuts ఎక్కువ పెట్టకూడదని ఏర్పాటు చేశారు? Supervision అన్నప్పుడు Chief Secretory, Supervise చేస్తే బాగుంటుందని వారిని జిల్లాలన్ని తిరుగుమని చెప్పడం జరిగింది.

శ్రీ టి. వి. యస్. చలపతిరావు :— Chief Secretary గారు ప్రారంభదశలో వెళ్ళారు.

శ్రీ ఎ. సంజీవరెడ్డి :— ఇవ్వాళకూడా వెళ్ళారు.

## NON-OFFICIAL BUSINESS BILL.

Mr. Deputy Speaker :— Now, Sri Vavilala Gopalakrishnayya to move the Andhra University Campus Township Bill for the first reading.

## THE ANDHRA UNIVERSITY CAMPUS TOWNSHIP BILL, 1970.

Sri Vavilala Gopalakrishnayya :— Sir, I beg to move that the Andhra University Campus Tawnship Bill, 1970, be read a first time ఈబిల్లుఉద్దేశాన్ని యిదివరకు 1959లో గవర్నమెంటుకూడconsider చేసింది.అక్కడ municipality వారు నీళ్ళసౌకర్యంకూడా చేయడంలేదు - కాని వీరికి డబ్బు యివ్వడం మాత్రం జరుగుతున్నది - Roads సౌకర్యం వారేచేసుకొంటున్నారు. ఈ పరిస్థితులలో, అప్పుడు ప్రభుత్వముకూడా Education Department వారికి వ్రాసింది. The Senate at its meeting held on 5–12–1958 appointed a committe consisting of the following members to examine the above question. ఈ question చేసినప్పుడు, ఒక లక్ష 70 వేల గ్యాలన్ల నీళ్ళు కావాలని, రోడ్లు అవన్నీ ఉన్నాయని, water tax ఎక్కువ అవుతుందని, property tax ఎక్కువ అవుతుందని, conservancy tax, professional tax యివ్వడమే జరుగుతుంది గాని benefits పొందడం లేదని, రోడ్లు వేయడానికి ప్రభుత్వం 25 వేలు యివ్వడం జరుగుతుంది, కాని వీరికి లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పడం జరిగింది. అందువల్ల, university campus area ఏదైతేఉందో, దానిలో ఉన్నటువంటి water, roads యివన్నీ university వారే వేసుకొంటున్నారు, యిప్పుడు కొత్తగావేసినవి ఏమిలేవు, అయితే వాళ్ళక్రింద యిదివున్నది గాబట్టి వారికే ఆ పేరు వచ్చింది. మహాదేవన్‌గారు అన్నారు, municipality నుంచి exclude చేసి tournship చేస్తే, యితరవిషయాలు చూచుకోవచ్చునని చెప్పడంజరిగింది. నేను formal గా దీనిని move చేస్తున్నాము. ఎక్కువ మాట్లాడుదామంటే time కూడా లేదు. Next time వచ్చినప్పుడు వివరాలు చెబుతాము.

Mr. Deputy Speaker :— Mottion moved.

Dr. T. V. S. Chalapathi Rao :— Sir, I rise to second the Bill moved by Sri Vavilala Gopalakrishnayya.

Sri C. V. K. Rao :— Sir, we are the Senate members and as such we have interest in this particular piece of legislation. In fact, it helps the Government-not oppose this-because it is a small unit which the University authorities themselves can manage. This piece of legislation is essential and such I want that the Government should support this Bill.

You know Oxford University, Cambridge University and other Universities of Western countries— I have not much knowledge of the Soviet Universities-they give all powers in order to control the civic amenities of the residents there. The students, teachers and visitors and all these people come under the sole control of Township Administration and I hope the Government will accede to this simple piece of legislation.

Mr. Deputy Speaker :— The House now stands adjourned till 8.30 A. M. tomorrow.

(The House then adjourned till Half Past Eight of the Clock on Saturday, the 12th Dhcember, 1970.)